




# న్యూస్-9
సామాజిక అవసరం...సామాన్యుడి ఆయుధం
తెలుగు దినపత్రిక
news9telengana@gmail.com www.news9-india.com








సంపుటి : 19 | సంచిక : 93 వెల : 4 మంగళవారం 18 మార్చి 2025 www.news9-india.com హైదరాబాద్ | విశాఖపట్నం పేజీలు : 12


# తెలుగు వర్సిటీకి సురవరం ప్రతాపరెడ్డి పేరు

- బిల్లును ఆమోదించిన తెలంగాణ శాసనసభ
- చర్లపల్లి రైల్వే స్టేషన్‌కు పొట్టి శ్రీరాములు పేరు
- కేంద్ర మంత్రులకు సిఎం రేవంత్ సూచన



**హైదరాబాద్, మార్చి 17:** తెలుగు వర్సిటీకి పొట్టి శ్రీరాములు పేరుకు బదులు.. సురవరం ప్రతాపరెడ్డి పేరు పెడుతున్నామని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తెలిపారు. పొట్టి శ్రీరాములు వర్సిటీ పేరు మార్పు బిల్లును మంత్రి దామోదర రాజనర్సింహ సభలో ప్రవేశపెట్టారు. ఈ సందర్భంగా ముఖ్యమంత్రి మాట్లాడుతూ.. తెలుగు విశ్వ విద్యాలయానికి పొట్టి శ్రీరాములు పేరును తొలగిస్తూ సురవరం ప్రతాప్ రెడ్డిపేరు పెట్టాలని రాష్ట్ర గత శాసనసభ వివరాలు 2లో

# ఉగ్రవాదంపై ఉమ్మడి పోరు

- భారత్-న్యూజిలాండ్ నిర్ణయం



**న్యూఢిల్లీ,మార్చి17:** ఉగ్రవాదాన్ని ఎట్టి పరిస్థితుల్లోనూ సహించేది లేదని, ఉగ్రవాదంపై సమష్టి పోరాటానికి భారత్-న్యూజిలాండ్ నిర్ణయించాయని ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ తెలిపారు. ఉభయదేశాల మధ్య ద్వైపాక్షిక సంబంధాలను మరింత మెరుగు పరచుకోవడం, అంతర్జాతీయ సవాళ్లను కలిసికట్టు-గా ఎదుర్కోవాలని నిర్ణయం తీసుకు న్నామని చెప్పారు. న్యూజి లాండ్ ప్రధాని క్రిష్టోఫర్ లక్సన్ తో భేటీ-అనంతరం ఉభయు లూ సంయుక్తంగా మీడియా వివరాలు 2లో



## తెలంగాణ ప్రతినిధుల లేఖలకు ఆమోదం

- వారానికి రెండు రోజులు బ్రేక్‌కు టిటిడి అనుమతి

**/తిరుమల, మార్చి 17:** తెలంగాణ ప్రజాప్రతి నిధులకు తిరుమల తిరుపతి దేవస్థానం పాలకమండలి శుభవార్త వినిపించింది.. వారానికి రెండు సార్లు తెలంగాణ నేతల సిఫార్సు లేఖలు అనుమతించాలని నిర్ణయం తీసుకుంది. ఇప్పటికే ఆంధ్రప్రదేశ్ వివరాలు 2లో

# రూ.6 వేల కోట్లతో 'రాజీవ్ యువ వికాసం'

- శాసనసభ ప్రాంగణంలో ప్రారంభించిన ముఖ్యమంత్రి ఎ.రేవంత్ రెడ్డి




**హైదరాబాద్, మార్చి 17:** రాష్ట్రంలో ఐదు లక్షల మంది నిరుద్యోగ యువతీ యువకు లకు ఉపాధి అవకాశాలు కల్పించాలన్న ఆలోచనతో రూ.6 వేల కోట్లతో రాష్ట్ర ప్రభుత్వం 'రాజీవ్ యువ వికాసం' కార్యక్రమాన్ని చేపట్టిందని ముఖ్యమంత్రి ఎ.రేవంత్ రెడ్డి చెప్పారు. స్వయం ఉపాధి కింద అసలైన, అర్హులైన నిరుద్యోగ యువ తీ, యువకులకు ఈ పథకం ప్రయోజనం చేకూరాలని స్పష్టం చేశారు. జూన్ 2వ తేదీన 5 లక్షల మంది లబ్దిదారులను ప్రక టిస్తామన్నారు. ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనారిటీ నిరుద్యోగ యువతీ యువకులకు ఆర్థిక సహాయం అందించ డానికి ఉద్దేశించిన 'రాజీవ్ యువ వికాసం' కార్యక్రమాన్ని శాసనసభ ప్రాంగణంలో ముఖ్యమంత్రి ప్రారంభించారు. ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టివిక్రమార్కతో పాటు మంత్రివర్గ సహచరులు, ఆయా రాజకీయ పార్టీల ప్రజా ప్రతినిధుల సమక్షంలో ముఖ్యమంత్రి వివరాలు 2లో



## బీసీ బిల్లు దేశానికే రోల్ మోడల్

వివరాలు 2లో




వివరాలు 2లో

## డీ లిమిటేషన్‌పై ఉమ్మడి పోరు

- కలసికట్టుగా ముందుకు సాగాలని నిర్ణయం
- అఖిలపక్ష భేటీలో ప్రభుత్వం వెల్లడి
- సమావేశానికి బిజెపి, బిఆర్ఎస్ దూరం

# మాపై నిందలు మోపినప్పుడు మేం ఎన్నో బాధలు పడ్డాం..

- మాకు కుటుంబాలు ఉన్నాయ్.. వారు గతంలో ఎన్నో బాధలు పడ్డారు
- రెవెన్యూను సాధించడంలో రేవంత్‌రెడ్డి ఘోర విఫలం
- రేవంత్‌రెడ్డి భాష జుగుప్సాకరం : అసెంబ్లీలో కేటీఆర్ ఫైర్



**/హైదరాబాద్, మార్చి 17:** గతంలో రేవంత్‌రెడ్డి తన పట్ల చేసిన వ్యాఖ్యలపై మా కుటుంబాలు ఎంతగానో బాధపడ్డాయని, మాకు కుటుంబాలు ఉన్నాయనే విషయాన్ని మరిచి ఎన్నోసార్లు ఇష్టారీతిన విషయాన్ని మాజీమంత్రి కేటీఆర్ గుర్తుచేశారు. తెలంగాణ రాష్ట్రం పిచ్చోడి చేతిలో రాయి మాదిరి తయారైందని ఘాటువ్యాఖ్యలు చేశారు. సోమవారం మీడియాతో నిర్వహించి చిట్‌చాట్‌లో కేటీఆర్ మాట్లాడుతూ.. సీఎం రేవంత్ రెడ్డి టార్గెట్‌గా పలు కామెంట్స్ చేశారు. రేవంత్ రెడ్డి అప్రూవర్‌గా మారి.. తన పాలన అట్టర్ ప్లాప్ అని తానే చెప్పారన్నారు. వివరాలు 2లో



## ప్రతిపక్షాలను మాట్లాడనివ్వడం లేదు : అక్బరుద్దీన్ ఓవైసీ

హైదరాబాద్, మార్చి 17: ఎంఐఎం ఎమ్మెల్యే అక్బరుద్దీన్ ఓవైసీ కాంగ్రెస్ ప్రభుత్వంపై తీవ్ర స్థాయిలో ధ్వజమెత్తారు. సభ నిర్వహణపై ఓవైసీ ఆగ్రహం వ్యక్తం చేశారు. ప్రతిపక్షాలకు మాట్లాడేందుకు అవకాశం ఇవ్వకుండా.. అధికార పక్షానికే ఎక్కువ సమయం కేటాయించడాన్ని ఓవైసీ తప్పుబట్టారు. అసెంబ్లీలో ఎమ్మెల్యే అక్బరుద్దీన్ ఓవైసీ మాట్లాడుతూ.. సభలో మాట్లాడుదామంటే మైక్ ఇవ్వరు.. అధికార పక్షం ఇలా చేయడం మంచిది కాదు. శాసనసభను నడపడంలో ఈ ప్రభుత్వం వివరాలు 2లో

## నాలుగు రోజుల్లో పెరగనున్న ఎండల తీవ్రత



**/హైదరాబాద్, మార్చి 17:** రాష్ట్రంలో ఎండల తీవ్రత కొనసాగుతోంది. చాలాప్రాంతాల్లో 40డిగ్రీల పైబడి ఉష్ణోగ్రతలు నమోదవుతున్నాయి. మరో 4 రోజులు పాటు ఎండల తీవ్రత ఇదే రకంగా కొనసాగనుంది. ముఖ్యంగా మంగళవారాల్లో కొమరం భీం, ఆదిలాబాద్, ఆసిఫాబాద్, మంచిర్యాల, జగిత్యాల జిల్లాల్లో వడగాలులు వీచే అవకాశముందని వాతావరణ శాఖ హెచ్చరించింది. అయితే, 21 నుంచి 24 వరకు రాష్ట్రంలోని వివిధ ప్రాంతాల్లో ఓ మాదిరి వర్షాలు కురిసే అవకాశముందని పేర్కొంది. ఇక, హైదరాబాద్‌లో వచ్చే వివరాలు 2లో

## అమెరికాలో రోడ్డు ప్రమాదం ముగ్గురు తెలంగాణ వాసుల మృతి



**న్యూయార్క్,మార్చి17:** అమెరికాలో ఘోర రోడ్డు ప్రమాదం చోటు చేసుకుంది. అమెరి కాలోని ఫ్లోరిడాలో సోమవారం జరిగిన ఈ ప్రమాదంలో ముగ్గురు తెలంగాణ వాసులు అక్కడిక్కడే మృతి చెందినట్లు తెలుస్తోంది. మృతులు రంగారెడ్డి జిల్లా షాద్ నగర్ లోని టేకులపల్లి వాసులుగా తెలుస్తోంది. సోమ వారం తెల్లవారుజామున ఈ ఘటన చోటు చేసుకుంది. మృతులు ప్రగతి రెడ్డి ( 35 ) ఆమె కుమారుడు హార్విన్ ( 6 ), అత్త సునీత ( 56 ) అని సమాచారం. ప్రగతి రెడ్డి భర్త రోహిత్ రెడ్డి .. చిన్న కుమారుడు స్వల్ప ంగా గాయపడినట్లు సమాచారం ..ఈ సంఘ టనతో టేకులపల్లి గ్రామంలో విషాద ఛాయలు అలుముకున్నాయి.

న్యూస్-9
సామాజిక అవసరం...సామాన్యుడి ఆయుధం
తెలుగు దినపత్రిక
www.news9-india.com
news9.india News9India_ news9telugudaily

# తెలంగాణ ప్రతినిధుల లేఖలకు ఆమోదం

(మొదటి పేజీ తరువాయి)

ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఆదేశాలు జారీ చేయడం.. టీటీడీ కూడా సిఫార్సు లేఖలకు అనుమతిస్తామని చెప్పినా.. అది కార్యరూపం దాల్చకపోవడంతో.. టీటీడీ అధికారులపై విమర్శలు పెరిగాయి.. ఈ నేపథ్యంలో.. తెలంగాణ ప్రజాప్రతినిధులకు శుభవార్త చెప్పింది టీటీడీ.. మార్చి 24వ తేదీ నుంచి తెలంగాణ ప్రజా ప్రతినిధులు సిఫార్సు లేఖలు స్వీకరించబోతోంది అయితే, తెలంగాణ ప్రజాప్రతినిధుల సిఫార్సు లేఖలపై సోమవారం, మంగళవారాల్లో బ్రేక్ దర్శనాలు కల్పించనున్నారు. ఇక, బుధవారం ,గురువారం రోజుల్లో తెలంగాణ ప్రజాప్రతినిధుల సిఫార్సు లేఖలపై 300 రూపాయల ప్రత్యేక ప్రవేశ దర్శన టికెట్లను జారీ చేయనున్నట్టు తిరుమల తిరుపతి దేవస్థానం స్పష్టం చేసింది.

# ఉగ్రవాదంపై ఉమ్మడి పోరు

(మొదటి పేజీ తరువాయి)

సమావేశంలో పాల్గొన్నారు. న్యూజి లాండ్ ప్రధాన లక్సన్ మాట్లాడుతూ, భారతదేశంతో పటిష్ట సంబంధాలకు తాము కట్టు-బడి ఉన్నామని అన్నారు. ఇరుదేశాల మధ్య వారధిగా న్యూజి లాండ్‌లోని ఎన్ఆర్ఐలు నిలుస్తున్నారని ప్రశం సించారు. న్యూఢిల్లీకి తనను ఆహ్వానించిన ప్రధాని నరేంద్ర మోదీకి కృతజ్ఞతలు తెలిపారు. కాగా, లక్సన్ పర్యటన సందర్భంగా రక్షణ రంగంలో రెండు దేశాల మధ్య సహకారాన్ని కొనసాగించే ఒక ఒప్పందంపై ఇరుదేశాలు సంతకాలు చేశాయి.

# నరేంద్ర మోడీకి లేఖ రాసిన సీఎం రేవంత్...

హైదరాబాద్, మార్చి 17: ప్రధానమంత్రి నరేంద్ర మోదీ అపాయింట్‌మెంట్ కోరుతూ ముఖ్యమంత్రి ఎ. రేవంత్ రెడ్డి లేఖ రాశారు. వెనుకబడిన తరగతులకు విద్య, ఉద్యోగ రంగాలతో పాటు స్థానిక సంస్థల్లో 42 శాతం రిజర్వేషన్ల కల్పనకు సంబంధించి శాసనసభ రెండు వేర్వేరు బిల్లులను ఆమోదించిన నేపథ్యంలో ముఖ్యమంత్రి ప్రధానమంత్రి అపాయింట్‌మెంట్ కోరారు. తెలంగాణ శాసనసభలో ప్రాతి నిథ్యం వహిస్తున్న కాంగ్రెస్, బీఆర్ఎస్, బీజేపీ, ఏఐఎంఐఎం, సీపీఐ నాయకుల బృందంతో కలిసేందుకు అవకాశం ఇవ్వాలని కోరారు. బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు కల్పించడానికి సంబంధించి కేంద్ర ప్రభుత్వ మద్దతు కోసం అన్ని రాజకీయ పార్టీల ప్రతినిధులతో ప్రధానమంత్రి కలుద్దామని ఈ రెండు బిల్లులపై శాసనసభలో చర్చ సందర్భంగా ముఖ్యమంత్రి చేసిన ప్రతిపా దనపై అన్ని ప్రతిపక్షాలు అంగీకరించాయి. ఈ నేపథ్యంలో ఆ రెండు బిల్లులపై కేంద్ర ప్రభుత్వం మద్దతు కోరేందుకు అపాయింట్‌మెంట్ ఇవ్వాలని ముఖ్యమంత్రి లేఖలో పేర్కొన్నారు.

# ప్రతిపక్షాలను మాట్లాడనివ్వడం లేదు : అక్బరుద్దీన్ ఓవైసీ

(మొదటి పేజీ తరువాయి)

పూర్తిగా విఫలమైంది. సభ్యులు అడిగిన ప్రశ్నలకు సమాధానం ఇవ్వడం లేదు. ప్రశ్నలు కూడా మార్చుతున్నారు. ప్రజాస్వామ్యా న్ని ఖూనీ చేస్తున్నారు. కాంగ్రెస్ ప్రభుత్వ తీరును నిరసిస్తూ ఈ సభ నుంచి వాకౌట్ చేస్తున్నాం. ఇది గాంధీ భవన్ కాదు.. అసెం బ్లీ అనే విషయాన్ని గుర్తు పెట్టుకోవాలి. అసెంబ్లీని అసెంబ్లీలా నడపండిగాంధీభవన్‌లాకాదు అని ఎమ్మెల్యే ఓవైసీ సూచించారు.

# నాలుగు రోజుల్లో పెరగనున్న ఎండల తీవ్రత

(మొదటి పేజీ తరువాయి)



అవకాశముందని తెలిపింది. కాగా, ఆసిఫాబాద్ జిల్లాలోని ఆసిఫాబాద్ మండలంలో ఆదివారం రాష్ట్రంలోనే అత్యధికంగా 42.4 డిగ్రీల ఉష్ణోగ్రత నమోదైంది. అదే జిల్లా కెరమరిలో 42.3, బెజ్జూరులో 42.1, రెబ్బెనలో 41.9, కౌటాలలో 41.8, తిర్యాణి, పెంచికలపేటలో 41.6, సిర్పూర్(టి), వాంకిడి మండలాల్లో 41.5 డిగ్రీల ఉష్ణోగ్రతలు నమోదయ్యాయి. సిరిసిల్ల, జగిత్యాల, ఆదిలాబాద్, నిజామాబాద్ జిల్లాల్లోనూ 40 డిగ్రీలపైన ఉష్ణోగ్రతలు నమోదయ్యాయి.

# రూ.6 వేల కోట్లతో 'రాజీవ్ యువ వికాసం'

(మొదటి పేజీ తరువాయి)

ఈ పథకాన్ని ప్రారంభించారు. అనంతరం ముఖ్యమంత్రి ప్రసంగిస్తూ, పథకం ప్రధాన ఉద్దేశాలను విడమరిచి చెప్పారు. 'నైపుణ్యం ఉండీ ఉద్యోగం లభించని యువతకు ఈ పథకం కింద ప్రాధాన్యత కల్పించాలన్నారు. పారదర్శకంగా ఉండాలి, అర్హులు, నిజమైన నిరుద్యోగులకు మాత్రమే ప్రయోజనం చేకూరాలన్నారు. ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనారిటీ వర్గాలకు ఉద్దేశించిన ఈ పథకం ముందు ముందు మరింత పటిష్టంగా అమలు చేస్తాం. అర్హులైన యువతీ యువకులను ఎంపిక చేయడానికి ప్రజా ప్రతినిధులు మండలాల వారిగా సమావేశాలు నిర్వహించుకోవాలి. ఈ పథకం ద్వారా ప్రతి నియోజకవర్గంలో 4 నుంచి 5 వేల మందికి ఉపాధి కల్పించ వచ్చున్నారు. ఈ పథకం ద్వారా అర్హత ఉన్న వారికి 50 వేల నుంచి 4 లక్షల వరకు సహాయం అందించవచ్చు. ఇవ్వగలిగిన చోట ఉద్యోగాలు ఇస్తున్నాం. అవకాశాలున్న చోట ఉపాధి కల్పిస్తున్నాం. నైపుణ్యాన్ని నేర్పించాల్సిన చోట వృత్తి నైపుణ్య శిక్షణనిస్తున్నాం అన్నారు. రాష్ట్రంలో 57 వేలకుపైగా ఉద్యోగాలు ఇవ్వడంలో ఎక్కడా చిన్న పొరపాటు జరక్కుండా పారదర్శకంగా భర్తీ చేశాం. 22 వేల మంది టీచర్ల ప్రమోషన్లు, 30 వేల టీచర్ల బదిలీల్లో ఎక్కడా చిన్న ఆరోపణ రాకుండా చర్యలు తీసుకున్నాం. ప్రభుత్వ శాఖల్లో ఏళ్ల తరబడి జరగని బదిలీల ప్రక్రియను పూర్తి చేశాం అన్నారు. రాష్ట్రంలో సమస్యలను ఒకటొకటిగా పరిష్కరించుకుంటూ వస్తున్నాం. గతంలో నచ్చితే నజరానా నచ్చకపోతే జరిమానా విధానం ఉండేది. కానీ ప్రజా ప్రభుత్వం అలాంటి విధానానికి స్వస్తి పలికి స్పష్టమైన, విధానపరమైన నిర్ణయాలతో పరిపాలనను ప్రక్షాళన చేస్తూ ఒక పారదర్శకమైన పరిపాలన అందిస్తున్నామని ముఖ్యమంత్రి వివరించారు.

# తెలుగు వర్సిటీకి సురవరం ప్రతాపరెడ్డి పేరు

(మొదటి పేజీ తరువాయి)

సమావేశాల్లో సభ దృష్టికి వచ్చిందన్నారు. ఈ మేరకు తెలుగు వర్సిటీకి పొట్టి శ్రీరాములు పేరును తొలగిస్తూ సురవరం ప్రతాపరెడ్డి పేరును పెడుతున్నట్లు చెప్పారు. పేరు మార్చినంత మాత్రాన పొట్టి శ్రీరాములు త్యాగాలను తక్కువగా చూడటం లేదన్నారు. ఆయన ప్రాణత్యాగాలను మనం స్మరించుకోవాలన్నారు. పొట్టి శ్రీరాములు వర్సిటీ పేరు మార్చడం ఎవరికీ వ్యతిరేకం కాదని స్పష్టం చేశారు. పొట్టి శ్రీరాములు వర్సిటీ ఏపీలో కొనసాగుతోందన్నారు. తెలంగాణ వచ్చాక అనేక వర్సిటీలకు పేర్లు మార్చుకున్నామని చెప్పారు. తెలంగాణ కోసం పోరాటం చేసిన గొప్ప వ్యక్తులను స్మరించుకోవడం ఎంతో అవసరమన్నారు. తెలంగాణ వచ్చాక ఆర్టీసీ, పబ్లిక్ సర్వీస్ కమిషన్ పేర్లు మార్చుకున్నామని చెప్పారు. కొన్ని వర్సిటీలకు ప్రొఫెసర్ జయశంకర్, కొండా లక్ష్మణ్ బాపూజీ, పీవీ నరసింహారావు పేర్లు పెట్టుకున్నామని తెలిపారు. అదే ఒరవడిలో తెలుగు వర్సిటీ పేరును మారుస్తున్నామన్నామని స్పష్టం చేశారు. ప్రభుత్వ నిర్ణయం ఒక వ్యక్తి కోసమో.. ఒక కులం కోసమో కాదన్నారు. సురవరం ప్రతాప్‌రెడ్డి తెలంగాణకు గొప్ప సేవ చేశారని గుర్తు చేశారు. నిజాంకు వ్యతిరేకంగా సురవరం ప్రతాప్‌రెడ్డి పోరాడారని సీఎం రేవంత్ రెడ్డి అన్నారు. రాజకీయాలు కలుషితమయ్యాయో నాయకుల ఆలోచనలు కలుషితమయ్యాయో తెలియడం లేదన్నారు. పొట్టి శ్రీరాములు చేసిన కృషిని ఎవరూ తక్కువగా చూడటంలేదని.. వారి ప్రాణత్యాగాన్ని గుర్తించి అందరూ స్మరించుకోవాలన్నారు. పరిపాలనలో భాగంగా కొన్ని పాలనా పరమైన నిర్ణయాలు తీసుకున్నామని తెలిపారు. రాష్ట్ర ఏర్పాటుకు కృషి చేసిన వారిని స్మరించుకుని వారి పేర్లు పెట్టుకున్నామని చెప్పారు. రాష్ట్ర పునర్విభజన తరువాత గత పదేళ్లుగా ఈ ప్రక్రియ కొనసాగుతోందన్నారు. కొన్ని వర్గాలకు కొందరు అపోహలు కలిగించే ప్రయత్నం చేస్తున్నారని విమర్శించారు. కేంద్ర పదవుల్లో ఉన్నవారు కూడా ఇలా చేయడం సమంజసం కాదన్నారు. ఎన్టీఆర్ హెల్త్ యూనివర్సిటీకి కాళోజీ పేరు పెట్టుకున్నామని.. ఇది ఎన్టీఆర్‌ను అగౌరవపరిచినట్టు కాదు అని తెలిపారు. ఆచార్య ఎన్జీ రంగా వ్యవసాయ యూనివర్సిటీకి ప్రొఫెసర్ జయశంకర్ పేరు పెట్టుకున్నామని చెప్పారు. వైఎస్ పేరుతో ఉన్న హార్టికల్చర్ యూనివర్సిటీకి కొండా లక్ష్మణ్ బాపూజీ పేరు పెట్టుకున్నామన్నారు. వెంకటేశ్వర వెటర్నరీ యూనివర్సిటీకి పీవీ పేరును పెట్టుకున్నామన్నారు. ఇందులో భాగంగానే పొట్టి శ్రీరాములు తెలుగు యూనివర్సిటీకి సురవరం ప్రతాప్ రెడ్డి పేరు పెట్టుకున్నామని చెప్పారు. ఏపీలో ఆ పాత పేర్లతో కొనసాగుతున్న యూనివర్సిటీలకు తెలంగాణలో పేర్లు మార్చుకున్నామన్నారు. ఒకే పేరుతో రెండు యూనివర్సిటీలు ఉంటే పరిపాలనలో గందరగోళం ఉంటుందన్నారు. అందుకే తెలంగాణ రాష్ట్రంలోని యూనివర్సిటీలకు, సంస్థలకు తెలంగాణ పేర్లు పెట్టుకుంటున్నామని వెల్లడించారు. అంతే కానీ వ్యక్తులను అగౌరవపరిచేందుకు కాదని క్లారిటీ ఇచ్చారు. విశాల ప్రయోజనాల కోసం రాష్ట్ర ప్రభుత్వం తీసుకుంటున్న నిర్ణయాలకు బాధ్యతాయుత పదవుల్లో ఉన్నవారు కులాన్ని ఆపాదిస్తున్నారని మండిపడ్డారు. కుల, మత ప్రాతిపదికన విభజించి రాజకీయ ప్రయోజనాలు పొందాలనుకుంటే అది తప్పని అన్నారు. గుజరాత్‌లో సర్దార్ వల్లభాయ్ పటేల్ పేరుతో ఉన్న స్టేడియం పేరు తొలగించి ప్రధాని మోదీ పేరు పెట్టారన్నారు. తాము అలాంటి తప్పిదాలు చేయలేదని.. చేయమని స్పష్టం చేశారు. చర్లపల్లి రైల్వే టెర్మినల్‌కు పొట్టి శ్రీరాములు పేరు పెట్టుకుందామన్నారు. చిత్తశుద్ధి ఉంటే కిషన్ రెడ్డి, బండి సంజయ్ కేంద్రం నుంచి అనుమతులు తీసుకురావాలని అన్నారు. బల్కంపేట నేచర్ క్యూర్ హాస్పిటల్‌కు రోశయ్య పేరు పెట్టుకుందామన్నారు. రోశయ్య సేవలను కీర్తించుకునేలా అక్కడ వారి విగ్రహాన్ని ఆవిష్కరించుకుందామని సీఎం రేవంత్ రెడ్డి పేర్కొన్నారు.

# బీసీ బిల్లు దేశానికే రోల్ మోడల్

● అసెంబ్లీలో చర్చలో మంత్రి పొన్నం



/హైదరాబాద్, మార్చి 17:బీసీ బిల్లు దేశానికే రోల్ మోడల్ అవుతుందన్నారు మంత్రి పొన్నం ప్రభాకర్. బీసీ బిల్లుపై అసెంబ్లీలో చర్చ సందర్భంగా మాట్లాడిన ఆయన.. బ్యాక్ వర్డ్ క్లాస్ అంటే సమాజానికి బ్యాక్ బోన్ అని అన్నారు. బీసీ బిల్లును పక్కాగా రూపొందించామన్నారు పొన్నం. బీసీ బిల్లుపై 15 మంది మాట్లాడారు.. బీసీ బిల్లుపై సమగ్రంగా చర్చ జరిగిందన్నారు. బీసీ బిల్లుకు మతమపరమైన రంగు పూయొద్దన్నారు పొన్నం. బీసీ బిల్లుకు న్యాయపరమైన చిక్కులు రాకపోవచ్చన్నారు పొన్నం.బీసీలకు విద్య, ఉద్యోగ, రాజకీయ అంశాల్లో 42శాతం రిజర్వేషన్లు కల్పిస్తూ ప్రవేశపెట్టిన బిల్లును అసెంబ్లీ ఏకగ్రీవంగా ఆమోదించింది. ఈ సందర్భంగా మాట్లాడిన సీఎం రేవంత్ రెడ్డి.. బడుగులకు అండగా నిలబడ్డ ప్రతి ఒక్కరికీ ప్రత్యేకంగా ధన్యవాదాలు తెలిపారు. బడుగుల కోసం పార్టీలకు అతీతంగా ఒక్కటవడం అభినందనీయమని అన్నారు. 2017లో గత ప్రభుత్వం బీసీలకు 37శాతం రిజర్వేసన్లు కల్పిస్తూ అసెంబ్లీలో తీర్మానం చేసిందని చెప్పారు. ఆ బిల్లును గవర్నర్ కాన్సెంట్ కోసం పంపిందని, గవర్నర్ రాష్ట్ర పతికి పంపారని తెలిపారు. దానిని ఉపసంహరించుకుంటూ.. కొత్త బిల్లును పంపుతున్నట్టు- సీఎం చెప్పారు. 50??? రిజర్వేషన్లు మించొద్దనే నిబంధన ఉందని, దానిపై పార్లమెంటు-లో రాజ్యాంగ సవరణ అవసరమని సీఎం అన్నారు. ఇందుకోసం మనందరం పార్టీలకు అతీతంగా ప్రధాన మంత్రి నరేంద్ర మోదీని కలుద్దామని సీఎం చెప్పారు. కేంద్ర మంత్రులు కిషన్ రెడ్డి, బండి సంజయ్ కుమార్ ప్రధాన మంత్రి అపాయింట్ మెంట్ ఇప్పించాలని సీఎం విజ్ఞప్తి చేశారు. అదే విధంగా పార్లమెంటు-లో ఎలాంటి ఇబ్బంది రాకుండా ఉండేందుకు ప్రధాన ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీని కూడా కలుద్దామని సీఎం అన్నారు. రాహుల్ గాంధీ అపాయింట్ మెంట్ కోసం పీసీసీ చీఫ్ మహేశ్ కుమార్ గౌడ్ ప్రయత్నించాలని కోరారు.

# డీకే అరుణ ఇంట్లో చోరీపై దర్యాప్తు జరుగుతుంది

● సీసీ కెమెరాల పుటేజీ సాయంతో గుర్తించే ప్రయత్నాలు : డీసీపీ విజయ్ కుమార్

/హైదరాబాద్, మార్చి 17: బీజేపీ ఎంపీ డీకే అరుణ ఇంట్లో చోరీ కేసు వ్యవహారానికి సంబంధించి వెస్ట్ జోన్ డీసీపీ విజయ్ కుమార్ కీలక వివరాలు వెల్లడించారు. ఆదివారం తెల్లవారుజామున ఎంపీ డీకే అరుణ ఇంట్లోకి అగంతకుడు ప్రవేశించాడని.. ఈ కేసులో సైంటిఫిక్ ఎవిడెన్స్ ఉపయోగించి దర్యాప్తు కొనసాగిస్తున్నట్లు డీసీపీ తెలిపారు. సీపీ కెమెరా ఫుటేజీ ఆధారంగా నిందితుడిని గుర్తించే ప్రయత్నం చేస్తున్నామన్నారు. అయితే, ఇంట్లోకి చొరబడ్డ దొంగ.. ఎలాంటి వస్తువులు దొంగిలించలేదని డీసీపీ తెలిపారు. అసలు అగంతకుడు ఎందుకు వచ్చాడు అనే విషయంపై విచారణ చేస్తున్నామన్నారు. డీకే అరుణ ఇంటి వద్ద, పరిసర ప్రాంతాల్లో పోలీస్ గస్తీ పెంచుతామన్నారు. విచారణకు అవసరమైన వివరాలను డీకే అరుణ ఇచ్చారని డీసీపీ తెలిపారు. దర్యాప్తు కొనసాగుతోందని.. త్వరలోనే నిందితుడిని పట్టుకుంటామని డీసీపీ విజయ్ కుమార్ చెప్పారు. అగంతకుడు ఇంట్లోకి చొరబడటంపై డీకే అరుణ పోలీసులకు కంప్లైంట్ ఇచ్చారు. దీంతో కేసు నమోదు చేసుకున్న పోలీసులు దర్యాప్తు చేపట్టారు. ఇందులో భాగంగా సోమవారం నాడు డీకే అరుణ నివాసానికి జూబ్లీహిల్స్ పోలీసులు వచ్చారు. ఆమె ఇంటిని పరిశీలించారు. ఇంటి పరిసరాల్లో ఉన్న సీసీటీవీ కెమెరాలను పరిశీలించారు. అదేవిధంగా ఇంట్లో పని చేసే వర్కర్స్ స్టేట్‌మెంట్ నమోదు చేశారు. ఇక చోరీ వ్యవహారంపై డీకే అరుణ స్పందించారు. జరిగిన మ్యాటర్ అంతా చెప్పేశారు. తమ ఇంట్లోకి ఓ అగంతకుడు ప్రవేశించి అలజడి సృష్టించాడని డీకే అరుణ చెప్పారు. వచ్చిన వ్యక్తి ఇంట్లో ఒక్క వస్తువు కూడా తీసుకుపోలేదన్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తనకు కాల్ చేసి మాట్లాడారని ఎంపీ చెప్పారు. తాను 30 ఏళ్లుగా జూబ్లీహిల్స్‌లోనే నివాసం ఉంటున్నానని.. కానీ, ఎప్పుడూ ఇలా జరుగలేదన్నారు. తమకు భద్రత కల్పించాలని సీఎంను కోరినట్లు డీకే అరుణ తెలిపారు. అగంతకుడు రోడ్ నెంబర్ 45లో నుండి తమ ఇంటి వెనుక వైపు నుండి ఎంటర్ అయినట్లు ఎంపీ తెలిపారు.

# తెలంగాణలో పిచ్చిడి చేతిలో రాయిలా పాలన

(మొదటి పేజీ తరువాయి)

డబ్బులు పంపే పనిలో రేవంత్ బిజీ అంటూ వ్యాఖ్యలు చేశారు. బీజేపీ, కాంగ్రెస్ నేతల రహస్య సమావేశాలపై రాజాసింగ్ చేసిన కామెంట్స్‌ను ఎందుకు ఖండించటం లేదని ప్రశ్నించారు. రాజాసింగ్‌ను సస్పెండ్ చేసే దమ్ము బీజేపీకి ఉందా అని అడిగారు. సోషల్ మీడియా ప్రపంచవ్యాప్తంగా ఉన్న వ్యవస్థ అని.. అమెరికాలో ఉన్నవాడు కామెంట్ పెడితే.. ఎలా శిక్షిస్తారు? రేవంత్ చెప్పాలన్నారు. సాగర్ సొసైటీలో ఎంత సమయం గడిపేవాడో కూడా తెలుసన్నారు. ఇప్పటికీ సెల్ఫ్ డ్రైవింగ్ చేసుకుంటూ.. ఉదయ 5 గంటలకు మైహోం బూజాకు రేవంత్ రెడ్డి వెళ్తున్నారన్నారు. బీజేపీ నేతల బాగోతాలు కూడా తన దగ్గర ఉన్నాయన్నారు. పదేళ్ళు అధికారంలోకి ఉన్న తమకు ఎవరు ఎంటో అన్నీ తెలుసన్నారు. హైదరాబాద్ సెంట్రల్ యూనివర్శిటీలో ఆందోళన అవుతుంటే.. రాహుల్ గాంధీ ఎందుకు స్పందించటం లేదని ప్రశ్నించారు.ఫార్ములా ఈరేసింగ్ కేసును రేవంత్ వదిలిపెట్టినా తాను వదిలిపెట్టేది లేదన్నారు. బీఆర్ఎస్ అధికారంలోకి వచ్చాక.. ఈ రేసింగ్ ఏకపక్ష రద్దుపై విచారణ జరుపుతామన్నారు. ఒలంపిక్స్ నిర్వహణపై ఎంత ఖర్చు అవుతందో రేవంత్‌కు తెలుసా అని అన్నారు. రాష్ట్రాన్ని క్యాన్సర్ రోగితో పోల్చిన సన్నాసికి ఒలంపిక్స్ కావాలా అంటూ మండిపడ్డారు. ఎంఐఎం విషయంలో తాము కూడా తప్పు చేశామన్నారు. ఎంఐఎంకు ఉన్న సంఖ్యా బలమెంత? అక్బరుద్దీన్‌కు ఇస్తోన్న సమయం ఎంత అని ప్రశ్నించారు. అక్బర్ స్పీచ్‌ను పది నిమిషాల్లో క్లోజ్ చేయాలన్నారు. మళ్ళీ అధికారంలోకి వచ్చి... ఈసారి తామేంటో ఎంఐఎంకు చూపిస్తామని హెచ్చరించారు. పదేళ్ళు అధికారంలో ఉండగా.. అక్బరుద్దీన్ తీరును గమనించినట్లు తెలిపారు. అలగటం.. ఏదొక పని చేపించుకోవటం ఆయన నైజమన్నారు. వాళ్ళ పని అయిపోయిందని కాంగ్రెస్ సీనియర్ నేతలే చెప్తున్నారన్నారు. ప్రత్యామ్నాయం బీఆర్ఎస్ అని.. మంత్రులే చెప్తున్నారన్నారు. అందాల పోటీలు పెట్టి.. ఏం సాధించాలనుకుంటున్నారో రేవంత్ చెప్పాలన్నారు. రైతులకు ఇవ్వటానికి లేని డబ్బులు.. అందాల పోటీలకు ఎక్కడవి అని ప్రశ్నించారు. ఫార్ములా ఈ రేసింగ్ నిర్వహిస్తే ఎలా తప్పు అంటూ కేటీఆర్ తీవ్ర స్థాయిలో ఆగ్రహం వ్యక్తం చేశారు.

# డీ లిటిటేషన్‌పై ఉమ్మడి పోరు

● కలసికట్టుగా ముందుకు సాగాలని నిర్ణయం ● అఖిలపక్ష భేటీలో ప్రభుత్వం వెల్లడి ● సమావేశానికి బిజెపి, బిఆర్ఎస్ దూరం

/హైదరాబాద్, మార్చి 17: డీలిమిటేషన్‌కు వ్యతిరేకంగా కేంద్రంపై పోరుకు దక్షిణాది రాష్ట్రాలు సిద్ధమవుతున్నాయి. ఇప్పటికే తమిళనాడు కేంద్రంలోని మోడీ సర్కార్‌పై యుద్ధం ప్రకటించింది. డీలిమిటేషన్ విషయంలో తమిళనాడు బాటలోనే తెలంగాణ వెళ్తోంది. ఈ క్రమంలోనే నియోజకవర్గాల పునర్విభజన విషయంలో కేంద్ర నిర్ణయానికి వ్యతిరేకంగా రాష్ట్రంలోని అన్ని పార్టీలను ఏకంగా చేసేందుకు కాంగ్రెస్ పావులు కదుపుతోంది. ఈ మేరకు కాంగ్రెస్ సోమవారం అఖిల పక్ష సమావేశం నిర్వహించింది.డిప్యూటీ- సీఎం భట్టి, కాంగ్రెస్ సీనియర్ నేత, మాజీ మంత్రి జానారెడ్డి అధ్యక్షతన అసెంబ్లీ కమిటీ హాల్‌లో అఖిల పక్ష సమావేశం జరిగింది. ఈ సమావేశానికి ప్రధాన ప్రతిపక్ష పార్టీ బీఆర్ఎస్, బీజేపీ దూరంగా ఉన్నాయి. ఈ రెండు పార్టీ తరుఫున ఎవరూ సమావేశానికి హాజరు కాలేదు. సీపీఐ, సీపీఎం, ఎంఐఎం ప్రతినిధులు ఈ భేటీలో పాల్గొన్నారు. ఈ సంధ్భరంగా డీలిమిటేషన్‌పై చర్చించారు. డీలిమిటేషన్ వల్ల దక్షిణా భారత్ కు జరిగే అన్యాయం.. ఈ విషయంలో కేంద్రంపై ఏ విధంగా ఒత్తిడి తీసుకురావాలనే అంశాలపై ప్రధానంగా చర్చ చేసినట్లు తెలిసింది. ఈ సమావేశం అనంతరం జానారెడ్డి మీడియా ప్రతినిధులతో చిట్ చాట్ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. డీలిమిటెషన్‌పై ఉన్న ఆందోళనను అన్ని పార్టీలతో చర్చించి అభిప్రాయాలు తెలుసుకున్నామని అన్నారు. అయితే కాంగ్రెస్ పార్టీకి డిలిమిటేషన్ పై చిత్తశుద్ధి లేదని మీడియాతో జరిగిన చిట్ చాట్ లో బీఆర్ఎస్ నేతలు మాజీ మంత్రులు హరీష్ రావు, కేటీఆర్ మాట్లాడుతూ.. అన్నారు. ఇప్పటికీ కాంగ్రెస్ పార్టీ వైఖరి ఎంటో చెప్పలేదన్నారు. కాంగ్రెస్ పార్టీకి కేంద్రంలో అధికారం లేదు.. అధికారంలో ఉన్న బీజేపీకి మేము డీ లిమిటేషన్ పై చెప్పాల్సింది గట్టిగా చెప్తాం.. ఇవాల్టి అఖిలపక్ష సమావేశం ఎందుకు పెట్టారో స్పష్టత లేదని వారు పేర్కొన్నారు. దక్షిణాది రాష్ట్రాలకు జరుగుతున్న వివక్ష, అన్యాయంపై మేము ఎప్పటి నుంచో పోరాటం చేస్తున్నామని హరీష్ రావు, కేటీఆర్ తెలిపారు.

# పరువు పోయిందని.. కర్రతో కొట్టి హత్య





**పాపన్నపేట, మార్చ్,17**

ఈనెల 8 ఏడుపాయల అటవీ ప్రాంతంలో జరిగిన హత్య కేసును పోలీసులు చేధించారు.మెదక్ రూరల్ సిఐ రాజశేఖర్ రెడ్డి సోమవారం తెలిపిన వివరాలు ఇలా ఉన్నాయి.ఫిబ్రవరి 17 న డ్రంక్ అండ్ డ్రైవ్ కేసు నమోదు అయింది.దీంతో పగ పెంచుకున్నారు.గౌరెల్లి వినోద్ రెడ్డి కారణంగా తమ పరువు పోయిందని నిందితులు భావించారు.వినోద్ రెడ్డి మద్యం సేవించి మత్తులో ఉండగా తల వెనుక భాగంలో కర్ర తో కొట్టి చంపేశారు.ముగ్గురు నిందితులు వడ్ల నవీన్ కుమార్,కమ్మరి రమణ చారీ,బేగరి రాములు ను పోలీసులు రిమాండుకు తరలించారు.

## వివాహా విందు కార్యక్రమానికి హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించిన ఎమ్మెల్సీ శేరి సుభాష్ రెడ్డి



**మెదక్ జిల్లా హవేలీ ఘనపూర్ మండలం మార్చి 17** హవేలీ ఘన్పూర్ మండలం నాగపూర్ గ్రామానికి చెందిన తాజా మాజీ సర్పంచ్ రాజేందర్ రెడ్డి కుమారుని వివాహ విందు కార్యక్రమానికి హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించిన ఎమ్మెల్సీ శేరి సుభాష్ రెడ్డి ఈ వివాహా విందు కార్యక్రమం లో ఎమ్మెల్సీ వెంట హవేలీఘన్పూర్ మండలం మాజీ ఎంపీపీ శేరి నారాయణ రెడ్డి బిఆర్ఎస్ సీనియర్ నాయకులు గోవింద్ రెడ్డి ,తాజా మాజీ సర్పంచులు మహిపాల్ రెడ్డి,శ్రీనునాయక్,యామిరెడ్డి,శ్రీనివాస్ రవీందర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## తై బజారు,గింజల మార్కెట్ వేలంపాట

### మొత్తం ఆదాయం రూ.5.29 లక్షలు





**పాపన్నపేట, మార్చ్, 17,**

పాపన్నపేట గ్రామపంచాయతీ కార్యాలయంలో సోమవారం తైబజారు, గింజల మార్కెట్ గూర్చి వేలం పాట నిర్వహించారు.తై బజారు రూ.5.06 లక్షలకు అప్సర్,గింజల మార్కెట్ రూ. 23 వేలకు కిషన్ రెడ్డి హక్కుని పొందారు.ఈకార్యక్రమంలో ప్రత్యేక అధికారిడిఎల్ పివో సురేష్ బాబు,ఇంచార్జ్ ఎంపీవో పరమేశ్వర్,గ్రామ పంచాయతీ కార్యదర్శి నాయిమ్,మాజీ ఎంపీటీసీ ఆకుల శ్రీనివాస్,మాజీ సర్పంచ్ గురుమూర్తి గౌడ్, మాజీ కోఆప్షన్ గౌస్, మాజీ ఉపసర్పంచ్ కలీం, యువకులు గ్రామ పెద్దలు ఉన్నారు.

## బ్యాక్ లాగ్ సీట్ల ప్రవేశ పరీక్షకు దరఖాస్తుల ఆహ్వానం



**మెదక్ మార్చ్ 17 :**

హవేలీ ఘన్పూర్ మండలం తెలంగాణ మెదక్ జిల్లా మహాత్మాజ్యోతిబా. పూలే గురుకుల పాట శాలల్లో 6, 7 .8, 9 తరగతులలో బ్యాక్ లాగ్ సీట్లు భర్తీ కొరకు విద్యార్థిని, విద్యారులు దరఖాస్తు చేసుకోవాలని మెదక్ జిల్లా హవేలిఘునేపూర్ బాలికల పాఠశాల ప్రిన్సిపాల్ విజయనిర్మల తెలిపారు. ఈ నెల 31 వరకు దరఖాస్తు చేసుకోవచ్చుని తెలిపారు. 20.4.2025 న ప్రవేశ పరిక్ష ఉంటుందన్నారు.కారా గ్రామీణ ప్రాంత విద్యార్థులకు 150,000/-, పట్టణ ప్రాంతి విద్యార్థులకు 20,000/- ఆదాయ పరిమితి. మించకుండదని తెలియజేశారు. కావున అర్హులు ఈ అవకాశాన్ని వినియోగించు కోవాలని తెలియచేశారు.

## నందా రెడ్డి కుటుంబ సభ్యులను పరామర్శించిన మెదక్ బీజేపీ అసెంబ్లీ ఇంచార్జి పంజా విజయ్ కుమార్





**చిన్న శంకరంపేట మార్చి 17**

భారతీయ జనతా పార్టీ జిల్లా అధికార ప్రతినిధి కొంసాని నందారెడ్డి తండ్రి కొంసాని బాల్ రెడ్డి దశదినకర్మ కార్యక్రమంలో భాగంగా సోమవారం బీజేపీ మెదక్ అసెంబ్లీ ఇంచార్జ్, నిజాంపేట్ మాజీ జెడ్పీటీసీ పంజ విజయ్‌కుమార్ కొంసాని నందారెడ్డి పరామర్శించడంతో పాటు కటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలియజేశారు. అనంతరం కొంసారి బాల్‌రెడ్డి చిత్రపటానికి పూలమాల వేసినివాళ్లు అర్పించారు. పంజ విజయ్ కుమార్ వెంట బీజేపీ కామారెడ్డి జిల్లా అధ్యక్షుడు నీలం రాజు, బీజేపీ సీనియర్ నాయకులు ముక్క సుధాకర్, మెదక్ జిల్లా మాజీ అధ్యక్షుడు గడ్డం శ్రీనివాస్ ఎం.ఎల్.ఎన్.రెడ్డి గడ్డం కాశీనాథ్ మెదక్ పట్టణ అధ్యక్షుడునాయిని ప్రసాద్ ఇర్ల రంజిత్ రెడ్డి తదితరులున్నారు.

## ప్రజావాణిలో వచ్చిన దరఖాస్తుల పరిష్కారానికి అధిక ప్రాధాన్యత కల్పించాలని జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ అన్నారు.





**మెదక్ మార్చి 17**

సోమవారం జిల్లా కలెక్టర్ సమీకృత జిల్లా కలెక్టరేట్ లో నిర్వహిం చిన ప్రజావాణి కార్యక్రమంలో అదనపు కలెక్టర్ నగేష్, జడ్పీ సీఈఓ ఎల్లయ్యలతో కలిసి పాల్గొని ప్రజల అర్జీలను స్వీకరించారు.జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ, పరిపాలనలో ప్రజా సమస్యల పరిష్కారానికి అధిక ప్రాధాన్యత అందించాలని, పెండింగ్ ప్రజావాణి దరఖాస్తులను త్వరితగతిన పరిష్కరించేలా అధికారులు చొరవ చూపాలని కలెక్టర్ పేర్కొన్నారు. ప్రజావాణి కి వచ్చి మనకు దరఖాస్తు ఇచ్చిన ప్రతి దరఖాస్తు దారుడికి జవాబుదారితనంతో పని చేయాలని, సమస్యను పరిష్కరించేందుకు కృషి చేయాలని, అధికారులు నాణ్యతతో కూడిన పని చేయాలని కలెక్టర్ పేర్కొన్నారు. మనకు ప్రజావాణి కార్యక్రమంలో అధికంగా రెవెన్యూ భూలవాదేవీల సంబంధిత దరఖాస్తులు 19, ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణం సంబంధించి-01 పెన్షన్ల మంజూరు దరఖాస్తులు-01, ఉద్యోగ ఉపాధి పై-02 ఇతర సమస్యలపై-33 దరఖాస్తుల మొత్తం 56 దరఖాస్తులు ప్రజల నుండి స్వీకరించడం జరిగిందని తెలిపారు. వాటిని పరిష్కరించేందుకు సంబంధిత అధికారులు ప్రత్యేక ప్రణాళిక రూపొందించాలని కలెక్టర్ సూచించారు.ఈ ప్రజావాణి కార్యక్రమంలో వివిధ శాఖల జిల్లా అధికారులు తదితరులు పాల్గొన్నారు

## బ్యాంక్ గ్యారంటీలు, సీఎంఆర్ లక్ష్యాలు పూర్తి చేయడంలో రైస్ మిల్లర్స్, బ్యాంకర్స్ వేగం పెంచాలని అదనపు కలెక్టర్ నగేష్ అన్నారు.



**మెదక్ మార్చ్ 17**

సోమవారం కలెక్టరేట్ కార్యాలయ అదనపు కలెక్టర్ ఛాంబర్ లోఖరీఫ్ 24 -25 సంబంధించి బ్యాంకు గ్యారంటీలు అందజేయడం, సీఎంఆర్ లక్ష్యాల పై బ్యాంకర్స్, రైస్ మిల్లర్స్ తో అదనపు కలెక్టర్ నగేష్ సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ సివిల్ సప్లై కమిషనర్ ఆదేశాల మేరకు ఈరోజు ఖరీఫ్-2024-25 రబీ-23-24 సీ.ఎం.ఆర్ డెలివరీ, ఖరీఫ్ 24 -25 బ్యాంక్ గ్యారంటీ లపై సమీక్ష నిర్వహించుకున్నామని, జిల్లాలో 94 రైస్ మిల్లు కలవని గడువు లోపు సీఎంఆర్ కు పూర్తి చేయాలని చెప్పడం జరిగిందని, బ్యాంక్ గ్యారంటీలు అందజేయడంలో బ్యాంకర్లు వేగం పెంచాలని, చెప్పడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా పౌరసరఫరాధికారి సురేష్ రెడ్డి, డిఎం సివిల్ సప్లై, ఎస్ జగదీష్ , ఎల్ డి ఎం నరసింహమూర్తి, సంబంధిత బ్యాంకర్లు, రైస్ మిల్లర్స్ అసోసియేషన్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు

# అక్రమాలకు పాల్పడితే ఏ చర్యల కైనా సిద్ధం

**- 2022 నుండి 2025 వరకు గ్రామ మెంటుగా విధులు నిర్వహిస్తున్న వ్యక్తిని తొలగించడం అన్యాయమని గ్రామ ప్రజలు జిల్లా కలెక్టర్ కి వినతి**

**నల్గొండ 17 మార్చి,( న్యూస్ : 9 )** నల్గొండ జిల్లా దామరచర్ల మండలం ఇర్కిగూడెం గ్రామం ( మహాత్మా గాంధీ గ్రామీణ ఉపాధి హామీ పథకం - 2005 ) నరేగా గ్రామ మేటుగా 2022 నుండి 2025 వరకు ఎటువంటి అక్రమాలకు, అసమానతలకు చోటు లేకుండా విధులను నిర్వర్తిస్తున్న యాదాల సోమయ్య అనే వ్యక్తిని ఇదే గ్రామానికి చెందిన కొందరు గ్రామ పెద్దలు తమ వ్యక్తిగత కారణాల వల్ల తనను అక్రమంగా తొలగించారని ఆ ఆస్థానంలో వారికి అనుకూలంగా గల మరో వ్యక్తిని నియమించడం జరిగిందని వాపోతు ఇది సరైన పద్ధతి కాదని,ఏ కారణం చేత తనను విధుల



నుండి తొలగించారని సంబంధిత ప్రభుత్వ ఉన్నతాధికారులను వివరణ కోరగా వారి నుండి ఎటువంటి వివరణ లేకపోవడంతో అదే గ్రామానికి చెందిన వెయ్యి మంది గ్రామ ప్రజలతో చర్చించిన అనంతరం నిన్న వీధుల నుండి తొలగించడం అక్రమమని తెలియజేస్తూ యధావిధిగా తనను వీధులలో కొనసాగించటానికి 620 మంది వారి సంతకాల మద్దతు ద్వారా సోమవారం నల్లగొండ జిల్లా కలెక్టర్ కార్యాలయంలో నిర్వహించిన ప్రజావాణిలో సమస్యలను వివరిస్తూ విధుల నుండి తొలగించిన వ్యక్తిని తిరిగి నియమించాలని గ్రామ ప్రజలుతో బాధితుడు విజ్ఞాపన పత్రం సమర్పించడం జరిగిందని పత్రిక ప్రతినిధులకు తెలియజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో బాధితులతో పాటుగా అదే గ్రామానికి చెందిన పలువురు గ్రామ ప్రజలు పాల్గొనడం జరిగింది.

## పాముకాటుకు చికిత్స పొందుతూ పరీక్ష రాసిన విద్యార్థి

**కాకినాడ,మార్చి17:**పాము కాటుకు గురై ఆస్పత్రిలో చికిత్స పొందుతూనే.. పదో తరగతి పరీక్ష రాశాడో విద్యార్థి. తూర్పు గోదావరి జిల్లా శ్రీకృష్ణపట్నానికి చెందిన వై.నిస్సీ.. అనపర్తి మండలం లక్ష్మీనరసాపురంలోని అంబేడ్కర్ గురుకుల పాఠశాలలో చదువుకుంటున్నాడు. పదో తరగతి పరీక్షల నేపథ్యంలో ఓ చెట్టు- కింద కూర్చొని చదువుకుంటున్న సమయంలో రాయి కింద వేలు దూర్చగా.. ఏదో కుట్టినట్లు అనిపించిందని చెప్పాడు. రాయి పక్కకి తీసి చూడగా తాచుపాము పిల్ల కనిపిం చిందన్నాడు. వెంటనే తనను ఉపాధ్యాయులు అనపర్తి ప్రభుత్వ ఏరియా ఆస్పత్రికి తరలించినట్టు చెప్పాడు. సోమవారం పదో తరగతి పరీక్షలు ప్రారంభమవడంతో.. ఆస్పత్రి నుంచే వెళ్లి అతడు పరీక్ష రాశాడు.

# పల్నాడు జిల్లా పోలీస్ కార్యాలయంలో నిర్వహించిన ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమంలో పాల్గొని ప్రజల నుండి ఫిర్యాదులు స్వీకరించిన పల్నాడు జిల్లా ఎస్పీ శ్రీ కంచి శ్రీనివాస రావు

**న్యూస్ 9 పల్నాడు జిల్లా ప్రతినిది:-**

ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమంలో ప్రజల నుండి కుటుంబ, ఆర్థిక, ఆస్తి తగాదాలు మొదలగు ఆయా సమస్యలకు సంబంధించి 74 ఫిర్యాదులు అందాయి. ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమం ద్వారా వచ్చిన ఫిర్యాదుల కు మొదటి ప్రాధాన్యత ఇచ్చి త్వరితగతిన పరిష్కరించే విధంగా తక్షణ చర్యలు చేపట్టాలని, ప్రతి ఫిర్యాదుదారుని సమస్య పట్ల శ్రద్ధ వహించి, నిర్ణీత గడువులోగా సదరు ఫిర్యాదులను పరిష్కరించడానికి కృషి చేయాలని శ్రీ ఎస్పీ సూచించారు.నరసరావుపేట ఇస్లాంపేటకు చెందిన అవనిగడ్డ శిరీష మరియు ఆమె తల్లి డ్వాక్రా సంఘం లో సభ్యులుగా ఉన్నట్లు, ఆ గ్రూపు లోని లీడర్లు అయిన రామలక్ష్మి మరియు త్రివేణి డ్వాక్రా గ్రూపు లోను 20 లక్షలు కొరకు ఫిర్యాదు చేత మరియు ఆమె తల్లి చేత సంతకాలు చేయించుకుని తీసుకున్నట్లు, ఈ విషయం గురించి వారిని అడుగగా మీకు రావలసిన లోను మేము ఇవ్వము, మీకు దిక్కున్న చోట చెప్పుకోండి అంటూ బూతులు తిట్టినట్లు, ఎస్ బి ఐ బజారు బ్రాంచ్ మేనేజర్ అయిన కె . రమేష్ బాబు వారికి సహాయ సహకారాలు అందిస్తున్నారు. కావున ఫిర్యాదు కి మరియు ఫిర్యాది తల్లికి తెలియకుండా మోసం చేసి లోన్ ఇచ్చిన బ్యాంకు మేనేజర్ మీద మరియు డ్వాక్రా గ్రూపు లీడర్ల మీద చర్యలు తీసుకోవాల్సిందిగా శ్రీ ఎస్పీ గారిని కలిసి అర్జీ ఇవ్వటం జరిగింది. పిడుగురాళ్ల మండలం కోనంకి గ్రామస్తుడు అయిన భోగిరెడ్డి వెంకటరెడ్డి 2019వ సంవత్సరంలో పిడుగురాళ్లలోని లెనిన్ నగర్ కు చెందిన కందరపు నాగ శైలజ అను ఆమెను కులాంతర వివాహం చేసుకున్నట్లు, వివాహం అనంతరం వారికి ఇద్దరు మగ పిల్లలు సంతానం కలిగినట్లు, పిడుగురాళ్ల లెనిన్ నగర్ కు చెందిన పొట్టూరి కళ్యాణ్ అను అతను ఫిర్యాదు భార్యకు మాయమాటలు చెప్పి లొంగ తీసుకొని ది.01/02/2025 వ తేదీన ఫిర్యాది భార్యను మరియు వారి చిన్న బాబును తీసుకువెళ్లినట్లు, వెళుతూ వెళుతూ ఫిర్యాదు బైక్ మరియు బైక్ లో ఉన్న పుస్తకాలు, ఇంట్లో నుండి సుమారు 90,000/- డబ్బులు, 5 శవర్ల బంగారం తీసుకుని వెళ్ళినందుకుగాను తనకు తగిన న్యాయం చేయవలసిందిగా వచ్చి శ్రీ ఎస్పీ కి అర్జీ ఇవ్వడం జరిగింది.

గురజాల మండలం పల్లెగుంత గ్రామానికి చెందిన పేరుపోగు సాగర్ మరియు బండారుపల్లి వెంకటేశ్వర్లు గత ఐదు సంవత్సరాల నుండి పొలంలో కూలీలను మరియు సరుకులను తోలే విషయం లో అతని ఎరువుల కొట్టులో ఎరువులు అప్పుగా తీసుకొని ఇవ్వడం ద్వారా పరిచయం ఏర్పడినట్లు, అయితే కూలీల డబ్బులు లెక్క విషయంలో ఫిర్యాదుకి మరియు బండారుపల్లి వెంకటేశ్వర్లు తగాదాలు రావడం వలన సదరు బండారుపల్లి వెంకటేశ్వర్లు కోపంతో కక్ష పెంచుకొని నోటికి వచ్చినట్లు బూతులు తిట్టి, కులం పేరుతో దూషించి కొట్టగా తల మీద మరియు ఎడమ కంటి పైన రక్త గాయాలు అయినట్లు అంతట కటికల రాజు పేరుపోగు ఏసుదాసు అడ్డు వచ్చి బతిమిలాడి అక్కడి నుండి ఫిర్యాదును పంపగా గురజాల ప్రభుత్వ ఆసుపత్రి నందు చికిత్స చేయించుకున్నట్లు కావున సదరు బండారుపల్లి వెంకటేశ్వర్లు ను పిలిపించి ఫిర్యాదుకి ప్రాణ రక్షణ



కల్పించవలసిందిగా వచ్చి శ్రీ ఎస్పీ కి అర్జీ ఇవ్వటం జరిగింది. సత్తెనపల్లి మండలం వడ్డేపల్లి కు చెందిన కడియాల నీలిమ దేవి 2018 వ సంవత్సరంలో కడియాల హరికృష్ణ అను అతనితో వివాహం అయినట్లు, వివాహం జరిగిన ఆరు నెలల నుండి ఫిర్యాదు భర్త మద్యం తాగి ఇంటికి రాకుండా ఉంటున్నట్లు, 2008వ సంవత్సరంలో ఫిర్యాదు తండ్రి చనిపోగా ఆమె తల్లి రెండవ వివాహం చేసుకున్నట్లు, ఆ సమయంలో తన తండ్రి ఫిర్యాదు పేరు మీద కొంత డబ్బులు ఫిక్స్ డిపాజిట్ చేయగా ఫిర్యాదు అత్త మరియు అల్లుడు అయిన తన్నీరు శ్రీనివాస రావు, తన్నీరు రమ్య, నందిగం పృథ్వీ, నందిగం అనిత అనువారు హింసించి ఆ డబ్బులు తీసుకొని ఇంకా అదనపు కట్నం కావాలని ఇబ్బందులు పెడుతున్నట్లు, తన భర్త లేని సమయంలో ఫిర్యాదు అత్త కొట్టడంతో గర్భాన్ని కోల్పోయినట్లు కావున సదరు వారిపై చట్టపరంగా చర్యలు తీసుకొనవలసిందిగా శ్రీ ఎస్పీ ని కలిసి అర్జీ ఇవ్వడం జరిగింది. సత్తెనపల్లి నాగన్నకుంట కు చెందిన రంగిశెట్టి మల్లేశ్వరి అను ఆమె తన మనవడు అయిన ప్రవీణ్ కుమార్ అను అతనికి ఆరోగ్యం సరిగా లేనందువలన చికిత్స నిమిత్తం సత్తెనపల్లి పట్టణానికి చెందిన షేక్ బాజీవలి అను అతని వద్ద ఇంటి స్థలం కాగితాలు పెట్టి నాలుగు లక్షల రూపాయలు అప్పుగా తీసుకున్నట్లు, గత మూడు సంవత్సరాల నుండి ఏ నెలకు ఆ నెల వడ్డీ కడుతున్నట్లు, అయినను కూడా బాజీవలి భార్య అయిన షేక్ రోజా ఇంటి వద్దకు వచ్చి ఇల్లు ఖాళీ చేయమని లేకపోతే రౌడీలను పెట్టి కొట్టిస్తాను అని బెదిరిస్తుంది. వారి డబ్బులు వారికి ఇస్తాము అన్నా కూడా డబ్బులు తీసుకోకుండా ఇల్లు ఖాళీ చేయమని ఫోన్లు చేసి ఇబ్బంది పెడుతున్నట్లు ఫిర్యాది శ్రీ ఎస్పీ ని కలిసి ఫిర్యాదు చేయడం జరిగింది. మాచర్ల మండలం బెల్లంకొండ వారి పాలెం కు చెందిన పత్తిపాటి చాముండేశ్వరి తండ్రి అయిన పత్తిపాటి చెన్నయ్య ఐదు సంవత్సరాల క్రితం ఫిర్యాది అక్కకు వివాహం చేసినట్లు, ఇప్పుడు ఫిర్యాది తండ్రి వేరే వారితో అక్రమ సంబంధం పెట్టుకొని తనకు పెళ్లి సంబంధాలు వస్తున్నా పెళ్లి చేయకుండా నువ్వు నాకు పుట్టలేదు నేను నీకు పెళ్లి చేయను అని మానసికంగా హింసిస్తున్నట్లు దానికి గాను ఫిర్యాదు శ్రీ ఎస్పీ ని కలిసి తనకు తగిన న్యాయం చేయవలసిందిగా అర్జీ ఇవ్వడం జరిగింది.ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమానికి వచ్చిన వారి ఫిర్యాదులను రాసి పెట్టడంలో పోలీస్ సిబ్బంది సహాయ సహకారాలు అందించారు. మరియు దూర ప్రాంతాల నుండి వచ్చే వారి కొరకు భోజన సదుపాయాలు ఏర్పాటు చేసినారు.

## బీఆర్ ఎస్ నాయకుల అరెస్టు.. ఏం జరిగింది?



**నాంపల్లి:**తెలంగాణఅసెంబ్లీని ముట్టడించేందుకు ప్రయత్నించిన ప్రధాన ప్రతిపక్షం బీఆర్ ఎస్ నాయకులు, కార్యకర్తలను పోలీసులు అరెస్టు చేశారు. వారిని నాంపల్లి సహా జూబ్లీహిల్స్ పోలీసు స్టేషన్లకు తరలించా రు. ప్రస్తుతం తెలంగాణ అసెంబ్లీ వద్ద తీవ్ర ఉద్రిక్తత కొనసాగుతోంది. దీంతో పోలీసులు భారీ సంఖ్యలో మోహరించారు. ఎక్కడికక్కడ భద్రతను కట్టుదిట్టం చేశారు. సభకు వచ్చేవారిని క్షుణ్ణంగా పరిశీలించి లోని కి పంపిస్తున్నారు.ఏం జరిగింది?రేవంత్ రెడ్డి ప్రభుత్వం తాజాగా నిరసనలపై కొన్ని ప్రాంతాల్లో నిషేధం విధిస్తూ.. జీవో విడుదల చేసింది. దీని ప్రకారం ప్రఖ్యాల ఉస్మానియా యూనివర్సిటీలో విద్యార్థుల నిరసనలు, ధర్నాలపై నిషేధం విధిస్తూ.. కీలక నిర్ణయం తీసుకుంది. అయితే.. పోరాటాలకు, తెలంగాణ ఉద్యమానికి పురుటి గడ్డ అయిన ఉస్మాని యా యూనివర్సిటీపై రేవంత్ రెడ్డి ప్రభుత్వం ఉక్కుపాదం మోపుతోందని ఆరోపిస్తూ.. బీఆర్ ఎస్ నాయకు లు నిరసనలకు పిలుపునిచ్చారు.ప్రభుత్వ నిర్ణయాన్ని వ్యతిరేకిస్తూ.. అసెంబ్లీకి ముట్టడి చేపట్టారు. తాజాగా జరుగుతున్న బడ్జెట్ సమావేశా ల సందర్భంగా శాసన సభను ముట్టడించేందుకు విద్యార్థి సంఘాలు, బీఆర్ ఎస్ నాయకులు పెద్ద ఎత్తున సభా ప్రాంగణానికి చేరుకున్నారు. అయితే.. ఈ విషయాన్ని ముందుగానే అంచనా వేసిన పోలీసులు అసెంబ్లీ చుట్టపక్కల అప్రమత్తయ్యారు. నిరసనకు వచ్చిన విద్యార్థి సంఘాల నాయకులు, బీఆర్ ఎస్ నేతలను అరెస్టు చేశారు. పలు పోలీసు స్టేషన్లకు వారిని తరలించారు.

## అక్బరుద్దీన్ అలిగిన వేళ.. ఏం జరిగింది?



**హైదరాబాద్** :తెలంగాణ అసెంబ్లీలో ఎంఐఎం సభ్యుడు అక్బరుద్దీన్ ఒవైసీ హల్చల్ చేశారు. శాసన సభను గాంధీ భవన్ గా మార్చేశారని నిప్పులు చెరిగారు. ప్రతిపక్ష సభ్యులకు అసలు మాట్లాడే అవకాశం లేనప్పుడు.. సభకు రావడం వృథా అని తేల్చి చెప్పారు. తనకు మాట్లాడే అవకాశం ఇవ్వాలని పదే పదే కొరినా.. స్పీకర్ సహా మంత్రులు ఎవరూ పట్టించుకోవడం లేదని పేర్కొ న్నారు. రాష్ట్రంలో అనేక సమస్యలు ఉన్నాయని వాటిని వదిలేసి పేర్ల మార్పు కోసం పరితపిస్తున్నారని విమర్శలు గుప్పించారు.సభా వ్యవహారాలను చూస్తే.. కాంగ్రెస్ పార్టీ.. దీనిని మరో గాంధీ భవన్‌గా మార్చేసినట్టు స్పష్టంగా తెలుస్తోందని దుయ్యబట్టారు. సభలో ప్రజాస్వామ్యాన్ని ఖూనీ చేస్తున్నారని తీవ్ర విమర్శలు చేశారు. సభను నడుపుతున్న తీరును ఎంఐఎంపార్టీ గర్హిస్తోందని.. దీనికి నిరసనగా వాకౌట్ చేస్తున్నట్టు ప్రకటించారు. అనంతరం.. ఎంఐఎం సభ్యులు సభ నుంచి బయటకు వచ్చారు. ఇది గాంధీ భవన్ కాదు.. తెలంగాణ శాసన సభ అని.. 117 మంది సభ్యుల హక్కులను రక్షించాల్సిన బాధ్యత సభా పతిపై ఉందని వ్యాఖ్యానించారు.శాసన సభలో విపక్ష సబ్యులకు మాట్లాడేందుకు అవకాశం ఇవ్వకుండా.. కేవలం అధికార పార్టీ భజన చేసుకునేందుకు సమయాన్ని వినియోగించుకుంటోందని అక్బరుద్దీన్ అన్నారు. అంతేకాదు.. ఇలా అయితే.. ప్రజలకు ఎలాంటి సందేశం ఇస్తున్నారో చెప్పాలని వ్యాఖ్యానించారు. తొలుత మంత్రి దామోదర రాజనరసింహ మాట్లాడుతున్న సమయంలో అక్బరుద్దీన్ తనకు మైకు ఇవ్వాలని కోరారు. దీనికి సభాపతి ప్రసాదరావు ఒప్పుకోలేదు. ఈ నేపథ్యంలోనే అక్బరుద్దీన్.. ఆగ్రహం వ్యక్తం చేస్తూ.. బయటకు వెళ్లిపోయారు.

## రేషన్ కార్డు దరఖాస్తుల పరిశీలనకు యాప్ అవి ఉంటేనే కొత్త కార్డు జారీ..!

**హైదరాబాద్** :రాష్ట్రంలో కొత్త రేషన్ కార్డుల జారీ ప్రక్రియకు రాష్ట్ర ప్రభుత్వం సమాయత్తమవుతోంది. అర్హులైనవారికి రేషన్ కార్డులను మంజూరు చేయాలని కసరత్తులు చేస్తోంది. రాష్ట్రంలో ప్రస్తుతం 90 లక్షల కుటుంబాలకు రేషన్ కార్డులున్నాయి. కొత్తగా దరఖాస్తు చేసుకున్నవారు లక్షల సంఖ్యలో ఉన్నారు. వారిలోనూ అర్హులైన వారికి రేషన్‌కార్డులు మంజూరు చేయాలి.ఆయా జిల్లాల పరిశీలన ప్రక్రియ కూడా పూర్తయినట్లు సమాచారం. ఎన్నికల కోడ్ లేని జిల్లాల్లో మార్చి 1 నుంచి మిగతా జిల్లాల్లో మార్చి 8 తర్వాత కొత్త రేషన్‌కార్డులు ఇవ్వాలని రేవంత్ సర్కార్ ఇప్పటికే నిర్ణయించింది. స్మార్ట్ కార్డు రూపంలో రేషన్‌కార్డులు ఇవ్వనున్న నేపథ్యంలో జారీ ప్రక్రియ ఆలస్యం కానున్నట్లు తెలిసింది. కొత్త వారితో పాటు ఇప్పటికే రేషన్



కార్డు ఉన్నవారికి సైతం స్మార్ట్ రేషన్‌కార్డులు జారీ చేయనున్నట్లు సమాచారం. ఈ మేరకు పౌరసరఫరాల శాఖ టెండర్లు పిలిచింది. ఆర్ఐ నుంచి తహసీల్దార్‌కు..మొబైల్ యా ప్‌లో దరఖాస్తుల విచారణ అనంతరం ఆర్ఐ నుంచి తహసీల్దార్‌కు, అక్కడి నుంచి డీఎస్వో లాగిన్‌కు రేషన్ కార్డు దరఖా స్తు దారుల వివరాలు వెళ్తాయి. మున్సి పాలి టీల్లో వార్డు ఆఫీసర్ లాగిన్ నుంచి మున్సి పల్ కమిషనర్‌కు, అక్కడి నుంచి డీఎస్వో లాగిన్‌కు వస్తాయి. వీటన్నింటినీ డీఎస్వో పౌర సరఫరాల శాఖ కమిషనర్ లాగిన్‌కు ఆన్‌లైన్‌లో సమర్పిస్తారు. కార్డుల మంజూరు వివరాలు పౌర సరఫరాల శాఖ కమిషనర్ స్థాయిలో వెల్లడి కానున్నాయి.రేషన్ కార్డుల కోసం చేసిన దరఖాస్తులను క్షేత్రస్థాయిలో పరిశీలించాలని గతంలోనే ప్రభుత్వం నిర్ణయించింది. ఇందుకు ప్రత్యేక మొబైల్ యాప్‌ను సైతం రూపొందించారు. దరఖాస్తులను పరిశీలించిన అనంతరం వివరాలను ఆన్‌లైన్‌లో వీలైనంత త్వరగా అప్‌డేట్ చేయనున్నారు.ప్రజా పాలన గ్రామ సభల్లో ఫిబ్రవరి 18 నాటికి రాష్ట్రవ్యాప్తంగా కొన్ని లక్షల సంఖ్యలో దరఖాస్తులు అందాయి. ఈ వివరాలన్నింటినీ ఆన్‌లైన్‌లో నమోదు చేశారు. ఆయా దరఖాస్తుల పరిశీలన బాధ్యతను మున్సిపాలిటీల్లో వార్డు అధికారులకు అప్పగించనున్నారు. మండలాల్లో అయితే రెవెన్యూ ఇన్‌స్పెక్టర్లు (ఆర్ఐ) చేయనున్నారు. ఎంపిక చేసిన ఆర్ఐలు, వార్డు అధికారులు తమ మొబైల్ ఫోన్‌లో ప్రభుత్వం రూపొందించిన యాప్‌ను డౌన్‌లోడ్ చేసుకోవాల్సి ఉంటుంది. ఇళ్లకు వెళ్లి విచారణవారికి లాగిన్ ఐడీ, పాస్‌వర్డ్‌లను సంబంధిత అధికారులు కేటాయిం చనున్నారు. దరఖాస్తులు యాప్‌లో లభ్యమవుతాయి. వాటి ఆధారంగా దరఖాస్తుదారుల ఇళ్లకు వెళ్లి విచారణ చేయనున్నారు. ఇందుకు కచ్చితమైన మార్గదర్శకాలను విడుదల చేయనున్నట్లు తెలుస్తోంది. రేషన్ కార్డుల కోసం దరఖాస్తులు ఊహించిన అధికారులు చెప్పారు.

# ఐఏఎస్ పోస్టింగుల్లో వ్యత్యాసం.. ప్రభుత్వంపై ప్రమోటీ ఐఏఎస్ అధికారుల అసంతృప్తి?

**అమరావతి** :ఏపీలో ఐఏఎస్ అధికారుల పోస్టింగుల్లో వివక్ష, వ్యత్యాసం చోటుచేసుకుంటుందా? డైరెక్ట్ ఐఏఎస్ లకు ఒక విధంగా ప్రమోటీ ఐఏఎస్ లకు మరోరకమైన పోస్టింగులు ఇస్తున్నారా? ప్రభుత్వానికి అత్యంత సన్నిహితంగా చెప్పే ఓ పత్రిక ప్రచురించిన కథనం ప్రకారం రాష్ట్రంలో ఆర్ఆర్ ఐఏఎస్ లు, కంఫర్డ్ ఐఏఎస్ అధికారుల మధ్య వ్యత్యాసం చూపుతున్నారని పేర్కొంది. తమకు అన్యాయం జరుగుతోందని కంఫర్డ్ ఐఏఎస్ అధికారులు అసంతృప్తి చెందడమే కాకుండా, ఈ విషయాన్ని ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు దృష్టికి తీసుకువెళ్లడానికి సిద్ధమవుతున్నట్లు ప్రచారం జరుగుతోంది.రాష్ట్ర పాలన యంత్రాంగంలో కీలకమైన ఐఏఎస్ అధికారులు రెండు రకాలుగా నియమితులు అవుతారు. మొత్తం ఐఏఎస్ ల్లో 70 శాతం మంది యూపీఎస్సీ రిక్రూట్ మెంట్ ద్వారా ఎంపికై ఐఏఎస్ శిక్షణ పొంది రాష్ట్ర క్యాడర్ కు వస్తారు. మిగిలిన 30 శాతం మంది అధికారులు రాష్ట్రంలో పనిచేసే సీనియర్ గ్రూప్-1 అధికారులు. వీరు ఆర్డీవో, డీఆర్వో, డిప్యూటీ కలెక్టర్, డ్వామా పీడీ ఇలా జిల్లా క్యాడర్ అధికారులుగా పనిచేసి ప్రతిభతో గుర్తింపు తెచ్చుకుని ప్రమోషన్ ద్వారా ఐఏఎస్ కు ఎంపిక అవుతారు. పనితీరు, సమర్థతలో ఎవరి ఎవరూ తీసిపోరు. కానీ, రాష్ట్రంలో ప్రమోటీ ఐఏఎస్ ల విషయంలో అన్యాయం జరుగుతోందని టాక్ వినిపిస్తోందని అంటున్నారు.ముఖ్యమంత్రి కార్యాలయంతో సహా కీలక కార్యాలయాలు అన్నీ డైరెక్ట్ ఐఏఎస్ లతో నిండిపోయినట్లు చెబుతున్నారు. గతంలో చంద్రబాబు ముఖ్యమంత్రిగా ఉన్నప్పుడు కూడా ఇలాంటి పరిస్థితి లేదని, కానీ, ఇప్పుడు




సీఎంవోలో మొత్తం అందరూ ఆర్ఆర్ ఐఏఎస్ లే ఉన్నారని అంటున్నారు. దీంతో ప్రమోటీ ఐఏఎస్ ల పోస్టింగ్ విషయంలో వివక్ష కనిపిస్తోందని వారు ఆవేదన వ్యక్తం చేస్తున్నారని అంటున్నారు. తమ ఆవేదనను ముఖ్యమంత్రి చంద్రబాబు లేదా ఆయన కార్యాలయంలో తెలియజేయానికి ఒకరిద్దరు సిద్ధమైనా వారికి అపాయింట్మెంట్ కూడా ఇవ్వలేదని ఓ పత్రిక ప్రచురించిన కథనం చర్చనీయాంశమైంది.చంద్రబాబు 4.0 ప్రభుత్వంలో ఆర్ఆర్ ఐఏఎస్ ల హవా కొనసాగుతోందని, దీనివల్ల ప్రమోటీ ఐఏఎస్ లు పనిలేని శాఖలకు డైరెక్టర్లగా, పెద్దగా గుర్తింపులేని కార్పొరేషన్లకు కమిషనర్లగా పనిచేయాల్సివస్తోందని అంటున్నారు. రాష్ట్రంలో మొత్తం 400 మంది ఐఏఎస్ లు ఉండగా, కూటమి ప్రభుత్వం వచ్చేవరకు అందరికి ఒకే విధమైన ప్రాధాన్యం దక్కేదని అంటున్నారు. తమ క్యాడర్ లో ఎవరికీ సీఎంవోలో పనిచేసే అవకాశం లేకపోవడంపై ప్రమోటీ ఐఏఎస్ లు ఆవేదన వ్యక్తం చేస్తున్నారని చెబుతున్నారు. అదేవిధంగా 26 జిల్లాలు ఉండగా, 17 జిల్లాలకు డైరెక్ట్ ఐఏఎస్ లు కలెక్టర్లుగా వ్యవహరిస్తున్నారు. కేవలం 9 జిల్లాలకు మాత్రమే ప్రమోటీ ఐఏఎస్ లను కలెక్టర్లుగా నియమించినట్లు చెబుతున్నారు. జేసీ పోస్టుల్లో సైతం 21 చోట్ల డైరెక్ట్ ఐఏఎస్లు ఉండగా, కేవలం ఐదు చోట్ల మాత్రమే ప్రమోటీలు ఉన్నారంటున్నారు.గతంలో ఎప్పుడూ లేనట్లు ప్రస్తుతం తమను పక్కన పెట్టడంపై ప్రమోటీ ఐఏఎస్ లు తీవ్ర ఆవేదన వ్యక్తం చేస్తున్నారని అంటున్నారు. ఈ సమస్యను ముఖ్యమంత్రి చంద్రబాబు దృష్టికి తీసుకువెళ్లేందుకు ఎన్ని ప్రయత్నాలు చేస్తున్నా, ఉపయో గపడటంలేదని వారి అంతర్గత చర్చల్లో వాపోతున్నట్లు ప్రచారం జరుగుతోంది. రాష్ట్ర ప్రభుత్వంలో విభాగాధిపతులుగా ఉండే పోస్టుల్లో 90 శాతం డైరెక్ట్ ఐఏఎస్ లు ఉన్నారని, అదేవిధంగా పురపాలక శాఖలో కేవలం రెండు పోస్టుల్లో మాత్రమే ప్రమోటీలకు అవకాశమిచ్చారని చెబుతున్నారు. ఇటీవల జరిగిన బదిలీల్లో కీలకమైన స్థానంలో పనిచేస్తున్న ప్రమోటీ ఐఏఎస్ ను తప్పించడం కూడా వివాదమైందని అంటున్నారు.

ఈ విషయమై ఆ అధికారి సీఎంవోలో ఓ సీనియర్ అధికారితో వాగ్వాదానికి దిగినట్లు ప్రచారం జరుగుతోంది. రిటైర్మెంటుకు దగ్గరలో ఉన్న తమ లాంటి అధికారులను ఎలా మారుస్తారని ఆ అధికారి ప్రశ్ని ంచినట్లు చెబుతున్నారు. తమకు జరుగుతున్న అన్యాయంపై ముఖ్యమంత్రిని కలిసి తెలియజేయాలని ప్రమోటీ ఐఏఎస్ అధి ,కారులు నిర్ణయించుకున్నారని అంటున్నారు. దీనిపై రాష్ట్ర ఇం టెలిజెన్స్ వర్గాలు సైతం ఆరా తీస్తున్నాయని ప్రచారం జరుగుతోంది.

# చించినాడ పూతరేకులు ఎందుకు తెమ్మన్నారు? వలంటీర్లపై మండలిలో చర్చ




**అమరావతి** :ఏపీలో వలంటీర్ల వ్యవస్థపై శాసన మండలిలో ఆసక్తికర చర్చ జరిగింది. వలంటీర్ వ్యవస్థను కొనసాగించాలని విపక్షం డిమాండ్ చేయగా, ప్రభుత్వం తోసిపుచ్చింది. శాసనమండలి ప్రశ్నోత్తరాల సందర్భంగా వలంటీర్లపై చర్చ జరిగింది. వైసీపీ ఎమ్మెల్సీలు రామసుబ్బారెడ్డి, రమేశ్ యాదవ్, వరుదు కళ్యాణి వలంటీర్లపై ప్రశ్నించారు. దీనిపై మంత్రి డోలా వీరాంజనేయస్వామి సమాధానమిస్తూ పాము తన గుడ్లను తనే తినేసినట్లు వైసీపీ కార్యకర్తలను వలంటీర్లుగా నియమించిన గత ప్రభుత్వం వారికి ద్రోహం చేసిందని ఆరోపించారు. 2023 ఆగస్టు నుంచి వలంటీర్ వ్యవస్థను కొనసాగించలేనందున తాము ఏమీ చేయలేమని తేల్చిచెప్పారు.కూటమి ప్రభుత్వం ఎన్నికల హామీ ప్రకారం వలంటీర్లకు రూ.10 వేల వేతనం చెల్లించి విధుల్లో కొనసాగించాలని వైసీపీ ఎమ్మెల్సీలు రామసుబ్బారెడ్డి, రమేశ్ యాదవ్, వరుదు కళ్యాణి ప్రశ్నించారు. రెండు లక్షల 60 వేల మంది జీవితాలను దృష్టిలో పెట్టుకుని నిర్ణయం తీసుకోవాలని కోరారు. పలు జీవీలను ఉటంకిస్తూ వలంటీర్ వ్యవస్థపై ప్రభుత్వం సానుకూల నిర్ణయం తీసుకోవాలని కోరారు. వలంటీర్లు లేరని చెబుతున్న ప్రభుత్వం... తన ఎన్నికల మేనిఫెస్టోలో ఎలా చేర్చిందని ఎమ్మెల్సీ వరుదు కల్యాణి ప్రశ్నించారు. అదేవిధంగా రూ.10 వేల వేతనం పెంచుతామని చెబుతూ వలంటీర్లు స్వీట్లు, చించినాడ పూతరేకులు తెమ్మన్నారని గుర్తు చేశారు.అయితే వైసీపీ సభ్యులు లేవనెత్తిన అంశాలను మంత్రి డోల వీరాంజనేయస్వామి తోసిపుచ్చారు. విధుల్లో లేని వలంటీర్లను కొనసాగించలేమని చెప్పారు. 2023 నుంచి వలంటీర్లు లేకుండానే ఫేక్ రాజీనామాలు చేయించారని ఆరోపించారు. వైసీపీ కార్యకర్తలే వలంటీర్లుగా ఉన్నారని గతంలో మంత్రులు ప్రకటనలు చేశారని, తమ కార్యకర్తలను వైసీపీ ప్రభుత్వమే మోసం చేసిందని విమర్శించారు. వలంటీర్లపై ప్రేమ ఉంటే గత ప్రభుత్వం ఎందుకు కొనసాగించలేదని మంత్రి ఎదురు ప్రశ్నించారు. వైసీపీ మళ్లీ అధికారంలోకి వస్తేనే వలంటీర్లను కొనసాగిస్తామని చెబుతూ 2023లో రెన్యువల్ చేయలేదని మంత్రి స్పష్టం చేశారు. వలంటీర్లను భయపెట్టి ఎన్నికల్లో వాడుకోవాలని చూశారన్నారు. అయితే వైసీపీ ఆరోపించినట్లు విజయవాడ వరదల్లో తాము వలంటీర్ల సేవలను వాడుకోలేదని, గ్రామ, వార్డు సచివాలయ పరిధిలో స్వచ్ఛందంగా పనిచేసివారి సేవలే వినియోగించుకోమన్నారు.

తమ ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక రెన్యువల్ చేద్దామని భావించామని, కానీ వారు విధుల్లో లేనందున కొనసాగించ లేకపోయామన్నారు. తాము కాంట్రాక్టు పద్ధతిలో పనిచేసిన వారిని రెన్యువల్ చేసి జీతాలు చెల్లించామని, గత ప్రభుత్వంలో విధుల్లో లేని వారికి జీతాలు ఎలా చెల్లించారని మంత్రి నిలదీశారు. అయితే మంత్రి సమాధానం తర్వాత మరో వైసీపీ సభ్యుడు తోట త్రిమూర్తులు మాట్లాడుతూ మంత్రి వ్యాఖ్యలను ఖండించారు. వలంటీర్లు విధుల్లో లేరని చెబుతున్నారని, కానీ, డిజాస్టర్ మేనేజ్మెంట్ నుంచి వలంటీర్లకు ఆదేశాలు ఎలా ఇచ్చారన్నారు. ప్రభుత్వం పెద్ద మనసు చేసుకుని 2.60 లక్షల మంది యువతను దృష్టిలో పెట్టుకుని తగిన నిర్ణయం తీసుకోవాలని కోరారు. అయితే ప్రభుత్వం మాత్రం వలంటీర్లను కొనసాగించేది లేదని తేల్చిచెప్పింది.

# గ్రేట్ వర్క్ లోకేశ్.. మూడు రోజుల్లోనే భవన నిర్మాణం!

**కడప** :మంత్రి నారా లోకేశ్ యమా స్పీడుగా పనిచేస్తున్నారు. ఆయనతో పోటీపడలేక మిగతా మంత్రులు, నేతలు వెనకబడిపోతున్నామని అంటున్నారు. ఇక మంత్రి లోకేశ్ కన్నా ఒక్కరోజైనా ముందుగా అసెంబ్లీకి రావాలని అనుకుంటున్నా, తాను విఫలమవుతున్నానని తాజాగా డిప్యూటీ స్పీకర్ రఘురామరాజు కూడా చేతులెత్తేశారు. తన విధి నిర్వహణలో ఇంత స్పీడుగా పనిచేస్తున్న మంత్రి లోకేశ్ ప్రజలకు ఇచ్చిన మాటను అమలుచేయడంలోనూ అంతే వేగంగా కదులు తున్నారు. ఆయన జోరు చూసి అంతా అవాక్కవుతున్నారు. లోకేశ్ పనితీరును కొనియాడుతున్నారు.మంత్రిగా ప్రజా సమ స్యలపై స్పందించడమే కాకుండా, ఆపదలో ఉన్నవారికి ఆపన్న హస్తం అందించేలా లోకేశ్ అడుగులు వేస్తున్నారు. తాజాగా కడప జిల్లాలోని బద్వేలు నియోజకవర్గంలో కాశినాయన క్షేత్రంలో కూల్చిన భవనాలను యుద్ధప్రాతిపదికన పునఃనిర్మించి శభాష్ అనిపించుకున్నారు. ఓ భవనం నిర్మించాలంటే కనీసం మూడు నెలల సమయం అవసరం, కానీ కాశీనాయన క్షేత్రంలో



కూల్చిన భవనాలను ఆధునిక సాంకేతికత ఉపయోగించి కేవలం మూడంటే మూడు రోజుల్లోనూ పూర్తి చేశారు. రోజూ వేల మందికి ఉచితంగా అన్నదానం చేసే కాశినాయన ఆశ్రమం టైగర్ రిజర్వు అటవీ ప్రాంతం పరిధిలో ఉంది. దీంతో సాంకేతిక కారణాలతో అటవీ అధికారులు కాశీనాయన క్షేత్రంలోని భవనాలను కూల్చివేశారు.భక్తుల విశ్వాసాలతో ముడిపడిన ఈ వ్యవహారంతో ప్రభుత్వానికి చెడ్డ పేరు వస్తుందని భావించిన మంత్రి లోకేశ్ ఆగమేఘాలపై స్పందించారు. జరిగిన పొరపాటును సరిచేసుకుంటామని, కూల్చిన భవనాల స్థానంలో కొత్తవి తన సొంత ఖర్చుతో నిర్మిస్తానని గత బుధవారం హామీ ఇచ్చారు. మంత్రి లోకేశ్ ఈ ప్రకటన చేసిన వెంటనే ఆయన టీం రంగంలోకి దిగిపోయింది. గురువారం ఉదయానికే నిర్మాణాలను ప్రారంభించారు. ఆధునిక సాంకేతికతను వాడి వాయువేగంతో భవనాలను సర్వాంగ సుందరంగా నిర్మించారు. సోమవారం నుంచి సకల ఏర్పాట్లు కల్పించి ఆశ్రమ నిర్వహకులకు అప్పగించారు. మాటిచ్చిన 72 గంటల్లోనే పని పూర్తి చేయించడంపై ఆశ్రమ నిర్వాహకులు ఆనందం వ్యక్తం చేస్తున్నారు. భవనాలను నిర్మించడమే కాకుండా కాశీనాయన క్షేత్రానికి బస్సు సౌకర్యం కూడా ఏర్పాటు చేశారు.

## అమిత్ షా లా జగన్ ..! ఇష్టంలేకపోయినా బాబు పవన్ స్పీచ్ వీక్-నారాయణ సెటైర్లు..!

**అమరావతి** :ఏపీ సీఎం చంద్రబాబు, డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్, విపక్ష వైసీపీ అధినేత వైఎస్ జగన్ పై సీపీఐ నారాయణ మరోసారి సెటైర్లు వేశారు. ప్రధాని మోడీ, హెూంమంత్రి అమిత్ షాను వీళ్లతో లింక్ చేస్తూ మరీ పంచ్ లు వేశారు. రాష్ట్రంలో ఈ ముగ్గురి తాజా పరిస్థితిపై నారాయణ చేసిన వ్యాఖ్యలు చర్చనీయాంశమవుతున్నాయి.మోడీ, ట్రంప్ లు ఎంత దుర్మార్గులో అందరికీ తెలుసని నారాయణ తెలిపారు. అందుకే వారిద్దరూ మిత్రులు అని ప్రకటించుకున్నారన్నారు. చట్టంలో ఉన్న లొసుగులను ఆసరాగా చేసుకుని మోడీ క్లీన్ చిట్ సంపాదించారని ఆరోపించారు. గుజరాత్ లో మైనారిటీలను ఊచకోత కోయలేదా, గోద్రా అల్లర్లు జరగలేదా అని ప్రశ్నించారు. కోర్టు తీర్పు ఇస్తే... చెడు మంచి అవుతుందా అని ప్రశ్నించారు. ప్రజలు భయపడి ఓట్లు వేసే పరిస్థితి కి మోడీ తెచ్చారన్నారు. హత్య కేసులో పాత్ర ఉన్నట్లు అమిత్ షా పై నిర్ధారణ అయ్యింది కదా అని అడిగారు. ఆ తర్వాత 12 మందిని చంపితే గానీ అమిత్ షా నిర్దోషి గా బయట పడలేదన్నారు. సమాజంలో మాత్రం అమిత్ షా దోషిగా నే మిగిలారన్నారు.ఇప్పుడు వైసీపీ అధినేత జగన్మోహన్ రెడ్డి కూడా ఇదే పంథాను కొనసాగిస్తున్నారని నారాయణ ఆరోపించారు. సాక్షుల్ని చంపడంలో మోడీ, అమిత్ అడుగు జాడల్లో జగన్ నడుస్తున్నారన్నారు. అన్ని వర్గాలకు సమాన న్యాయం చేయాలని అంబేద్కర్ రాజ్యాంగం లో చెప్పారని, ఇప్పుడు మెజారిటీ వర్గాలు చెప్పిందే న్యాయం అన్న విధంగా మోడి తీరు ఉందన్నారు. హిందీ వివాదంపై



స్పందిస్తూ.. అందరిపైనా ఒక్క హిందీ రుద్దాలంటే కరెక్ట్ కాదని, దీనిని వ్యతిరేకిస్తున్నామని తెలిపారు.డీ లిమిటేషన్ జరిగితే భారీగా సీట్లు పెరగవని సీపీఐ నారాయణ తెలిపారు. కుటుంబ నియంత్రణ పాటిస్తే తక్కువ సీట్లు, పాటించకుంటే ఎక్కువ సీట్లు వస్తాయని అంటున్నారని, చంద్రబాబు ఇప్పుడు ముగ్గురు, ఆపైన కనండి అంటున్నారని నారాయణ గుర్తుచేశారు. స్త్రీలు యంత్రాలు కాదని, ఇది అసంబద్ధమైన విధానమని విమర్శించారు. చంద్రబాబు మోడీ మీద కొట్లాడలేదని, వ్యతిరేకించలేదని, ఇష్టం ఉన్నా లేకున్నా మోడి తోనే చంద్రబాబు కలిసి నడవాల్సిన పరిస్థితి ఉందన్నారు. అయితే దేశంలో సౌత్, నార్త్ అనే బేధాలతో విడిపోయే ప్రమాదం ఉందన్నారు.పవన్ కళ్యాణ్ లో చాలా నారాయణ తెలిపారు.

# అధికారులను వాడేస్తున్న తమ్ముళ్లు.. బాబు మేల్కోవాలి.. !



**చిత్తూరు జిల్లా :**టీడీపీ నాయకులు హద్దుల్లో ఉండాలని.. అక్రమాలు, అవినీతి జోలికి పోకుండా.. ప్రజలకు సేవ చేయాలని సీఎం చంద్రబాబు పదే పదే చెబుతున్నా.. నాయకుల్లోను, ఎమ్మెల్యేల్లోనూ ఎక్కడా మార్పు రావడం లేదు. మార్పు కనిపించడమూ లేదు. పైగా ఇప్పుడు సరికొత్త పుంతల్లో అవినీతికి పాల్పడుతున్నారు. దీంతో రాష్ట్రంలో జరుగుతున్న అవినీతి వ్యవహారం.. కేంద్రం వరకు పాకింది. కేంద్రం నుంచి రాష్ట్రానికి సమాచా రం అందే వరకు కూడా సదరు నేతలు చేస్తున్న వ్యవహారాలు బయటకు రాకపోవడం గమనార్హం.ఏం జరిగింది?ఉమ్మడి చిత్తూరు జిల్లాలోని రెండు కీలక నియోజకవర్గాల్లో టీడీపీ ఎమ్మెల్యేలు పూర్తిస్థాయిలో లంచావతా రులుగా మారిపోయారన్న చర్చ ఉంది. ఈ ఇద్దరు నాయకులకు గతంలోనే చంద్రబాబు క్లాస్ ఇచ్చారు. ఇది తగదు.. ప్రజలకు సేవ చేయండి! అని హెచ్చరించారు. ఈ విషయంలో తేడా వస్తే.. పరిణామాలు తీవ్రంగా ఉంటాయని కూడా హెచ్చరించారు. దీంతో నాయకులు అలెర్ట్ అయ్యారు. అయితే.. వారు చేస్తున్న అక్రమాలను మాత్రం ఆపలేదు.వారి అవినీతి, అక్రమాలను అధికారుల చేత చేయిస్తూ.. తాము జేబులు నింపుకొంటున్నారు. అధికారుల ను లైన్‌లో పెట్టి.. భవన యజమానులు, లారీ ఓనర్లను భయ భ్రాంతులకు గురి చేసి.. లంచాలు గుంజు కుంటున్న వ్యవహారం తాజాగా తెరమీదికి వచ్చింది. ఇది కూడా .. కేంద్ర నిఘా సంస్థల నుంచి రాష్ట్రానికి సమాచారం రావడంతో అధికారులు ఉలిక్కి పడ్డారు. ఓ నాయకుడు పోలీసులను వినియోగించి.. లారీ యజమానులను బెదిరించడంతోపాటు.. వారి నుంచి సొమ్ములు గుంజు తున్నారు.అయితే.. అందరూ ఒకే విధంగా ఉండరు కదా.. ఓ యజమాని సోదరుడు ఢిల్లీలోని కేంద్ర ప్రభుత్వ సంస్థలో ఉద్యో గం చేస్తున్నారు. దీంతో సదరు యజమాని సోదరుడుకి..ఇక్కడ జరుగుతున్న అవినీతిపై ఉప్పించారు. ఆధారా లను కూడా పంపించారు. దీంతో ఆయన కేంద్రపెద్దలకు సమాచారం ఇచ్చారు. దీనిని సీరియస్‌గా తీసుకున్న కేంద్రం నేరుగా చం( దబాబు కార్యాలయానికి ఫ్యాక్స్ పంపించింది. దీంతో విషయం వెలుగు చూసింది. దీనిపై సీఎం చంద్రబాబు ఆగ్రహం వ్యక్తం చేసినట్టు సమాచారం. ఇలా చేసి ప్రభుత్వ పరువును తీస్తున్నారని.. ఆయన వ్యాఖ్యానించారని సమాచారం.

# అసెంబ్లీలో వైసీపీ ప్రశ్నలు.. సమాధానాలు చెప్పని మంత్రులు!



**హైదరాబాద్ :**అసెంబ్లీలో ప్రశ్నలు వేయడం, ప్రభుత్వం నుంచి సమాధానం రాబట్టడం ఎమ్మెల్యేల హక్కు. ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకువెళ్లే ఉద్దేశంతో ఎమ్మెల్యేలు రకరకాల ప్రశ్నలు వేస్తుంటారు. వాటికి మంత్రులు సమాధానం ఇస్తుంటారు. కొన్నింటికి మౌఖికంగా, మరికొన్ని ప్రశ్నలకు రాతపూర్తకంగా సమాధానాలు ఇవ్వడం ఆనవాయితీ. అధికార, ప్రతిపక్ష ఎమ్మెల్యేలు ఎవరైనా ఇలా ప్రశ్నోత్తరాలను వినియోగించుకోవచ్చు. ప్రజలు కూడా తమ ఎమ్మెల్యేలు ఏం అడుగుతున్నారనే ఆసక్తి ప్రదర్శిస్తుంటారు. అయితే ఎమ్మెల్యేలు సభకు వచ్చినా, రాకపోయినా ముందుగా ఇచ్చే ప్రశ్నలకు మంత్రులు సమాధానం చెప్పాల్సివుంటుంది. వ్యక్తిగతంగా వారికి ఆ సమాధానాలను పంపినా, మిగిలిన సభ్యులు కూడా ఇతర సభ్యులు ఏం అడిగారన్నది తెలుసుకో వాల్సివున్నందున సభలో చదవి వినిపిస్తుంటారు.అయితే ప్రతిపక్ష హెూదా ఇస్తే కాని అసెంబ్లీలో అడుగుపెట్టమని భీష్మించుకున్న వైసీపీ ఎమ్మె ల్యేలు కూడా ప్రశ్నలు సంధిస్తుండటమే చర్చనీయాంశమవుతోంది. సభలో అడుగుపెట్టని 11 మంది వైసీపీ ఎమ్మెల్యేల్లో కొందరు అసెంబ్లీలో ప్రశ్నలు సమర్పిస్తున్నారు. వాటికి షెడ్యూల్ ప్రకారం మంత్రులు సమాధానాలిచ్చే సమయంలో ప్రతిపక్ష సభ్యులు లేకపోవడంతో ఆ ప్రశ్నలకు జవాబులు మమ అనిపిస్తున్నారు. సోమవారం కూడా ఓ ఎమ్మెల్యే అడిగిన ప్రశ్నకు సభలో సమాధానం చెప్పేం దుకు మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి లేవగా, డిప్యూటీ స్పీకర్ రఘురామరాజు స్పందిస్తూ సభలో సభ్యులు లేకుండా సమాధానాలు చదవడం ఎందుకని, ఆ ప్రశ్నలకు సమాధానం ఇచ్చేసినట్లు తాము భావిస్తున్నామని రూలింగ్ ఇచ్చారు. అంతేకాకుండా ప్రశ్నించిన సభ్యుడు ఆ తర్వాత తదుపరి ప్రశ్నకు వెళ్లిపోయారు.సభకు హాజరుకాకుండానే వైసీపీ ఎమ్మెల్యేలు ప్రశ్నలు వేయడం చర్చనీయాంశమవుతోంది. ప్రతిపక్ష హెూదా కోసం పట్టుబడుతున్న వైసీపీ ఎమ్మెల్యేలు 11 మంది కేవలం రెండు సార్లు మాత్రమే అసెంబ్లీకి వచ్చారు. ఒకసారి ఎమ్మెల్యేలుగా ప్రమాణ స్వీకారం చేయడానికి రెండోసారి తాజాగా జరుగుతున్న బడ్జెట్ సమావేశాల్లో గవర్నర్ ప్రసంగానికి వైసీపీ ఎమ్మెల్యేలు హాజరయ్యారు. కానీ, సభలో తమ నియోజకవర్గ సమస్యలను ప్రశ్నిస్తున్నారు. సమాధానాలు తెలుసుకోకుండా ఇలా ప్రశ్నలు వేయడం వల్ల ఏం ఉపయోగమో కానీ వారు ప్రశ్నించడాన్ని ప్రభుత్వం స్వాగతిస్తున్నట్లు చెబుతున్నారు.

# తెలంగాణలో 'పేర్ల మార్పు' రాజకీయం!




**హైదరాబాద్ :**మహనీయులు ఊహించని విధంగా వారి పేర్లతో రాజకీయం తెలంగాణలో కొనసాగుతూనే ఉంది. గతంలో కేసీఆర్ ప్రభుత్వం వచ్చిన తర్వాత.. అనేక యూనివర్సిటీలకు, ప్రాంతాలకు కూడా ఆయన పేర్లు మార్చారు. మహా కవులు, రచయితలు, రాజకీయ నాయకులు.. వంటి వారు.. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌కు సేవ చేశారు. త్యాగాలు చేశారు. అయితే.. తెలంగాణ ఉద్యమ సమయంలో ఏపీకి చెందిన నాయకులు, మహనీయులను కూడా విలన్లుగా చూపించి తెలంగాణ ఉద్యమాన్ని మరింత ఉవ్వెత్తున సాగేలా చేశారు.ఈ నేపథ్యంలోనే ట్యాంక్ బండ్‌పై ఉన్న మహనీయుల విగ్రహాలను తొలగించడం, కూల గొట్టడం కూడా చేశారు. ఇక, కేసీఆర్ అధికారంలోకి వచ్చాక.. మరింతగా తనను తాను ప్రొజెక్టు చేసుకునేందుకు ఇతర ఏ రాజకీయ పార్టీకి కూడా.. తెలంగాణ సెంటిమెంటు దక్కకుండా ఉండాలన్న ఉద్దేశంతో ఆయన విజృంభించారు. ఈ క్రమంలో పలు సంస్థలు, విద్యాలయాలు, ప్రాంతాల పేర్లను మార్పు చేశారు. తెలంగాణ నాయకుల పేర్లను పెట్టారు.తెలంగాణ నాయకుల పేర్లు పెట్టడానికి ఎవరూ వ్యతిరేకం కాకపోయినా.. కానీ.. ఉమ్మడి ఏపీ కోసం ఉద్యమించిన వారిపై కూడా.. 'ఆంధ్ర' ముద్ర వేసి.. వారికి అవమానం జరిగేలా వ్యవహరించడమే అప్పుడు తీవ్ర వివాదానికి దారి తీసింది. తాజాగా రేవంత్ రెడ్డి ప్రభుత్వం కూడా ఇప్పుడు అదే బాటలో నడుస్తుండడం పట్ల మేధావులు సైతం విస్మయం వ్యక్తం చేస్తున్నారు.పొట్టి శ్రీరాములు తెలుగు విశ్వవిద్యాలయం పేరును మార్చడం పట్ల పెదవి విరుస్తున్నారు. ఇది కేవలం రాజకీయ స్టంటులో భాగమేనని.. కేసీఆర్ ఏదో చేశాడు కాబట్టి.. తాము కూడా ఏదో ఒకటి చేయాలన్న ఉద్దేశంతో మాత్రమే ఇలా అడుగులు వేస్తున్నారని మేధావులు చెబుతున్నారు. ఇలా పేర్లు మార్చడం వల్ల ఎలాంటి ప్రయోజనం లేదని.. ప్రజలు ఈ మార్పులను చూసి ఓటేయరనికూడా వ్యాఖ్యానిస్తున్నారు. అయినప్పటికీ.. పేర్ల మార్పు రాజకీయాలు జరుగుతూనే ఉన్నాయి.

# ఔరంగజేబు సమాధి వద్ద భద్రత పెంపు... అసలేం జరిగింది?




**మహారాష్ట్ర :**ఇటీవల విడుదలైన సంచలన చిత్రం "ఛావా" సూపర్ డూపర్ హిట్ అయిన సంగతి తెలిసిందే! ఈ సినిమాలో ఛత్రపతి శంభాజీ మహారాజ్ వీరత్వంతో పాటు ఔరంగజేబు రాక్షసత్వం, కరత్వం స్పష్టంగా చూపించారు! ఈ సమయంలో ఔరంగజేబు చరిత్ర మరోసారి చర్చకు వచ్చింది. మరోపక్క.. ఔరంగజేబు సమాధి కూల్చేయాలన్న డిమాండ్ తో సెక్యూరిటీని పెంచారు.అవును... మొఘల్ చక్రవర్తి ఔరంగజేబు సమాధిని కూల్చివేయాలన్న డిమాండ్లు వస్తున్న వేళ.. అధికార యంత్రాంగం అప్రమత్తమైంది. ఈ సమయంలో పోలీస్ భద్రతను కట్టుదిట్టం చేయడంతోపాటు.. సమాధి వద్దకు వెళ్లే సందర్శకులపై ఆంక్షలు విధించింది. ఎవరైనా సమాధి వద్దకు వెళ్లాలనుకుంటే.. గుర్తింపు పత్రాలు చూపించి, రిజిస్టర్ లో సంతకాలు చేయాలని అధికారులు తెలిపారు.మహారాష్ట్రలోని శంభాజీనగర్ జిల్లా ఖుల్దాబాద్ లో ఉన్న ఔరంగజేబు సమాధిని కూల్చేయాల్సిందే అంటూ విశ్వహిందూ పరిషత్ (వీ.హెచ్.పీ) పలు ప్రభుత్వ కార్యాలయాల వద్ద నిరసనలు చేపట్టింది. ఇదే సమయంలో అధికారులకు మెమోరాండాలను సమర్పించింది. అంతేకాకుండా.. మహారాష్ట్ర ముఖ్యమంత్రి దేవేంద్ర ఫడ్నవీస్ కు ఇచ్చిన మెమోరాండంలో పలు విషయాలను ప్రస్తావించింది.ఇందులో భాగంగా... మత మార్పిడికి నిరాకరించారన్న నెపంతో సిక్కు గురువు గురు గోవింద్ సింగ్ ఇద్దరు తనయులను ఔరంగజేబు దారుణంగా హత్య చేశారని.. ఛత్రపతి శంభాజీ మహారాజ్ ను కరంగా హింసించి చంపడంతో పాటు అనేక దేవాలయాలను ధ్వంసం చేశారని ఆ మెమోరాండంలో పేర్కొన్నారు. అందువల్ల ఔరంగజేబు సమాధిని కూల్చేయాల్సిందేనని కోరారు.ఈ సందర్భంగా... ఔరంగజేబు స్మారక చిహ్నం ఏదైనా సరే అది బాధ, బానిసత్వానికి చిహ్నమని.. అలాంటి చిహ్నాలు ఉండకూడదని.. అందువల్ల ఆ సమాధిని పూర్తిగా కూల్చేయాలని ముఖ్యమంత్రికి ఇచ్చిన మెమోరాండంలో కోరారు. ఒకవేళ ప్రభుత్వం చర్యలు తీసుకోకపోతే.. తామే ఆ పనికి పూనుకుంటామని హెచ్చరించారు.దీంతో... మహారాష్ట్ర ప్రభుత్వం అలర్ట్ అయ్యింది. ఈ సమయంలో ఔరంగజేబు సమాధి వద్ద భద్రతను కట్టుదిట్టం చేశారు. ఈ సందర్భంగా ఛత్రపతి శంభాజీనగర్ రూరల్ పోలీసులతోనూ భద్రతను పెంచారు. దీంతో... ప్రస్తుతం అక్కడ సందర్శకుల తాకిడి తగ్గింది!

# కాల్ మెర్జింగ్ స్కామ్.. ఆ కాల్స్ మాట్లాడితే మీ సొమ్ము గోవిందా!




**హైదరాబాద్ :**సమాజంలో రోజురోజుకీ సైబర్ నేరాలు పెరిగిపోతున్నాయి. రకరకాల మోసాలతో సైబర్ నేరగాళ్లు బ్యాంకు ఖాతాలను కొల్లగొడుతున్నారు. అసలు ఏం జరిగింది అనేది అర్థం చేసుకునే లోపే బ్యాంకు ఖాతాలను ఖాళీ చేస్తున్నారు. సైబర్ మోసాల పైన కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అవగాహన తీసుకురావడానికి ఎన్ని కార్యక్రమాలు చేసిన ఆ ప్రయత్నాలన్నీ బూడిదలో పోసిన పన్నీరుగా మారుతున్నాయి.కాల్ మెర్జింగ్ స్కామ్ ప్రస్తుత సమాజంలో ఉన్న ట్రెండ్స్ కు తగ్గట్టు రకరకాలుగా సైబర్ నేరగాళ్లు రోజుకో కొత్త వేషం వేసుకొని మోసాలు చేస్తున్నారు. తాజాగా కాల్ మెర్జింగ్ పేరుతో సరికొత్త సైబర్ మోసానికి తెర లేపారు. కేవలం ఒక నిమిషం పాటు కాల్ చేసిన వ్యక్తిని మాటల్లో పెట్టి వారి ఖాతాను ఖాళీ చేస్తున్న పరిస్థితి ఉంది. వారి ఫోన్ నెంబర్లు, బ్యాంకు ఖాతాలు, క్రెడిట్ కార్డుల వివరాలు వివిధ మార్గాలలో సేకరించారు సైబర్ నేరగాళ్ళు.కాల్ మెర్జింగ్ ఎలా చేస్తారంటేపక్కా స్కెచ్ తో వారి ప్లాన్ ను ఇంప్లిమెంట్ చేస్తున్నారు. ఏమాత్రం అది ఫేక్ కాల్ అని అర్థం కాకుండా చాలా జాగ్రత్తగా స్కెచ్ వేస్తున్నారు. ఇక ఈ కాల్ మెర్జింగ్ స్కామ్ లో పాత స్నేహితుడిని అంటూ ఒక గుర్తు తెలియని వ్యక్తి నుంచి ఫోన్ కాల్ వస్తుంది. మీ కాంటాక్ట్ లో ఉన్న ఒక వ్యక్తి పేరు చెప్పి మనం స్నేహితులం అని పాత జ్ఞాపకాలను గుర్తు చేస్తారు.కాన్ఫరెన్స్ కాల్ తో బ్యాంకు ఖాతా ఖాళీఆ తర్వాత ఇద్దరి మధ్యలో ఉండే కామన్ ఫ్రెండ్స్ గురించి చర్చిస్తారు. ఆపై ఆ కామన్ ఫ్రెండ్ తో కాల్ చేయిస్తానని చెప్పి అప్పుడు కాన్ఫరెన్స్ పెట్టమని చెప్పి ఫోన్ పెట్టేస్తారు. ఆపైన మరొక కాల్ వస్తుంది ఆ కాల్ లిఫ్ట్ చేసి, ఆపై కాన్ఫరెన్స్ పెట్టగానే వారికి ఓటిపి వినపడుతుంది. ఆ తర్వాత కాల్ కట్ అవుతుంది.

బ్యాంకు నుండి మీ సొమ్ము ఖాళీ అవుతుంది.కాల్ మెర్జింగ్ తో జాగ్రత్తఅయితే ఇందులో సైబర్ నెరగాళ్లు ఏం చేస్తారంటే మీ క్రెడిట్ కార్డు వివరాలను బ్యాంకు ఖాతా వివరాలను షాపింగ్ సైట్ లో ఎంటర్ చేసి ఓటిపి వివరాలను కాల్ లో చెప్పే ఆప్షన్ పెట్టుకుంటారు. ఎప్పుడైతే కాల్ మెర్జింగ్ చేస్తారో అప్పుడు సైబర్ నేరగాళ్లకు మీ ఫోన్లో ఓటిపి వినపడుతుంది. దీంతో మీరు సైబర్ మోసానికి గురవుతారు. ఈ కాల్ మెర్జింగ్ స్కాం బారిన పడకుండా ఉండాలంటే తెలియని నెంబర్ల నుంచి వచ్చే కాల్స్ విషయంలో జాగ్రత్తగా ఉండాలి.

# మిస్టరీగా యువ ప్రేమ జంట ఆత్మహత్య.. అసలు కారణం అదేనా ?

**జమ్మికుంట :**క్షణికావేశం, పరిపక్వత లేని వయస్సు.. ఈ ఇద్దరి మరణానికి కారణం అయ్యింది. తమ ప్రేమను కుటుంబ సభ్యులు ఒప్పుకోరనే అనుమానమో, భయమో కారణం ఏదైనా కానీ ఆత్మహత్య చేసుకోవాలని నిర్ణయించుకొని.. తమ ప్రాణాలను విడిచారు. అయితే అసలు తమ కుటుంబ సభ్యులు మాత్రం వారి ప్రేమ విషయమే తెలియదని చెబుతుండడం పలు అనుమానాలకు దారి తీస్తుంది. దీంతో అసలు వారు ఎందుకు ఆత్మహత్య చేసుకున్నారు. అసలు ఆ స్టోరీ ఏంటి.. లవ్ స్టోరీ ఎలా స్టార్ట్ అయ్యింది..? తెలుసుకుందాం.పరిచయం.. ప్రేమ..కరీంనగర్ జిల్లా ఇల్లందకుంట మండలంలోని రాచపల్లికి చెందిన రాహుల్.. ఇంటర్మీడియట్ ద్వితీయ సంవత్సరం ఫెయిల్ అయ్యి ఉపాధి నిమిత్తం హైదరాబాద్ కు వెళ్లాడు. నిర్మల్ జిల్లా ఖానాపూర్ నియోజకవర్గంలోని ఎరువచింతలకి చెందిన గోలేటి శ్వేత కరీంనగర్ జిల్లాలోని ప్రభుత్వ ఉమెన్స్ కాలేజీలో బిఏ మొదటి సంవత్సరం చదువుతుంది. వీరిద్దరికీ ఓ ఈవెంట్లో పరిచయం ఏర్పడింది. ఆ తర్వాత ప్రేమ చిగురించింది."విషాదం.. అమెరి కాలో రోడ్డు ప్రమాదం.. తెలంగాణ వా సులు మృతి "అయితే గత శివరాత్రి నాడు ఇంటికి వెళ్లిన శ్వేత తిరిగి కరీంనగర్ కళాశాలకు చేరుకుంది. రాహుల్ సప్లమె ంటరీ ఎగ్జామ్ రాయడానికి స్వగ్రామానికి వచ్చాడు. పరీక్ష రాసిన అనంతరం



ఆదివారం సాయంత్రం ఇంటి నుండి బయటకు వెళ్లిన రాహుల్ అప్పటికే కరీంనగర్ నుండి జమ్మికుంటకు వచ్చి శ్వేతను కలిశాడు. తమ ప్రేమ విషయం తెలిస్తే కుటుంబ సభ్యులు ఒప్పుకోరని ఆత్మహత్య చేసుకోవాలని వారు నిర్ణయించుకున్నారు."జనసేనకు సర్వే నిపుణుడి షాక్- మిమ్మల్ని గెలిపించింది ఆయనే..! తాజా విశ్లేషణ..!"ఈ క్రమంలోనే జమ్మికుంట మండలంలోని పాపయ్యపల్లి శివారులో గల రైల్వే ట్రాక్ పై ఆదివారం సాయంత్రం ఏడు గంటల ప్రాంతంలో రైల్వే ట్రాక్ మిదికి వెళ్లారు. గూడ్స్ డ్రైవర్ హారన్ మోగించినప్పటికీ లేవకుండా అలాగే పడుకుని ఉన్నారని సదరు డ్రైవర్ రైల్వే శాఖ అధికారులకు వెల్లడించారని సమాచారం.కానీ ఇక్కడ అనూహ్యంగా అటు రాహుల్, ఇటు శ్వేత కుటుంబ సభ్యులు మాత్రం వారి ప్రేమ విషయం తెలియదని వాపోతున్నారు.

తమ పిల్లలు ఎందుకు ఆత్మహత్య చేసుకున్నారు కూడా తెలియదని అంటున్నారు. ప్రేమ వ్యవహారం వల్లే ఆత్మహత్య చేసుకున్నాడని రాహుల్ తండ్రి రాజు ఫిర్యాదు ఇవ్వగా.. ఏ కారణంతో చనిపోయిందో తెలియదని మృతురాలి తండ్రి రాజలింగు ఫిర్యాదులో పేర్కొన్నాడు. దాంతో ఇద్దరి ఆత్మహత్య ఘటన మిస్టరీగా మారింది. ఇద్దరి మృతితో ఇరు కుటుంబాల్లో విషాదం నెలకొంది. కేసు నమోదు చేసుకున్న రైల్వే పోలీసులు దర్యాప్తు చేపట్టారు.

# మండుతున్న ఎండల వేళ కూల్ న్యూస్ ఈ జిల్లాల్లో వర్షాలు..!!

**హైదరాబాద్ :**తెలుగు రాష్ట్రాల్లో ఎండల మండిపోతున్నాయి. ఇదే సమయంలో వాతావరణ శాఖ చల్లటి కబురు చెప్పింది. కొద్ది రోజులుగా పెరుగుతున్న ఉష్ణోగ్రతలతో ఉక్కిరి బిక్కిరి అవుతున్నారు. వడగాల్పులు పెరుగుతున్నాయి. ఈ రోజు (సోమవారం) ఏపీలో 202 మండలాల్లో వడగాల్పులు వీస్తాయని వాతా వరణ శాఖ అప్రమత్తం చేసింది. పలు ప్రాంతాల్లో ఉష్ణోగ్రతలు 42 డిగ్రీలు దాటుతున్నాయి. దీంతో, ఎండల సమయంలో బయటకు రావాలంటే ప్రజలు ఇబ్బంది పడుతున్నారు. ఇక, వర్షాల పైన వాతావరణ శాఖ కీలక సమాచారం వెల్లడించింది.రికార్డు ఉష్ణోగ్రతలుఏపీలో ఎండల తీవ్రత పెరుగుతోంది. అనకాపల్లి జిల్లాలో అధికంగా 42.1 డిగ్రీల ఉష్ణోగ్రత నమోదు అయింది. నంద్యాల, ప్రకాశం జిల్లాల్లోని పలు ప్రాంతాల్లో 42 డిగ్రీల ఉష్ణోగ్రతలు నమోదు అవుతు న్నాయి. ఇక, ఈ రోజు రాష్ట్రంలోని 202 మండలాల్లో వడగాలులు ఉంటాయని వాతావరణ శాఖ హెచ్చరించింది. విజయనగరంలో 15 మండలాలు, పార్వతీపురం మన్యంలో 12, శ్రీకాకుళంలో 8 మండలాల్లో తీవ్ర వడగాలులు ఉంటా యని పేర్కొంది. పల్నాడులో 19, తూర్పు గోదావరిలో 19, అనకాపల్లిలో 16, శ్రీకా కుళంలో 16, కాకినాడలో 15, గుంటూరులో 14, ఏలూరులో 13, క్రిష్ణాలో 10, కోనసీమలో 9, ఎన్టీఆర్ లో 8 విశాఖలో 2 మండ లాల్లో వడగాలులు వీస్తాయని వాతావరణ శాఖ వెల్లడించింది. ఇటు తెలంగాణలోనూ ఎండల తీవ్రత ఎక్కువ ఉంది. ఆదిలాబాద్ జిల్లాలో 41 డిగ్రీల ఉష్ణోగ్రత నమోదైంది. ఎండలకు తోడు పెరుగుతున్న వడగాలులు.. ఉక్కపోత ఇబ్బంది పెడుతున్నాయి. ఉదయం నుంచే తీవ్రంగా ఉంటున్న ఎండతో ప్రజలు ఉక్కిరి బిక్కిరి అవుతున్నారు. దీంతో, అసవరం అయితేనే ఎండల సమయంలో బయటకు వెళ్లాలని సూచిస్తున్నారు.



వర్షాలకు ఛాన్స్‌రానున్న రెండు రోజుల్లో వడగాలులు మరింత తీవ్రతకు చేరే అవకాశం ఉందని వాతావరణ శాఖ అధికారులు అంచనా వేస్తున్నారు. ఇక, ఇదే సమయంలో వాతావరణ శాఖ కూల్ న్యూస్ చెప్పింది. ఈ నెల 21 నుంచి రాష్ట్రంలో అక్కడక్కడా వర్షాలు కురిసే అవకాశం ఉందని హైదరాబాద్ వాతావరణ కేంద్రం అంచనాగా వెల్లడించింది. రెండు రోజులు తేలికపాటి నుంచి మోస్తరు వర్షాలు కురుస్తాయని పేర్కొంది. ఈ వర్షాలతో రాష్ట్రంలోని పలు ప్రాంతాల్లో ఉష్ణోగ్రతలను తగ్గే అవకాశం ఉందని భావిస్తోంది. రానున్న రెండు రోజుల్లో ఆదిలాబాద్, కొమురం భీం ఆసిఫాబాద్, మంచిర్యా ల, జగిత్యాలలో వడగాలులు వీచే అవకాశం ఉందని వాతావరణ శాఖ అలర్ట్ జారీ చేసింది.

న్యూస్-9
సామాజిక అవసరం...సామాన్యుడి ఆయుధం
తెలుగు దినపత్రిక
www.news9-india.com
news9.india News9India_ news9telugudaily

## వాలంటీర్ల కొనసాగింపు పై కీలక పరిణామం

**అమరావతి :**ఏపీలో వాలంటీర్ల వ్యవస్థ కొనసాగింపు పై ప్రభుత్వం మరో సారి స్పష్టత ఇచ్చింది. వాలంటీర్లకు కూటమి నేతలు ఎన్నికల సమయంలో తాము అధికారంలోకి వస్తే రూ 10 వేలకు పెంచుతామని హామీ ఇచ్చారు. కాగా, వైసీపీ ప్రభుత్వం అసలు వాలంటీర్ల వ్యవస్థను రెన్యువల్ చేయలేదని.. విధు ల్లో లేని వాలంటీర్లను ఎలా కొనసాగిస్తామని మంత్రులు ప్రశ్నిస్తున్నారు. ఇదే అంశం పైన శాసన మండలిలో వైసీపీ సభ్యులు ప్రశ్నించారు. ప్రభుత్వం నుంచి మంత్రి డోలా బాల వీరాంజనేయ స్వామి స్పష్టత ఇచ్చారు.వాలంటీర్ల వ్యవస్థవైసీపీ హయాంలో మొదలైన వాలంటీర్ల వ్యవస్థ పై 2024 పైన పెద్ద వివాదామే చోటు చేసుకుంది. తాము అధికారంలోకి వస్తే వాలంటీర్లను కొనసాగిస్తామని.. వారి వేతనం రూ 10 వేలకు పెంచుతా మని కూటమి నేతలు హామీ ఇచ్చారు. అధికారంలోకి వచ్చిన తరువాత వాలంటీర్ల వ్యవస్థ పైన ఎలాంటి నిర్ణయం తీసుకోలేదు. వాలంటీర్ల స్థానంలో సచివాలయ సిబ్బందితో ప్రభుత్వం పెన్షన్ల పంపిణీ కొనసాగిస్తోంది. ప్రభుత్వ సర్వేల నిర్వహణ బాధ్యతలను సచివాలయ సిబ్బందికే అప్పగిం చారు. దీంతో, కొంత కాలంగా వాలంటీర్లు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. తమకు విధుల్లో అవకాశం



ఇవ్వాలని వినతి పత్రాలు సమర్పించారు. కూటమి నేతల హామీకాగా, ప్రభుత్వం అసలు వైసీపీ హయాంలోనే వాలంటీర్ల వ్యవస్థ రెన్యువల్ చేయలేదని .. మనుగడ లోని వ్యవస్థ కొనసాగింపు... వేతనాల పెంపు ఎలా సాధ్యమని కూటమి నేతలు ప్రశ్నిస్తున్నారు. ఇదే అంశం పైన పలు సందర్భాల్లో అసెంబ్లీలోనూ ప్రస్తావనకు వచ్చింది. కూటమి ప్రభుత్వం ఏర్పడి పది నెలలు కావస్తోంది. ఇక, ఇప్పుడు శాసన మండలిలో వైసీపీ సభ్యులు వాలంటీర్ల అంశం పైన ప్రశ్నించారు. ఎమ్మెల్సీ రమేష్ యాదవ్ ఎన్నికలకు ముందు వాలంటీర్ల వేతనాన్ని 10వేలకి పెంచుతామని హామీ ఇచ్చారని గుర్తు చేసారు. కూటమి అధికారంలోకి వచ్చాక 2,56,000 మంది వాలంటీర్లను తొలగించారని మండిపడ్డారు. ఇవాళ వలంటీర్ వ్యవస్థనే లేదని మంత్రి చెప్పడం వలంటీర్లను మోసం చేయడమేనని విమర్శించారు.2024 సెప్టెంబర్‌లో వరదలు వచ్చినప్పుడు వాలంటీర్లతో ఎలా డ్యూటీ చేయించారని నిలదీశారు. నవంబర్ 2024 వరకు వాళ్లకి ఐడీలు ఎలా కొనసాగించారని ప్రశ్నించారు. దీనికి కొనసాగింపుగా మరో వైసీపీ ఎమ్మెల్సీ వరుదు కల్యాణి స్పందించారు. వాలంటీర్లకు రూ.10 వేల వేతనం ఇస్తామని ఎన్నికల్లో చెప్పి మోసం చేశారని ఆగ్రహం వ్యక్తం చేసారు 2023 ఆగస్టు నుండి వలంటీర్లు వ్యవస్థ లేదని చెప్పటం సరి కాదన్నారు.ఈ వ్యవస్థ లేకపోతే 2024లో మేనిఫెస్టోలో ఎలా పెట్టారని ప్రశ్నించారు. 2024 ఏప్రిల్ లో ఎన్నికల్లో ఊరూరా తిరిగి వాలంటీర్ల జీతాలు పెంచుతామని ఎలా హామీ ఇచ్చారని నిలదీశారు. జీతం పెంచగానే చించినాడా పుతరేకులు ఇవ్వండి అని మంత్రి ప్రచారం చేశారని ఎద్దేవా చేశారు. 2.60 లక్షల మందిని తొలగించడం అన్యాయమని, వాళ్ళు ఉపాధి కోల్పోయి చాలా ఇబ్బందులు పడుతున్నారని కళ్యాణి ఆందోళన వ్యక్తం చేశారు.మనుగడలో లేదువాలంటీర్ల వ్యవస్థ మనుగలో లేకపోతే ఎందుకు విపత్తు శాఖ ఆదేశాలు ఇచ్చిందని ప్రశ్నించారు. లేని వారిని ఎలా వరదల్లో వినియోగించారని ఎమ్మెల్సీ తోట త్రిమూర్తులు సభలో ప్రభుత్వాన్ని ప్రశ్నించారు. దీనికి మంత్రి డోలా బాల వీరాంజనేయ స్వామి సమాధానం ఇచ్చారు. ప్రస్తుతం రాష్ట్రంలో వాలంటీర్లు ఎవరూ పనిచేయడం లేదని తేల్చి చెప్పారు. వాలంటీర్లు గౌరవ వేతనాన్ని పెంచే ప్రతిపాదనలు ఉత్పన్నం కాదని స్పష్టం చేసారు.

## కాదంబరి జత్వానీ కేసులో బిగ్ ట్విస్ట్ ? కూటమి సర్కార్ హ్యాండిచ్చేసిందా ?

**అమరావతి :**ఏపీలో కూటమి ప్రభుత్వం అధికారంలోకి రాగానే తవ్వితీసిన కేసుల్లో ముంబై నటి కాదంబరీ జెత్వానీ వ్యవహారం కూడా ఒకటి. గత వైసీపీ ప్రభుత్వంలో ముంబైకి చెందిన ఓ పారిశ్రామిక వేత్త కోసం ఆమెను వేధించారంటూ ముగ్గురు సీనియర్ ఐపీఎస్ అధికారులతో పాటు పలువురు కిందిస్థాయి సిబ్బందిపైనా ప్రభుత్వం వేటు వేసింది. దీంతో జత్వానీకి కూటమి సర్కార్ న్యాయం చేస్తుందని అంతా భావించారు. కానీ అలా జరగలేదని తాజా పరిణామాలు స్పష్టం చేస్తున్నాయి.ఇవాళ మహిళా ఐక్య వేదిక నేతలతో కలిసి కాదంబరీ జెత్వానీ ప్రత్యక్షమయ్యారు. గతంలో వైసీపీ ప్రభుత్వం ఆమెపై పెట్టిన తప్పుడు కేసుల్ని ఇప్పటి కూటమి సర్కార్ కూడా కొనసాగిస్తుండటంపై ఆమె ఫైర్ అయ్యారు. ఈ మేరకు మహిళా సంఘాల నేతలు కూడా ఆమెకు మద్దతుగా నిలిచారు. దీంతో సీఎం చంద్రబాబు, హోంమంత్రి వంగలపూడి అనిత జోక్యం చేసుకోవాలని ఆమె ఇవాళ డిమాండ్ చేశారు.తన మీద పెట్టిన తప్పుడు కేసులు వెంటనే ఎత్తివేయాలని కాదంబరీ జత్వానీ కోరారు. ముఖ్యమంత్రి చంద్ర బాబు, హోం మినిస్టర్ వంగలపూడి అనిత తనకు న్యాయం చేయాలన్నారు. తాను, తన కుటుంబం ఎన్నో సమస్యలు ఎదుర్కొం



టున్నట్లు ఆమె తెలిపారు. తన కుటుంబం ఎన్నో వేధింపులకు గురైందన్నారు. తన మీద ఎన్నో అక్రమంగా తప్పుడు కేసులు పెట్టారని గుర్తుచేశారు. వాటన్నిటిని వెంటనే తీసివేయాలని ఏపీ ప్రభుత్వాన్ని ఆమె కోరారు.ఇంతవరకు ఈ కేసులో ఫోరెన్సిక్ రిపోర్టు రాలేదని, తన కేసును సిఐడి కి బదిలీ చేసిన తర్వాత ఇంతవరకు నిందితుల మీద ఎటువంటి యాక్షన్ తీసుకోలేదని ఆమె ఆరోపించారు. కుక్కల విద్యాసాగర్ బెయిలు మీద బయటకు వచ్చి యథేచ్ఛగా తిరుగుతున్నాడని, అలాగే జిందాల్ ఢిల్లీ కోర్టులో ఇంజక్షన్ ఆర్డర్ పెట్టి తనను వేధిస్తున్నారని కాదంబరి వాపోయారు. విద్యాసాగర్ వెనక జిందాల్ ఉండి నడిపిస్తున్నాడన్నారు. విజయవాడ లోని మహిళా నాయకులు మొదటి నుంచి తనకు అండగా వున్నారని కాదంబరీ తెలిపారు.మరోవైపు కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత జత్వాని కేసు గాలికి వదిలేసారని మహిళా సంఘాల నేతలు ఆరోపించారు.చంద్రబాబు, లోకేష్, పవన్ కళ్యాణ్ లను అసభ్య పదాజాలంతో దూషించారని వెంటనే యాక్షన్ తీసుకున్నారని, మహిళలపై జరిగే అఘాయిత్యాల కేసులపై కూటమి ఎందుకు స్పందించడం లేదని ప్రశ్నించారు. సుగాలి ప్రీతికి న్యాయం చేస్తానని, వేలాదిమంది మహిళలు వైసిపి ప్రభుత్వ పాలనలో ఆరోపించిన

## వేసవి సెలవుల్లో తిరుమల వెళ్లే వారికి బిగ్ అప్డేట్..!!



**తిరుమల :**తిరుమలలో రద్దీ సాధారణంగా ఉంది. పరీక్షల తరువాత వేసవి సెలవుల్లో ప్రతీ ఏటా రద్దీ ఎక్కువగా ఉంటుంది. ఈ సారి భక్తుల సంఖ్య పెరిగే అవకాశం ఉందని టీటీడీ అంచనా వేస్తోంది. దీనికి అనుగుణంగా ఏర్పాట్లు చేస్తోంది. ఇంటర్.. నేటి నుంచి ప్రారంభమైన పదో తరగతి పరీక్షలు ముగిసిన తరువాత మొదలయ్యే రద్దీ.. జూన్ వరకూ కొనసాగనుంది. దీంతో, శ్రీవారి దర్శనం.. సేవలు.. వసతి కోసం టీటీడీ కీలక అప్డేట్ ఇచ్చింది.శ్రీవారి భక్తుల కోసంశ్రీవారి భక్తుల కోసం జూన్ నెలలో దర్శనం..ఆర్జిత సేవా.. వసతి తో పాటుగా శ్రీవారి సేవలకు టోకెన్ల జారీ రేపు (మంగళవారం) నుంచి ప్రారంభం కానుంది. మార్చి 18న ఉదయం 10 నుంచి 20వ తేదీ ఉదయం 10 గంటల వరకు శ్రీవారి ఆర్జిత సేవా టికెట్ల లక్కీడిప్ కోసం నమోదు చేసుకోవ చ్చని అధికారులు సూచించారు. మార్చి 22న మధ్యాహ్నం 12 గంటలలోపు సొమ్ము చెల్లించి టికెట్లు ఖరారు చేసుకోవాల్సి ఉంటుందని పేర్కొన్నారు. మార్చి 21న ఉదయం 10 గంటలకు శ్రీవారి ఆర్జితసేవలైన కల్యాణోత్సవం, ఊంజల్‌సేవ, ఆర్జిత బ్రహ్మోత్సవం, సహస్రదీపాలంకార సేవా టికెట్ల కోటాను విడుదల చేయనున్నారు.ప్రత్యేక ప్రవేశ దర్శనంఅదే విధంగా జూన్ 19 నుంచి 21వ తేదీ వరకు జరుగనున్న జ్యేష్టాభిషేకం ఉత్సవంలో పాల్గొనేం దుకు మార్చి 21న ఉదయం 10 గంటలకు భక్తులకు టికెట్లను అందుబాటులో ఉంచుతామని వెల్లడించారు. మార్చి 23న ఉదయం 10 గంటలకు అంగప్రదక్షిణం టోకెన్లు, ఉదయం 11 గంటలకు శ్రీవాణి ట్రస్టుదాతల దర్శనం, గదుల కోటా, మధ్యాహ్నం 3 గంటలకు వృద్ధులు, దివ్యాంగుల దర్శన టికెట్ల కోటాను విడుదల చేయనున్నట్లు టీటీడీ అధికారులు వెల్లడించారు.

# రియల్ స్టోరీ... నడి సముద్రంలో ఒంటరిగా 95 రోజులు!



**మాక్సిమోను :**ప్రపంచంలోనే అతి పెద్దదైన సముద్రం.. ఎటు చూసినా నీళ్లు.. నేల చూసే అవకాశం లేదు.. రోజు, వారాలు, నెలలు గడుస్తున్నాయి. ఆహారం లేదు.. మంచి నీరు లేదు.. కానీ, బ్రతకాలన్న ఆశ ఉంది. అదే ఓ వ్యక్తిని 95 రోజుల తర్వాత ఒడ్డుకు చేర్చింది. ఇది, పెరూవియన్ మాక్సిమో నాపా కాస్ట్రో అనే పెరూ మత్స్యకారుడి రియల్ స్టోరీ.అవును... పదంటే పది రోజుల చేపల వేటకు అని బయలుదేరాడు కాస్ట్రో.. అయితే, తుఫాను అతడి దారిని మళ్లించింది.. ఫలితంగా, ప్రపంచంలోనే అతి పెద్దదైన పసిఫిక్ మహాసముద్రంలో కొట్టుకుపోయాడు. ఎటు చూసినా నీళ్లు. ఈ సమయంలో 95 రోజుల తర్వాత గస్తీ బృందానికి దొరికాడు. పునర్జన్మనెత్తాడు!వివరాల్లోకి వెళ్తే... పెరూవియన్ తీరంలోని మార్కోనా పట్టణానికి చెందిన మాక్సిమో నాపా కాస్ట్రో డిసెంబర్ 7న ఫిషింగ్ కోసం బయలుదేరాడు. పది రోజుల నుంచి రెండు వారాల ట్రిప్ ఇది. ఆ మేరకు ఆహారాన్ని ఏర్పాటు చేసుకున్నాడు. ఈ క్రమంలో సుమారు 10 రోజుల తర్వాత సడన్ గా వచ్చిన తుఫాను.. అతన్ని పడవను పసిఫిక్ మహా సముద్రంలో దారి మళ్లించింది.దీంతో... అతని కుటుంబ సభ్యులు, పెరూ సముద్ర గస్తీ దళాలు.. మాక్సిమో కోసం వెదకడం మొదలుపెట్టాయి. మరోపక్క... పసిఫిక్ మహా సముద్రంలో చిక్కుకుపోయిన మాక్సిమోకు ఎటు చూసినా నీళ్లే కనిపిస్తున్నాయి. ఈ సమయంలో అతడి ఆలోచనలన్నీ... కుటుంబం, తల్లి, మనవరాలి గురించే నడుస్తున్నాయి.ఈ సమయంలో తెచ్చుకున్న ఆహారం, తాగు నీరు మొత్తం ఖర్చైపోయాయి. దీంతో.. వర్షపు నీటిని ఒడిసి పట్టుకుని తాగాడు.. తాబేళ్ళు, పక్షులను తిన్నాడు. అయితే... ఎట్టి పరిస్థితుల్లోనూ బ్రతకాలనే పట్టుదలతో మక్సిమో ఉన్నారు. ఇదే సమయంలో.. మూడు నెలలు గడిచినా అతని కుటుంబం కూడా అతనిపై ఆశలు వదులుకోలేదు!ఈ నేపథ్యంలోనే మార్చి 11న ఈక్వడార్ గస్తీ బృందం ఫిషింగ్ బోటులో ఆయనను కనుగొంది. ఆ సమయంలో తీరానికి 1,094 కి.మీ. దూరంలో ప్రాణాపాయ స్థితిలో ఉన్న మాక్సిమోను గస్తీ బృందం రక్షించింది. వెంటనే ఆసుపత్రికి తరలించింది. చికిత్స అనంతరం తాజాగా మాక్సిమోను కుటుంబ సభ్యులకు అప్పగించారు. ఈ రియల్ స్టోరీ వైరల్ గా మారింది.

# పోప్ ఫోటో విడుదల చేసిన వాటికన్.. ఇప్పుడు ఎలా ఉన్నారంటే..?

**ఫ్రాన్సి :**పోప్ ఫ్రాన్సిస్ (88) తీవ్ర అనారోగ్యం బారిన పడటంతో ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న సంగతి తెలిసిందే. ఆయనకు రెండు ఊపిరితిత్తుల్లోనూ న్యుమోనియా ఉన్నట్లు వైద్యులు నిర్ధారించారు. ఇదే సమయంలో.. మూత్రపిండ వైఫల్య సమస్య కూడా గత నెల చివర్లో బయటపడింది. అయితే.. ఇటీవల ఆయన ఆరోగ్యం మెరుగుపడినట్లు కథనాలొచ్చాయి.ఇందులో భాగంగా... శ్వాస సంబంధిత తీవ్ర విపత్కర పరిస్థితులేవీ ఆయనకు ఎదురుకాలేదని.. మూత్రపిండ వైఫల్యం కూడా స్వల్పస్థాయిదేనని వాటికన్ ఓ ప్రకటనలో పేర్కొంది. అనంతరం గత కొన్ని రోజులుగా పోప్ తన పనులు తానే చేసుకోవడం ప్రారంభించారని కథనాలొచ్చాయి. ఈ సమయంలో తాజాగా ఆయన ఫోటోను వాటికన్ విడుదల చేసింది.అవును... పోప్ ఫ్రాన్సిస్ కు చెందిన తాజా ఫోటోను వాటికన్ విడుదల చేసింది.



ఆ సమయంలో ఆయన ఆస్పత్రిలో ఉన్నారు. వాస్తవానికి తీవ్రమైన శ్వాసకోస సమస్యతో ఫిబ్రవరి 14న రోమ్ లోని జెమెల్లి ఆస్పత్రిలో చేరారు పోప్.. అప్పటి నుంచి ఆయన బాహ్య ప్రపంచానికి కనిపించలేదు. ఈ నేపథ్యంలో తాజాగా ఫోటో విడుదలయ్యింది.ఆస్పత్రిలో ఒక ప్రార్థనా మందిరాన్ని పోప్ కోసం ఏర్పాటు చేశారు. ఈ సమయంలో బలిపీఠం ఎదురుగా పోప్ కూర్చున్నప్పుడు వెనుక నుంచి తీసిన ఫోటో తాజాగా వెలుగులోకి వచ్చింది. ఆయన ముఖం మాత్రం ఫోటోలో స్పష్టంగా కనిపించలేదు. అయితే.. ఆయనకు ఆక్సిజన్ అందించడం, ట్రీట్ మెంట్ కొనసాగిస్తున్నట్లుగా ఎలాంటి వైద్య పరికరాలు కనిపించలేదు.ఇదే సమయంలో... పోప్ హెల్త్ బులిటెన్ శనివారం విడుదలైన సంగతి తెలిసిందే. ఈ మేరకు.. పోప్ ఆరోగ్యం క్రమక్రమంగా మెరుగుపడుతుందని వైద్యులు తెలిపారు. ఇదే సమయంలో.. ఆయన శ్వాస కూడా సులువుగా తీసుకుంటున్నారని, రాత్రి పూట మాత్రం యాంత్రిక వెంటిలేషన్ ఉపయోగిస్తున్నట్లు తెలిపారు.

# ట్రంప్ గ్యాప్ ఇవ్వడం లేదు... జెలెన్ స్కీ కి మరో షాక్!



**అమెరికా :**వైట్ హౌస్ లో అమెరికా అధ్యక్షుడు ట్రంప్ ఉక్రెయిన్ ప్రెసిడెంట్ జెలెన్ స్కీ మధ్య జరిగిన భేటీ ప్రపంచ వ్యాప్తంగా తీవ్ర చర్చనీయాంశంగా మారిన సంగతి తెలిసిందే. వాస్తవానికి రష్యా చేస్తున్న యుద్ధానికి తెర దించడానికి శాంతి ఒప్పందం కుదర్చడం.. దానికి బదులుగా ఉక్రెయిన్ లోని అరుదైన ఖనిజాల తవ్వకాలకు అనుమతించాలని అమెరికా ప్రతిపాదించింది.దీంతో.. జెలెన్సీ వైట్ హౌస్ కి వెళ్లారు. ఈ సందర్భంగా ఇరువురి ప్రెసిడెంట్స్ మధ్య మాటల యుద్ధం మొదలైంది.. దీంతో.. ఎటువంటి అగ్రిమెంట్లు జరగకుండానే చర్చలు అర్ధాంతరంగా ఆగిపోయాయి. మరోపక్క రష్యాతో యుద్ధంలో ఉక్రెయిన్ కు మద్దతును డొనాల్డ్ ట్రంప్ ఉపసంహ రించు కున్నారు! దీంతో... రష్యా దూకుడు పెంచిందని అంటు న్నారు.ఇలా ఉక్రెయిన్ కు వరుస స్ట్రోకులు ఇస్తున్నారు డొనాల్డ్ ట్రంప్. మరోపక్క వేగంగా కాల్పుల విరమణ అమలు చేసేందుకు మంగళవారం ట్రంప్ నేరుగా రష్యా అధినేత పుతిన్ తో ఫోన్ లో చర్చలకు సిద్ధమయ్యారు. ఈ నేపథ్యంలో తాజాగా మరోసారి జెలెన్ స్కికి షాకిచ్చారు డొనాల్డ్ ట్రంప్. దీంతో... ఉక్రెయిన్ కు వరుస దెబ్బలు తప్పడంలేదని అంటున్నారు. అవును... జెలెన్ స్కికి ట్రంప్ వరుస షాకులు ఇస్తూనే ఉన్నారు. ఈ క్రమంలో తాజాగా మరో షాక్ ఇచ్చారు. ఇందులో భాగంగా... ఉక్రెయిన్ ఆక్రమణకు కారణమైన నాయకులపై దర్యాప్తు కోసం ఏర్పాటుచేసిన మల్టీనేషనల్ గ్రూప్ నుంచి అమెరికా వైదొలిగింది. అంటే... రష్యా అధినేత పుతిన్ పై విచారణ జరపాల్సి ఉన్న గ్రూపు నుంచి అమెరికా తప్పుకుందన్నమాట!దీంతో... "ది ఇంటర్నేషనల్ సెంటర్ ఫర్ ది ఇప్రాసిక్యూషన్ ఆఫ్ క్రైమ్ ఆఫ్ అగ్రెషన్ అగైనెస్ట్ ఉక్రయిన్" నుంచి అమెరికా వైదొలగనుంది! వాస్తవానికి ఈ గ్రూపులో అమెరికా 2023లో చేరింది. అంతర్జాతీయ అట్టాల ఉల్లంఘన, దౌర్జన్యాలకు పాల్పడిన రష్యా, ఉత్తర కొరియా, ఇరాన్, బెలారస్ లను బాధ్యులను చేసేందుకు దీన్ని ఏర్పాటు చేశారు.మరోపక్క ఉక్రెయిన్-రష్యా యుద్ధం వ్యవహారంలో అమెరికా చాలా వేగంగా నిర్ణయాలు తీసుకొంటోంది. దీనిపై స్పందించిన ట్రం ప్... తాను మంగళవారం పుతిన్ తో చర్చలు అగ్రజగపు ను న్నానని.. తాము భూమి, పవర్ ప్లాంట్ల గురించి కూడా చర్చిం చుకున్నామని.. కొన్ని ఆస్తులను రష్యా-ఉక్రెయిన్ మధ్య విడదీ యడంపై ఇప్పటికే మాట్లాడానని అన్నారని రాయిటర్స్ వెల్లడించింది.

# దస్తగిరిని చంపేస్తాం.. భార్యకు బెదిరింపులు

**వైఎస్సార్ జిల్లా :**రాష్ట్రంలో సంచలనం రేపిన మాజీ మంత్రి వివేకాన ందరెడ్డి హత్య కేసులో అప్రూవర్ దస్తగిరిని చంపేస్తామంటూ బెదిరింపులు వస్తున్నాయి. దస్తగిరి భార్య షబానాపై ఆదివారం దాడి చేసిన కొందరు మహిళలకు ఈ ఏడాది చివరి నాటికి దస్తగిరిని హత్య చేస్తామని బెదిరించినట్లు పోలీసులకు ఫిర్యాదు అందింది. ఇప్పటికే వివేకా హత్య కేసులో సాక్ష్యులు వరుసగా మరణించడంపై రాష్ట్రంలో చర్చ జరుగుతుండగా, తాజాగా దస్తగిరికి బెదిరింపులతో పోలీసులు అలర్ట్ అయ్యారు.వివేకా హత్య కేసులో ఇప్పటి వరకు ఆరుగురు సాక్షులు వివిధ రకాల కారణాలతో మరణించారు. వీరిలో ప్రధాన సాక్షి, నిందితులను కళ్లారా చూసిన రంగన్న కూడా ఇటీవల అనుమానాస్పద స్థితిలో మరణించాడు. దీంతో ప్రభుత్వం అలర్ట్ అయింది. సాక్షుల మరణంపై సిట్ ను నియమించింది. రంగన్న మృతదేహానికి రీపోస్టుమార్టం చేయించిన పోలీసులు, పరీక్షల నిమిత్తం ఫోరెన్సిక్ ల్యాబ్ కు పంపారు. దీంతో సాక్షుల మరణాలపై అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. ఇక ఈ హత్య కేసులో మిగిలిన ఏకైక సాక్షి దస్తగిరి.వివేకా హత్య కేసులో నిందితుడైన దస్తగిరి కోర్టు అనుమతితో అప్రూవర్ గా మారాడు. అప్పటి నుంచి ఆయనకు ప్రాణ హాని ఉందని ఫిర్యాదులు చేస్తూనే ఉన్నాడు. ఆయనకు గతంలో 1 ప్లస్ 1 పోలీసు భద్రత ఉండేది. అయితే సాక్షుల మరణాలతో ఆందోళన చెందిన దస్తగిరి తనకు భద్రత కల్పించాలని పోలీసులను కోరాడు. ప్రభుత్వం కూడా స్పందించి దస్తగిరికి 2 ప్లస్ 2 భద్రత కల్పించింది.అయితే ఆదివారం



దస్తగిరి భార్య షబానాపై కొంతమంది మహిళలు దాడి చేసి మాజీ సీఎం జగన్, ఎంపీ అవినాశ్ రెడ్డికి వ్యతిరేకంగా మాట్లాడతారా? ఏడాదిలో నీ భర్తను నరికేస్తాం అంటూ బెదిరించారని షబానా మీడియాతో తెలిపారు. తనపై తాడిచేసిన వారు వైఎస్సార్ జిల్లా తొండూరు మండలం మల్లేల గ్రామానికి చెందిన షంషూన్, పర్వీన్ గా ఆమె తెలిపారు. తనపై దాడిచేయడమే కాకుండా అసభ్యకరంగా దూషించారని వాపోయారు. వివేకా హత్య కేసులో సాక్ష్యులు వరుసగా మరణిస్తున్న నేపథ్యంలో తన భర్తను అంతమొందించే అవకాశం ఉందని తమకు భయంగా వ్యక్తం చేశారు.

# గవర్నర్‌ను కలిసిన ఉపాధ్యాయుల ఎమ్మెల్సీ మల్క కొమరయ్య

## టీచర్ల సమస్యల పరిష్కారానికి చొరవ తీసుకోవాలని విజ్ఞప్తి



**కరీంనగర్:** కరీంనగర్ మెదక్‌నిజామాబాద్ ఆదిలాబాద్ టీచర్స్ ఎమ్మెల్సీ మల్క కొమరయ్య సోమవారం తెలంగాణ ప్రాంత ఉపాధ్యాయ సంఘం(తపస్) రాష్ట్ర అధ్యక్షుడు హన్మంత రావు, ప్రధాన కార్యదర్శి నవాత్ సురేశ్ తో కలిసి రాష్ట్ర గవర్నర్ జిష్ణుదేవ్ వర్మను కలిశారు. ఎమ్మెల్సీగా విజయం సాధించిన తర్వాత తొలిసారిగా బొకే ఇచ్చి మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్సీ మల్క కొమరయ్య గవర్నర్? కు విద్యారంగ, టీచర్ల సమస్యలు విన్నవించారు. రాష్ట్ర బడ్జెట్ లో విద్యారంగానికి కేటాయింపులు పెంచేలా ప్రభుత్వాన్ని ఆదేశించాలని, టీచర్ల పెండింగ్ సమస్యల పరిష్కారానికి చొరవ తీసుకోవాలని కోరారు. రెండు రోజుల్లో సభలో బడ్జెట్ ప్రవేశపెట్టనున్న నేపథ్యంలో కోఠారి కమిషన్ నివేదిక ప్రకారం రాష్ట్ర ప్రభుత్వం బడ్జెట్ లో విద్యారంగానికి 30 శాతం నిధులు కేటాయించేలా చూడాలని విజ్ఞప్తి చేశారు. డీఎస్సీ -2003 ఉపాధ్యాయులకు కేంద్ర ప్రభుత్వం ఇచ్చిన మెమో 57 ప్రకారం ఓపీఎస్ విధానాన్ని అమలు చేయాలని, మెరుగైన ఫిట్ మెంట్ తో పీఆర్సీ, కేజీబీవీ, యూఆర్ఎస్, సమగ్ర శిక్ష ఉద్యోగులకు మినిమం టైమ్ స్కేల్, పెండింగ్ లో ఉన్న ఐదు డీఏలు, బిల్లులను ప్రభుత్వం వెంటనే క్లియర్ చేసేలా ఆదేశించాలని కోరారు. మోడల్ స్కూల్ ఉపాధ్యాయులకు 010 పద్దు కింద వేతనాలు, హెల్త్ కార్డులు, పదోన్నతులు అందేలా చూడాలని విన్నవించారు. వర్సిటీల్లో ఖాళీగా ఉన్న ప్రొఫెసర్ పోస్టుల భర్తీ జరిగేలా చూడాలని, జీవో 317 బాధితులకు న్యాయం చేయాలని కోరారు. పెండింగ్ లో ఉన్న స్కాలర్ షిప్ లు, ఫీజు రీయింబర్స్ మెంట్ విడుదల చేసేలా సర్కారును ఆదేశించాలని ఎమ్మెల్సీ మల్క కొమరయ్య గవర్నర్ జిష్ణుదేవ్ వర్మను కోరారు. ఈ కార్యక్రమంలో ఆయనతోపాటు తపస్ రాష్ట్ర బాధ్యులు గవర్నర్ ను కలిశారు.

# శ్రీ పంచముఖ ఆంజనేయస్వామి దేవాలయ స్థలం విషయంలో న్యాయం చేయండి...



**కరీంనగర్:** కేంద్రమంత్రి బండి సంజయ్ కుమార్ , మానకొండూరు శాసనసభ్యులు కవ్వంపల్లి సత్యనారాయణ , విద్యుత్ ఉన్నతాధికారులతో పాటు ప్రజావాణిలో ఫిర్యాదు చేసిన దేవాలయ కమిటీ బాధ్యులు చిందం నరసయ్య, బొంతల కళ్యాణ్ చంద్ర....తిమ్మాపూర్ మండలం అలుగునూర్ (ప్రస్తుతం కరీంనగర్ నగరపాలక సంస్థ 8వ డివిజన్ అలుగునూర్) పరిధిలోని శ్రీ వెంకటేశ్వర కాలనీలో గల శ్రీ పంచముఖ ఆంజనేయ స్వామి దేవాలయానికి సంబంధించిన స్థలం విషయంలో తగిన న్యాయం చేయాలని కోరుతూ సోమవారం రోజున శ్రీ పంచముఖ ఆంజనేయస్వామి దేవాలయ ధర్మకర్తల సేవా సమితి అధ్యక్షులు చిందం నరసయ్య, ప్రధాన కార్యదర్శి బొంతల కళ్యాణ్ చంద్ర లు ప్రజావాణిలో ఫిర్యాదు చేశారు. శ్రీ వెంకటేశ్వర కాలనీలో 14 సంవత్సరాల క్రితం శ్రీ పంచముఖ ఆంజనేయస్వామి దేవాలయాన్ని నిర్మించడం జరిగిందని, దేవాలయానికి అనుబంధంగా శ్రీ రామ సాయి దేవాలయం, శ్రీ ఆదిత్యాది నవగ్రహాధిపతుల మండపం, శ్రీ శివాలయం, శ్రీ విఘ్నేశ్వర స్వామి నవరాత్రి ఉత్సవ మండప నిర్మాణాలన్నీ దేవాలయ అభివృద్ధి కార్యక్రమంలో భాగంగా చేపట్టడం జరిగిందని వివరించారు. దేవాలయ భవిష్యత్తు అవసరాల కోసం అవసరమైన భూమిని కేటాయించాలని గతంలో జిల్లామంత్రులకు , మానకొండూరు శాసన సభ్యులు , గ్రామపంచాయతీ పాలకవర్గానికి, సంబంధిత అధికారులకు విన్నవించి, వినతి పత్రాలు అందించిన క్రమంలో ప్రజా ప్రతినిధుల, అధికారుల ఆదేశానుసారం 2015 సంవత్సరంలో శ్రీ పంచముఖ ఆంజనేయ స్వామి దేవాలయానికి అలుగునూరు గ్రామ పంచాయతీ నుండి అధికారిక నిర్మాణ అనుమతి పత్రాలు కలిగి, దేవాలయానికి ఇంటి నంబరు ను పొంది,దేవాలయసముదాయంలోని అన్ని నిర్మాణాలకు సంబంధించి వర్కింగ్ ప్లాన్ ను చట్టబద్ధంగా కలిగి ఉన్నట్లు పేర్కొన్నారు. ప్రస్తుతం అలుగునూరు విద్యుత్ ఉపకేంద్రం ప్రహరీ గోడ నిర్మాణం కోసం దేవాలయ కి సంబంధించిన కొంత భూమిలో పునాది వేసి , కాంపౌండ్ నిర్మాణం చేయడానికి మార్కింగ్ చేశారని, దేవాలయ గుడినిఅనుకునిచేపట్టాలనుకుంటున్న ప్రహరీ గోడ నిర్మాణం వల్ల దేవాలయానికి అనేక ఇబ్బందులు తలెత్తే అవకాశం ఉందన్నారు. ప్రధానంగా దేవాలయ డెవలప్మెంట్ ప్లాన్ ప్రకారం గుడి చుట్టూ వాహనాలు తిరగడానికి , భక్తులు ప్రదక్షిణ చేయడానికి , ప్రతి ఏటా నాలుగు సార్లు జరిగే అన్నప్రసాద వితరణ కార్యక్రమాలకు, పూజారి అవసర నిమిత్తం అవసరమైన స్థలం మొత్తం గుడి వెనుక భాగం లో ఉందని, దేవాలయానికి అవసరమైన మేరకు ప్లాను ప్రకారమే స్థలాన్ని దేవాలయం కలిగి ఉందని తెలిపారు. దేవాలయానికి ఉన్న ప్లాన్ ప్రకారం స్థలాన్ని విడిచిపెట్టి , విద్యుత్ సబ్ స్టేషన్ ప్రహరీ గోడ నిర్మాణం చేపట్టడానికి తగిన చర్యలు తీసుకోవాలని ఈ సందర్భంగా వారు ప్రజావాణిలో అధికారులను కోరారు . అనంతరం దేవాలయ స్థల సమస్య పరిష్కరించాలని కోరుతూ కరీంనగర్ పార్లమెంటు సభ్యులు , కేంద్ర మంత్రివర్యులు బండి సంజయ్ కుమార్ , మానకొండూరు శాసనసభ్యులు కవ్వంపల్లి సత్యనారాయణ , టీఎస్ ఎన్పీడీసీఎల్, ఎస్ . ఈ, ఆలుగునూర్ సబ్ స్టేషన్ ఏ .ఈ కార్యాలయంలో వినతి పత్రాలు సమర్పించినట్లు వారు ఈ సందర్భంగా తెలిపారు.

# షేర్ అలీ బాబా దర్గా అధ్యక్షుడిగా వాజిద్ అలి బాధ్యతల స్వీకరణ

**తిమ్మాపూర్, మార్చి 17:-** నగరంలోని తీగల వంతెన పక్కనగల హజ్రత్ షేర్ అలీ బాబా దర్గా కమిటీ నూతన అధ్యక్షుడిగా నగరంలోని షాసహాబ్ మొహల్లాకు చెందిన ఎండి. వాజిద్ అలీ బాధ్యతలు స్వీకరించారు. మాజీ అధ్యక్షుడు ఎండి మాజీద్ అలి, నూతన అధ్యక్షుడు వాజిద్ అలీ కి



దర్గాకు సంబంధించిన తాళం చెవిని, మిగతా అంశాలను అప్పగించారు. వక్ఫ్ బోర్డు ఇన్స్పెక్టర్ జమీర్ సమక్షంలో వాజిద్ అలీ, మాజిద్ అలీ నుంచి బాధ్యతలు స్వీకరించారు. మానకొండూర్ ఎమ్మెల్యే డాక్టర్ కపంపల్లి సత్యనారాయణ సహకారంతో దర్గాను మరింత అభివృద్ధి చేస్తామన్నారు. తమ కమిటీ నియామకానికి సహకరించిన ఎమ్మెల్యే డాక్టర్ సత్యనారాయణకు ఎంపీ అసదుద్దీన్ ఓవైసీకి రాష్ట్ర మంత్రులు శ్రీధర్ బాబు, పొన్నం ప్రభాకర్, వక్ఫ్ బోర్డు చైర్మన్ అజ్మతుల్లా హుస్సేన్ లకు, ఎంఐఎం పార్టీ నగర అధ్యక్షుడు సయ్యద్ గులాం అహ్మద్ హుస్సేన్ కు, ఎంఐఎం జాయింట్ సెక్రెటరీ హఫీజ్ సయ్యద్ మొయిజుద్దీన్ ఖాద్రి కి, జిల్లా కాంగ్రెస్ సమస్త మైనారిటీ సెల్ నాయకులకు, నూతన దర్గా కమిటీ పాలకవర్గం సభ్యులు కృతజ్ఞతలు తెలిపారు.

# ఆశా వర్కర్స్ డిమాండ్ లను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్ళాలి

## తహసీల్దార్ ను కోరిన జేఏసి సభ్యులు



**కరీంనగర్:** ప్రజల ఆరోగ్య పరిరక్షణ విషయంలో గ్రామాల్లో నిత్యం అందుబాటులో ఉంటున్న ఆశా వర్కర్స్ కు సంబందించిన డిమాండ్ లు నెరవేర్చాలని చేస్తున్న పోరాటం విషయంలో రాష్ట్ర ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లాలని తిమ్మాపూర్ తహసీల్దార్ విజయ్ కుమార్ ను జేఏసి సభ్యులు కోరారు.మండలం లోని ఆశా వర్కర్స్ కు సంబందించిన పలు డిమాండ్ ల విషయంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన హామీల ప్రకారం వెంటనే న్యాయం చేయాలని కోరుతూ సోమవారం తహసీల్దార్ కార్యాలయం ముందర చేసిన నిరసన దీక్షకు తిమ్మాపూర్ రాజకీయ జేఏసి మద్దతు ప్రకటించింది.కాంగ్రెస్ పార్టీ మేనిఫెస్టో లో ప్రకటించిన విదంగా ఆశా వర్కర్స్ కు అన్యాయం చేయకుండా చూడాలని జేఏసి సభ్యులు డిమాండ్ చేసారు. శ్రమకు దగ్గ ఫలితం ఉండటం లేదని ఆవేదన వ్యక్తం చేసారు.ఉద్యోగ భద్రత కల్పించి ఆదుకోవాలని పేర్కొన్నారు. ఆశా వర్కర్స్ డిమాండ్ ల సాధన కోసం ఈనెల 19 న కరీంనగర్ లో జరిగే ధర్నా కార్యక్రమంలో ప్రతీ ఒక్కరూ పాల్గొని మద్దతు ఇవ్వాలని ఆశా వర్కర్స్ కోరారు. జేఏసి సభ్యులు మాతంగి శంకర్, సుగుర్తి జగదీశ్వరాచారి, వంతడుపుల సంపత్, అంబాల సతీష్ మద్దతు ప్రకటించారు.

# అర్జీలకు సకాలంలో పరిష్కారం చూపాలి

## ప్రజావాణి లో రాజన్న సిరిసిల్ల జిల్లాకలెక్టర్ సందీప్ కుమార్ ఝా మొత్తం 113 దరఖాస్తుల రాక



**వేములవాడ:** ప్రజావాణిలో వచ్చే అర్జీలకు సకాలంలో పరిష్కారం చూపాలని రాజన్న సిరిసిల్ల జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝా ఆదేశించారు. జిల్లా సమీకృత కార్యాలయాల సముదాయంలోని ఆడిటోరియం లో సోమవారం ప్రజావాణి నిర్వహించి, ప్రజల నుంచి దరఖాస్తులను కలెక్టర్, అదనపు కలెక్టర్ ఖీమ్యా నాయక్ స్వీకరించారు. ఈ సందర్భంగా కలెక్టర్ సందీప్ కుమార్ ఝా అర్జీలు తీసుకుని సంబంధిత అధికారులకు ఆదేశాలు జారీ చేశారు. రెవెన్యూ శాఖకు 49, సిరిసిల్ల మున్సిపల్ కు 11, ఉపాధి కల్పన శాఖకు 6, జిల్లా సంక్షేమ అధికారికి 5, విద్యాశాఖ కు 4, సర్వే శాఖ, చందుర్తి ఎంపీడీఓ కార్యాలయం, ఎస్డిసీకి మూడు చొప్పున,నీటి పారుదల శాఖ, వేములవాడ మున్సిపల్, సెస్ కార్యాలయానికి రెండు చొప్పున, కార్మిక శాఖ, ఇంటర్మీడియట్ శాఖ, రిజిస్ట్రేషన్ శాఖ, అటవీ శాఖ, ఎస్పీ ఆఫీస్, ఎస్సీ కార్పొరేషన్, ఎంపీడీవో ముస్తాబాద్, కోనరావుపేట, గిరిజన అభివృద్ధిశాఖ, జిల్లా వైద్యాధికారి, డీపీఆర్ఈ, డీఎం ఆర్టీసీ సిరిసిల్ల, ఈడీఎం, హాండ్లూమ్ అండ్ టెక్స్టైల్స్, జిల్లా పంచాయతీ అధికారి, దేవాదాయ శాఖ, ఎక్సైజ్ శాఖకు ఒకటి చొప్పున దరఖాస్తులు వచ్చాయి. మొత్తం 113 దరఖాస్తులు వచ్చినట్లు అధికారులు తెలిపారు.ప్రజావాణిలో డీఆర్డీఓ శేషాద్రి, ఆయా శాఖల ఉన్నతాధికారులు తదితరులు పాల్గొన్నారు.

# ప్రొఫెసర్ పురం ప్రదీప్ కుమార్ కు డాక్టరేట్ ప్రధానం




**వేములవాడ :** రాజన్న సిరిసిల్ల జిల్లా, వేములవాడ జవహర్లాల్ నెహ్రూ ఎడ్యుకేషనల్ సోసైటీ కార్యవర్గ సభ్యులు ప్రొఫెసర్ పురం ప్రదీప్ కుమార్ కు యూనివర్సిటీ ఆఫ్ సెంట్రల్ అమెరికా (అమెరికా దేశము) డాక్టరేట్ను ప్రధాన చేసింది. యూనివర్సిటీ ఆఫ్ సెంట్రల్ అమెరికా సర్వోత్సవాల సందర్భంగా వివిధ రంగాల్లో నిష్ణాతులైన వారికి డాక్టరేట్లనుప్రధానం చేసింది. అందులో భాగంగా ప్రొఫెసర్ పురం ప్రదీప్ కుమార్ కు ఇంజనీరింగ్ విభాగంలో డాక్టర్ ఆఫ్ సైన్స్ ను ప్రధానం చేశారు. ప్రొఫెసర్ పురం ప్రదీప్ కుమార్ బీటెక్ – కంప్యూటర్ సైన్స్, కిట్స్ రామ్‌టెక్ నాగపూర్ యూనివర్సిటీలో,ఎంటెక్ కంప్యూటర్ సైన్స్, సిబిఐటి ఉస్మానియా యూనివర్సిటీలో పూర్తి చేసి వివిధ రంగాల్లో 25 సంవత్సరాలుగా, ప్రముఖ ఇంజనీరింగ్ కళాశాలలో వివిధ హోదాలలో పనిచేసే సేవలు అందించారు. ఈ సందర్భంగా పురం ప్రదీప్ కుమార్ కు జవహర్లాల్ నెహ్రూ విద్యాసంస్థల చైర్మన్ ఈశ్వర్ గారి నరహరి శర్మతోపాటు విద్యాసంస్థలకు చెందిన అధ్యాపకులు, ఉద్యోగులు ప్రత్యేక అభినందనలు తెలిపారు.

# ఓబులాపురం మైనింగ్ కేసు బీవీ శ్రీనివాస్‌రెడ్డి పిటిషన్‌ను కొట్టివేత

**హైదరాబాద్,మార్చి17:** ఓబులాపురం మైనింగ్ కేసులో బీవీ శ్రీనివాస్‌రెడ్డి పిటిషన్‌ను తెలంగాణ హైకోర్టు కొట్టివేసింది. ప్రస్తుతం ఈ కేసు సీబీఐ కోర్టులో విచారణ దశలో ఉన్నందున పిటిషన్‌పై విచారణ చేపట్టలేమని న్యాయస్థానం స్పష్టం చేసింది. ఓబులాపురం అక్రమ మైనింగ్‌పై 2009లో సీబీఐ కేసు నమోదు చేసింది. ఈ కేసులో గాలి జనార్దన్‌రెడ్డి, బీవీ శ్రీనివాస్‌రెడ్డి సహా పలువురిని అరెస్ట్ చేయగా.. ప్రస్తుతం వారు బెయిల్‌పై ఉన్నారు. ఈ కేసులో భాగంగా ఓబులాపురం గనులను పరిశీలించిన సర్వే విభాగం అధికారి అక్రమాలు చోటు- చేసుకున్నట్లు- నివేదిక ఇచ్చారు. గతేడాది జనవరిలో సీబీఐ కోర్టులో సర్వే విభాగం అధికారిని క్రాస్ ఎగ్జామినేషన్ కూడా చేశారు. అయితే, ఆ అధికారి తప్పుడు సమాచారం ఇచ్చారని ఆర్నెళ్ల తర్వాత సీబీఐ కోర్టులో బీవీ శ్రీనివాస్‌రెడ్డి పిటిషన్ దాఖలు చేశారు. ఆయన్ను మరోసారి క్రాస్ ఎగ్జామినేషన్ చేసేందుకు అవకాశం కల్పించాలని కోరారు. బీవీ శ్రీనివాస్‌రెడ్డి పిటిషన్‌ను సీబీఐ కోర్టు కొట్టివేసింది. సీబీఐ కోర్టు ఉత్తర్వులను ఆయన హైకోర్టులో సవాల్ చేశారు. దీనిపై స్పందించిన ధర్మాసనం.. సుప్రీంకోర్టు ఆదేశాల మేరకు సీబీఐ కోర్టు ఓఎంసీ కేసును వేగంగా విచారిస్తోందని తెలిపింది. ఈ దశలో సాక్షిని మరోసారి క్రాస్ ఎగ్జామినేషన్ చేసేందుకు అవకాశం ఇవ్వలేమని స్పష్టం చేసింది. బీవీ శ్రీనివాస్‌రెడ్డి పిటిషన్‌లో సరైన కారణాలు కూడా పేర్కొనలేదని తెలిపింది.

# రంగ రంగ వైభవంగా శివ కళ్యాణం

## శివ కళ్యాణం.. భక్తి పారవశ్యంబి బిహర హర మహాదేవ శంభో శంకర..... శివ నామస్మరణంతో మార్మోగిన రాజన్న సన్నది







**వేములవాడ:** దక్షిణ కాశీగా పేరుగాంచిన వేములవాడ శ్రీ రాజరాజేశ్వర స్వామి ఆలయంలో సోమవారం శ్రీ పార్వతి-రాజరాజేశ్వర స్వామి ల దివ్య కళ్యాణం అంగరంగా వైభవంగా కన్నుల పండుగగా నిర్వహించారు. వరుడు శ్రీ రాజరాజేశ్వర స్వామి, వధువు పార్వతి దేవి అమ్మవారిని మేళా తాళాలతో చైర్మన్ చాంబర్ ముందు ఏర్పాటుచేసిన ప్రత్యేక కళ్యాణ మండపంవరకు ఎదుర్కొలు నిర్వహించి వరుణి తరుపున ఆలయం ముఖ్య కార్యాచరణ అధికారి కె వినోద్ రెడ్డి వధువు తరుపున అర్చకులు పెళ్లి పెద్దలుగా వ్యవహరించగా, వరకట్నంగా 551 కోట్లు చెల్లిస్తామన్నారు. కన్యాదాతలుగా ఈశ్వర సురేష్- నాగలక్ష్మి దంపతులు వ్యవహరించారు. అంతకుముందు ధ్వజారోహణ కార్యక్రమం నిర్వహించారు. ఆలయ ప్రధాన అర్చకులు నమిలకొండ ఉమేష్ శర్మ అధ్వర్యంలో అభిజిత్ లగ్న మూహుర్తమున ఉదయం 10 .55 గంటల నుండి 12.05 గంటల వరకు వేద మంత్రోచ్చారలతో శ్రీ స్వామి వారి కళ్యాణం ఘనంగా జరిపించారు. పార్వతి







పరమేశ్వరుల కళ్యాణం జరుగుతుండగా శివ పార్వతులు ఒకరిపై ఒకరు తలంబ్రాలు పోసుకోని శివుడిని పెళ్లాడినట్లు స్మరించుకున్నారు.

శ్రీ పార్వతి రాజరాజేశ్వర స్వామిల దివ్య కళ్యాణ మహోత్సవానికి శ్రీ రాజరాజేశ్వర స్వామి దేవస్థానం తరపు ఆలయ ముఖ్య కార్యాచరణ అధికారి కె వినోద్ రెడ్డి, మున్సిపల్ కమిషనర్ అన్వేష్, అధికారులు మున్సిపల్ ఆఫీస్ నుండి మేళా తాళల మధ్య ఆలయంకు చేరుకుని స్వామి వారల కళ్యాణంకు పట్టు వస్త్రాలు సమర్పించారు. శ్రీ పార్వతి రాజరాజేశ్వర స్వామి ల దివ్య కళ్యాణం తిలకించడానికి రాష్ట్రం నలుమూలల నుండి వేలాదిగా భక్తులు శివపార్వతులు తరలివచ్చారు.

దీంతో రాజన్న ఆలయంతో పాటు ఆలయ పరిసరాలు భక్తులతో నిండిపోయింది. దాదాపు 2 గంటల పాటు జరిగిన కళ్యాణాన్ని భక్తులు అశక్తిగా తిలకించారు. ప్రధానంగా కళ్యాణం జరిగేటప్పుడు శివ పార్వతులు చేతిలో త్రిశూలం ను కదలిస్తూ, ఒకరిపై ఒకరు తలంబ్రాలు పోసుకుని తమ భక్తి పారవశ్యాన్ని చాటుకున్నారు.వేములవాడ రాజన్న సన్నిధానంలో జరిగే శివ కల్యాణానికి ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్, మంత్రి పొన్నం ప్రభాకర్ గౌడ్ సతీమణి మంజుల పట్టు వస్త్రాలు తలంబ్రాలు సమర్పించారు.

వేములవాడ శ్రీ రాజరాజేశ్వర స్వామి ఆలయంలో పార్వతి పరమేశ్వరుల కళ్యాణ మహోత్సవానికి భారీ సంఖ్యలో భక్తుల తరలివచ్చి తిలకించారు.హరహర మహాదేవ శంభో శంకర... శివ నామ స్మరణతో మార్మోగింది. భక్తులు శివ నామంతో తన్మయత్వం పొందారు. శివ కళ్యాణ మహోత్సవానికి ఆలయ అధికారులు ప్రత్యేక ఏర్పాటు చేశారు. ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా పోలీసులు ప్రత్యేక దృష్టితో బందో బస్తు నిర్వహించారు. వేములవాడ రాజన్న ఆలయంతో పాటు పరిసర ప్రాంతాల్లో భక్తజన సముద్రమైంది. శివ కళ్యాణం మహోత్సవం సందర్భంగా కళా ప్రదర్శనలు నిర్వహించారు.



న్యూస్-9 సామాజిక అవసరం...సామాన్యుడి ఆయుధం తెలుగు దినపత్రిక
www.news9-india.com
news9.india News9India_ news9telugudaily

## దళిత నాయకుల పట్ల దళిత ప్రజా ప్రతినిధుల పట్ల అనుచితంగా అమర్యాదగా మాట్లాడింది ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కాంగ్రెస్ పార్టీనే

**కెటిఆర్ సేన జిల్లా అధ్యక్షులు వీసం భరత్ రెడ్డి**



**భూపాలపల్లి :మర్చి 17,**మాజీ మంత్రి జగదీష్ రెడ్డి ఆయన స్పీకర్ పై ఏక వచనంతో ఎక్కడ కూడా మాట్లాడలేదని,ఈ సస్పెన్షన్ అక్రమం,అన్యాయం అని కెటిఆర్ సేన జిల్లా అధ్యక్షులు వీసం భరత్ రెడ్డి అన్నారుసభ సంప్రదాయాలు ఎక్కడ కూడా ఉల్లంగించలేదని కాంగ్రెస్ ప్రభుత్వ వైఫల్యాలను అసెంబ్లీ సాక్షిగా ప్రశ్నించినందుకు సస్పెండ్ చేశారని కాంగ్రెస్ నిరంకుశ విధానాలకు ఇదే నిదర్శనమని అదే విదంగా దళితులపట్ల గాని దళిత ప్రజా ప్రతినిధుల పట్ల గాని అనుచితంగా అమర్యాదగా మాట్లడింది కాంగ్రెస్ పార్టి అని ఇప్పుడున్న ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అని అదికారంలోకి వచ్చి 15 నెలలు గడుస్తున్నా ఇంకా మా బిఅర్ఎస్ పార్టి మిద ఏడవడం ఎందుకని ముందు ప్రజలకు ఇచ్చిన హామీలు నెరవేర్చండి అని మెము ఇంకా ప్రతిపక్షాల్లోనే ఉన్నామనే భ్రమలో కాంగ్రెస్ పార్టి ఉందని వారు విమర్శించారు అలాగె జగదీష్ రెడ్డి సస్పెన్షన్ ను ఎత్తివేయాలని డిమాండ్ చెశారు.

## ఎమ్మెల్సీ తీన్మార్ మల్లన్న బీసీ ఉద్యమానికి "వాడ బలిజ సేవా సంఘం మద్దతును" స్వాగతిస్తున్నాం


**వాడ బలిజ కులాన్ని రాష్ట్ర ప్రభుత్వం గుర్తించాలి.**
**అచ్చునూరి కిషన్**
**ఎమ్మెల్సీ తీన్మార్ మల్లన్న టీమ్ రాష్ట్ర కమిటీ సభ్యుడు.**
**దర్ర దామోదర్**
**వాడ బలిజ సేవా సంఘం రాష్ట్ర అధ్యక్షుడు.**



**ములుగు ప్రతినిధి మార్చి 17:**వెంకటాపురం మండల కేంద్రం'లో "వాడ బలిజ సేవా సంఘం" అధ్వర్యంలో సమావేశం ఏర్పాటు చేయడం జరిగింది. ఈ సమావేశానికి ఎమ్మెల్సీ తీన్మార్ మల్లన్న టీమ్ రాష్ట్ర కమిటీ సభ్యుడు అచ్చునూరి కిషన్ హాజరై మాట్లాడుతూ ఈ మధ్య కాలంలో రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన కులగణన లెక్కలను, కులాల వారిగా తెలియపరచి, తెలంగాణ రాష్ట్రం'లో గోదావరి పరివాహక ప్రాంతం అయిన భద్రాద్రి కొత్త్ గూడెం జిల్లా నుంచి మొదలు, ఆసిఫాబాద్ జిల్లా వరకు దాదాపు రెండు లక్షల పైచిలుకు జనాభా కలిగిన వాడ బలిజ కులస్తులు ఉన్నారని, రాష్ట్ర ప్రభుత్వం వారిని గుర్తించి అందుకో వాలని, ప్రభుత్వం'లో వారికి రావాల్సిన వాటాను జనాభా ప్రాతిపదికన కేటాయించాలని,అలాగే ఎమ్మెల్సీ తీన్మార్ మల్లన్న చేస్తున్న బీసీ ఉద్యమానికి వాడ బలిజ సేవా సంఘం సంపూర్ణ మద్దతు" తెలియ జేస్తుదని దర్ర దామోదర్ తెలిపారు అతి త్వరలో వెంకటాపురం మండల కేంద్రము'లో వాడ బలిజ సేవా సంఘం అధ్వర్యంలో భారీ సభ ఏర్పాటు చేసి ఎమ్మెల్సీ తీన్మార్ మల్లన్న'ను ఆహ్వానిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో వాడ బలిజ సేవా సంఘం రాష్ట్ర అధికార ప్రతి నిధి తోట మల్లికార్జున్, రాష్ట్ర ఉపాధ్యక్షులు గంగూరి రమణయ్య, గార ఆనంద్, రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ బొల్లె భాస్కర్, ముత్తబోయిన ప్రసాద్, బొల్లె రమేష్, విక్రమ్, రజీనికాత్, నాగరాజు పాల్గొన్నారు.

## తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పై అనుచిత వ్యాఖ్యలు చేసిన వారిపై కఠిన చర్యలు తీసుకోవాలి

**వెంకటాపూర్ పోలీస్ స్టేషన్లో పిటిషన్ ఇచ్చిన**
**ఎన్ ఎస్ యు ఐ**
**జిల్లా, మండల అధ్యక్షులు కోటి, పవన్**




**ములుగు ప్రతినిధి మార్చి 17** రాష్ట్ర మంత్రి ధనసరి అనసూయ సీతక్క ఆదేశాల మేరకు జిల్లా అధ్యక్షుడు పైడాకుల అశోక్ సూచనల ప్రకారం తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఫోటోలు, ప్రకటనలు, వీడియోలను మార్ఫింగ్ చేయడం ఎడిట్ చేసిన నకిలీ వీడియోలను సృష్టించి, అతని పేరు ప్రతిష్టలను కించపరచడం కోసం సోషల్ మీడియాలో ఇటీవల కాలంలో ప్రచారం చేస్తు అచ్యుత వాక్యాలు చేస్తున్న నేరస్థులపై కఠిన చర్యలు చట్టప్రకా రం తీసుకోవాలని వెంకటాపూర్ ఎస్సై ని కలిసి ఎన్ ఎస్ యు ఐ అధ్యక్షుడు పూసల పవన్ ఆధ్వర్యంలో ఎన్ ఎస్ యు ఐ. జిల్లా అధ్యక్షుడు రాతపూర్వకంగా పిటిషన్ ఇచ్చారు. ఈ కార్యక్ర మంలో జిల్లా, మండల గ్రామాల, ఎన్ ఎస్ యు ఐ. నాయకులు తదితరులు పాల్గొన్నారు

# మాదిగ దండోరా నిరాహార దీక్షను ప్రారంభించిన

## విహెచ్ పిఎస్ ములుగు జిల్లా అధ్యక్షులు బానోత్ భద్రు నాయక్





**ములుగు ప్రతినిధి మార్చి 16**గోవింధరావుపేట మండల కేంద్రంలో జాతీయ రహదారి దుంపెల్లి గూడెం జాంక్షన్ లో ఏర్పాటు చేసిన ఎం ఆర్ పిఎస్ / ఎం ఎస్ పి ములుగు జిల్లా ప్రధాన కార్యదర్శి కల్లేపల్లి రమేష్ మాదిగ అధ్యక్షతన ఏర్పాటు చేసిన దీక్షా శిబిరాన్ని ఉద్దేశించి ఉద్యమ నేతలు, ముఖ్య అతిదు లైన విహెచ్ పి ఎస్ ములుగు జిల్లా అధ్యక్షులు బానోత్ భద్రు నాయక్ దండోరా జాతీయ నేత దళిత రత్న అవార్డు గ్రహీత నెమలి నర్సయ్యమాదిగ దీక్షా శిబిరములో ఉద్యమకారులను ఉద్దేశించి మాట్లాడుతూ ఎస్సీల వర్గీకరణ అమలు చేయకపోతే గ్రూప్ 1 గ్రూప్ 2 గ్రూప్ 3 నియామకలో మాదిగ, మాదిగ ఉప కులాలకు తీవ్ర నష్టంముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రభుత్వం వర్గీకరణ అమలు చేయకుండా గ్రూప్ 1 గ్రూప్ 2 గ్రూప్ 3 ఉద్యోగ నియమకాలు చేపడితే మాదిగలు తీవ్రంగా నష్టపోతారని అన్నారు ఎస్సీల వర్గీకరణ కోసం మాదిగలు పద్మ శ్రీ మంద కృష్ణమాదిగ నాయకత్వంలో చేసిన పోరాటం ఉద్యోగాల కోసం అని అలాంటిది వర్గీకరణ అమలు చేయకుండా ఉద్యోగ నియామకాలు చేపడితే మాదిగలకుఏం న్యాయం జరుగుతుందని రేవంత్ రెడ్డి ప్రభుత్వాన్ని ప్రశ్నించారు.ఆగమేఘాల మీద అసెంబ్లీ లో బిల్లు పెట్టిన షెడ్యూల్డు కులాల వర్గీకరణ జాబితాలో తక్కువ జనాభా కలిగి ఎక్కువ ఉద్యో గాలు పొందిన కులాలు ఏ గ్రూపు కలిగి ఉండడం సి గ్రూపులో దేశంలోనే అన్ని రంగాలలో అభివృద్ధి పొందిన మాల కులంలో ఉంచిన నేతాకానీ కులాన్ని ప్రత్యేకంగా గ్రూపును కేటాయించకుండా తప్పుల తడక ఉన్నటువంటి ఎస్ సి వర్గీకరణ నివేదిక ను సరి చేయకుండానే గ్రూప్ 1 గ్రూప్ 2 గ్రూప్ 3 గ్రూప్ 4 నియామక ఫలితాలు రాష్ట్ర ప్రభుత్వం ప్రకటించడం అంటే మాదిగ మాదిగ ఉపకులాల ప్రజలను ఇంకా పదేళ్ల పాటు ఉన్నత ఉద్యోగ రంగంలోకి రాకుండా కాంగ్రెస్ పార్టీ కుట్రను ప్రజలు ప్రజా స్వామిక వాదులు గమనిస్తూన్నరని మాదిగ ఉపకులాల ప్రజలు చైతన్యంతో హక్కుల ఉద్యమాన్ని కొనసాగించాలని కోరారు. ముమ్మాటికి మాదిగలకు మాదిగ ఉపకులాలకు, నేతకాని కులానికి, ప్రత్యేకంగా రేవంత్ రెడ్డి ప్రభుత్వం తీవ్ర నష్టం చేస్తుందని దీనిని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రభుత్వం మాదిగలు, పద్మ శ్రీ మంద కృష్ణమాదిగ గారు చేస్తున్నా పోరాటాన్ని అర్థం చేసుకొని వెంటనే గ్రూప్ 1 , 2 , 3 నియామకాలలో వర్గీకరణ అమలు చేసి మాదిగ మాదిగ ఉప కులాలకు రావాల్సిన ఉద్యోగాలు వచ్చేలా చూడాలని ముఖ్య మంత్రిని డిమాండ్ చేశారు. ఇప్పటికే ప్రభుత్వం వర్గీకరణ లేకుండా డీఎస్సీ ఉపాధ్యాయుల నియామకాల్లో వర్గీకరణ అమల్లో లేకపోవడంతో మాదిగలకు 11 వందల ఉద్యోగాలు రావలసి ఉండగా మాదిగలకుమాదిగ ఉప కులాలకు కేవలం 300 నుంచి 400 వరకు మాత్రమే ఉద్యోగాలు వచ్చి దాదాపు 700 ఉద్యోగాలు మాదిగలు నష్టపోయారని అణగారిన జాతులను అట్టడుగుకు నెట్టి వేసే కుట్రలను మాదిగ దండోరా గమనిస్తుందని ఇలాంటి చర్యలు ప్రభుత్వం మానుకొని మాదిగల పక్షాన నిలబడి న్యాయం చేయాలని కోరుచున్నాం దీక్షా శిబిరంనకు విచ్చేసి మద్దతు ప్రకటించిన యన్ హెచ్ ఆర్ సి జాతీయ మానవ హక్కుల కమిటీ ములుగు జిల్లా ప్రధాన కార్యదర్శి సన్నగుండ్ల వెంకటేశ్వర్లు, దీక్షలో ఉద్యమకారులు ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షులు యనగంధుల మొగిలిమాదిగ, మండల కార్యదర్శి జంగిడి ప్రకాశ్ మాదిగ గోవిందరావుపేట గ్రామ బూత్ అధ్యక్షులు కేశపాక కార్తీక్ మాదిగ, మాదిగ డప్పు కళ మండలి మండల నాయకులు జన్ను సాంబయ్యమాదిగ, కొత్తపల్లి నరేష్ మాదిగ, గోపీదాస్ చిన్న సారయ్యమాదిగ, తెలంగాణ ఉద్యమ కారుల సీనియర్ నాయకులు యన్హెచ్ఆర్సి మండల అధ్యక్షులు కొండి రమేష్ మహాజన్ ఎం ఎస్ పి మండల అధ్యక్షులు పసుల భద్రయ్య మాదిగ, ఎల్ హెచ్ పి ఎస్ మండల నాయకులు అజ్మీరా రాములు నాయక్ తదితరులు పాల్గొన్నారు

# ఈ బడ్జెట్ సమావేశాల్లోనే ఆశాలకు ఫిక్స్ వేతనం 18 వేల రూపాయలు ప్రకటించాలి:లేకపోతే సమ్మె తప్పదు





**ఆశా వర్కర్స్ యూనియన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఆర్ నీలాదేవి ములుగు**

**ములుగు ప్రతినిధి మార్చి 17** తెలంగాణ రాష్ట్రంలో ఇప్పుడు జరుగుతున్న బడ్జెట్ సమావేశాల్లోనే ఆశ వర్కర్లకు కాంగ్రెస్ పార్టీ తన ఎన్నికల మేనిఫెస్టోలో పెట్టిన విధంగా 18 వేల రూపాయల ఫిక్స్ వేతనం వెంటనే ప్రకటించాలని ములుగు మండల తహసిల్దార్ విజయభాస్కర్ కి సిఐటీ యు ఆధ్వర్యంలో వినతిపత్రం అందజేయడం జరిగింది.ఈ సందర్భంగా హర్షవర్కర్స్ యూనియన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఆర్ నీలాదేవి మాట్లాడుతూ ఆఆశా వర్కర్స్ యూనియన్ రాష్ట్ర కమిటీని పిలుపు మేరకు ములుగు జిల్లాలో 9 మండలాల తాసిల్దార్ కార్యా లయం ముందు ధర్నా చేసి 9 మంది తహసీల్దారులకు వినతి పత్రం ఇవ్వడం జరిగిందని అన్నారు.ప్రభుత్వం ఆశా వర్కర్లకు ఫిక్స్ వేతనం అనేది నిర్ణయించేసి ఇవ్వకుండా పారితో షికాల పేరుతో శ్రమ దోపిడీ చేస్తుందని అన్నారు. గతంలో హెల్త్ కమిషనర్ గారితో చర్చలు సందర్భంగా ప్రమాద బీమా కల్పి స్తామని ఇంత వరకు ఇవ్వలే దని అన్నారు. పిఎఫ్ ఈఎస్ఐ సౌకర్యం కల్పిం చాలని అన్నారు. ఆశా కుటుంబ సభ్యులకు హెల్త్ కార్డులు జారీ చేయాలనీ. ఎల్సిడి సి,, పోలియో ఎన్ సి డి తదితర సర్వేల డబ్బులు వెంటనే చెల్లించా లని డిమాండ్ చేశారు. అర్హులైన వారిని ఏఎన్ఎంలుగా ప్రమోషన్ ఇవ్వాలని అన్నారు.గత ప్రభుత్వంలో పెండింగ్లో ఉన్నా 6 నెలల పిఆర్సి వెంటనే ఇవ్వాలని అన్నారు. ఈ అసెంబ్లీ సమావేశాలలో ఫిక్స్ వేతనం ప్రకటిం చకపోతే రాష్ట్ర వ్యాప్త ఆందోళనలు చేపడతామని అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షురాలు చుంచు మంజుల, కవిత, గుండెబోయిన రమాదేవి, రేణుక, సభిత,పద్మ, అరుణ,జ్యోతి,సుజాత, యశోద,సునీత. ధనలక్ష్మి. ఈశ్వరి. స్వర్ణశ్యామల పాల్గొన్నారు.

# విద్యార్థులకు ఆర్టిఫిషియల్ ఇంటలిజెన్స్ ద్వారా సులభతర విద్యా బోధన





**జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్.**
**పైలెట్ ప్రాజెక్టు కింద**
**నేటి నుండి జిల్లాలోని 05 ప్రాథమిక పాఠశాలలో ఏఐ ద్వారా విద్య బోధన ప్రారంభం.**
**గోవిందరావు పేట మండలం మండల పరిషత్ ప్రాథమిక పాఠశాల చల్వాయి లో ఏఐ ద్వారా బోధనను ప్రారంభించిన కలెక్టర్.**

**ములుగు ప్రతినిధి మార్చి 17 :**ప్రాథమిక ప్రభుత్వ పాఠశాలల్లో ఆర్టిఫిషియల్ ఇంటలిజెన్స్ కృత్రిమ మేధను వినియోగిస్తూ సులభతరంగా విద్యార్థులకు విద్యాబోధన అందిస్తు న్నట్లు జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్. తెలిపారు. సోమవారం గోవిందరావు పేట మండలం చల్వాయి మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలలో ఏర్పాటుచేసిన ఆర్టిఫిషియల్ ఇంటలిజెన్స్ (కృత్రిమ మేధ)తో విద్య బోధనను జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్. ప్రారంభించారు.ఈ సందర్భంగా విద్యార్థులు కంప్యూటర్లో చేస్తున్న తెలుగు,ఆంగ్లానికి సంబంధించిన ప్రమాణాలను పరిశీలించారు.గణితంలో సంఖ్యా భావనలు కూడికలు, తీసివేతలు, గుణకారాలు, బాగాహారాలు, తెలుగులో విద్యార్థులు చేస్తున్న ప్రమాణాలను కలెక్టర్ పరిశీలించి తగు సూచనలు చేశారు.
ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ సాంకేతిక పరిజ్ఞానాన్ని అందిపుచ్చుకునేందుకు ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ తో ప్రభుత్వ పాఠశాలలో విద్య బోధన చేసేందుకు రాష్ట్ర ప్రభుత్వం చర్యలు తీసుకుందన్నారు. అందులో భాగంగా పైలెట్ ప్రాజెక్టు కింద ఈరోజు జిల్లా వ్యాప్తంగా 05 ప్రభుత్వ పాఠశాలలో ఏఐ సహకారంతో వర్చువల్ రియాల్టీ విధానములో పాఠాలు చెప్పేలా ప్రారంభించుకున్నామని అన్నారు. ప్రభుత్వ పాఠశాలల్లో చదివే 3 నుండి 5 తరగతి విద్యార్థులకు కనీస విద్య ప్రమాణాలు, అభ్యాసన సామర్థ్యాలను పెంచే లక్ష్యంగా ఏఐ ద్వారా బోధిస్తున్నట్లు తెలిపారు. దీనిపై ఆయా పాఠశాలల ప్రధానోపాధ్యాయులు ఉపాధ్యాయులకు శిక్షణ కూడా ఇవ్వడం జరిగిందన్నారు. ఇప్పటికే ఆరు జిల్లాల్లో పైలెట్ ప్రాజెక్టుగా కార్యక్రమాన్ని ప్రారంభించగా అక్కడ మంచి ఫలితాలు ఇచ్చినందున రాష్ట్రంలోని మిగతా జిల్లాలతో పాటు ములుగు జిల్లాలో కూడా ఈరోజు నుండి అమలు చేస్తున్నట్లు తెలిపారు. పదవ తరగతి విద్యార్థులతో ఇష్ట గోష్టి.విద్యార్థులు లక్ష్యసాధన కై శ్రమించాలి.భయం వీడి.. పట్టుదలతో చదవాలి.మంచి ఫలితాలతోనే ఉన్నత అవకాశాలు.ఎస్ ఎస్ సి పరీక్షలు జీవితానికి టర్నింగ్ పాయింట్.పదవ తరగతి పరీక్షలకు వచ్చే 4 రోజులు చాలా ముఖ్య మైనవి - బాగా చదవాలి. ప్రభుత్వం అందిస్తున్న సదుపాయాలను సద్వినియోగం చేసుకోవాలి. 10వ తరగతిలో 100% ఫలితాలు సాధించాలి.విద్యార్థుల స్టడీ అవర్స్ ను పరిశీలించి కలెక్టర్. పదవ తరగతి విద్యార్థుల స్టడీఅవర్స్ను పరిశీలించి విద్యార్థులను ప్రోత్సహించి,పదవ తరగతిలో 100% ఫలితాలు సాదించాలని జిల్లా కలెక్టర్ అన్నారు.ఈ సందర్భంగా కలెక్టర్ పదవ తరగతి విద్యార్థులతో మాట్లాడుతూ పరీక్షలు అంటే భయం వీడి పట్టుదలతో చదవి మెరుగైన ఫలితాలు సాధించాలని తల్లిదండ్రులకు,తమఊరికి, ఉపాధ్యాయులకు మంచి పేరు తేవాలని అన్నారు. విద్యార్థులు కష్టపడి చదవడం వల్ల మంచి ఫలితాలు సాధించవచ్చునీ తద్వారా లక్ష్యం మేరకు ఉద్యోగాలు సాధించే అవకాశం ఉంటుందని అన్నారు. విద్యార్థుల స్టడీ అవర్స్ తీరును గమనించి ఉపాధ్యాయులను అభినందించారు. విద్యార్థులతో మాట్లాడుతూ భయం వీడాలని, పరీక్షల సమయంలో మానసిక ఆందోళన పడవద్దని పరీక్షలు ప్రశాంత వాతావరణంలో రాయా లని లక్ష్యంతో చదివి తల్లిదండ్రుల కలల సహకారాన్ని నిలబెట్టా లని ఆకాంక్షించారు. విద్యార్థులకు అందుతున్న సౌకర్యాలు, సమస్యలను అడిగి తెలుసుకున్నారు.విద్యార్థులతో కలెక్టర్ ఇస్తా గోష్టిగా మాట్లాడారు. విద్యార్థులకు పలు ప్రశ్నలు అడిగి తెలుసు కొని వారి సామర్థ్యాన్ని పరిశీలించారు. ప్రభుత్వ పరంగా వారికి అందించిన పాఠ్య పుస్తకాలు, నోట్ పుస్తకాలు, ఇతర వసతులను పరిశీలించారు. ప్రభుత్వం కల్పిస్తున్న సౌకర్యాలను విద్యార్థులు సద్వినియోగం చేసుకొని మంచి ఫలితాలు సాధించాలని సూచించారు.పాఠశాలలో సిబ్బంది నిరంతరం అప్రమత్తంగా ఉండాలని,నిర్లక్ష్యంగా వ్యవహరించవద్దని సూచించారు. అనంత ́రం జెడ్పిహెచ్ ఎస్, కె జి వి బి స్కూలు విద్యార్థిని విద్యార్థులకు ఉచిత కంటి అద్దాల పంపిణీ చేసి కలెక్టర్ మాట్లాడుతూ విద్యార్థినీ విద్యార్థులు కంటి లోపం లేకుండా ఉండాలంటే సమీకృత ఆహారమును తీసుకోవాలని ఎక్కువగా ఫ్రూట్స్ క్యారెట్స్ తీసుకొని ఆరోగ్యమును జాగ్రత్తగా ఉన్నట్లయితే ప్రతి కాంపిటీషన్లో సులభంగా విజయం సాధించవచ్చునని తెలిపినారు.ఈ కార్యక్రమంలో డి ఈ ఓ పాణిని, డా. శ్రీనివాస్, డా. జయ ప్రద,ఎం ఈ ఓ దివాకర్, ఎంపిడిఓ జవహర్ రెడ్డి, తహసిల్దార్ సృజన్, ఏఎంఓ మల్లారెడ్డి, ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయులు హట్కర్ సమ్మయ్య, చల్వాయి ప్రాథమిక పాఠశాల అమ్మ ఆదర్శ పాఠశాల చైర్మన్ ముంజల విజయ, ఉన్నత పాఠశాల చైర్మన్ తెల్ల హరిత ఉపాధ్యాయులు, విద్యార్థినీ, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# ములుగులో 8 వరోజుకు చేరిన ఎమ్మార్పీఎస్,ఎంఎస్పి నిరసన దీక్షలు

**మంద కృష్ణ మాదిగ త్యాగానికి నిలువెత్తు నిదర్శనం**
**ముప్పై ఏళ్ల ఎమ్మార్పీఎస్ ఉద్యమం**
**ఎస్సీ వర్గీకరణ జరిగితేనే మాదిగల బతుకుల్లో వెలుగులు.**





**ములుగు ప్రతినిధి మార్చి 17** ములుగు జిల్లా కేంద్రంలో ఎమ్మార్పీఎస్ ములుగు మండల అధ్యక్షుడు కోతి కార్తీక్ మాదిగ ఆధ్వర్యంలో 8 వ రోజు నిరసన దీక్ష కార్య క్రమాన్ని నిర్వహించగా, ఈ కార్య క్రమానికి నిరసన దీక్షను పూలమాలవేసి ప్రారంభించిన గుగ్గిళ్ళ సాగర్ మాదిగ ములుగు మాజీ సర్పంచ్ ఎంఆర్పిఎస్ మొదటి తరం నాయకులు. ఈ దీక్ష శిబిరానికి ముఖ్య అతిథులుగా విచ్చేసిన ఇరుగు పైడి మాదిగ చతిస్గడ్ రాష్ట్ర ఇన్చార్జి ఎంఎస్పీ జాతీయ నాయకులు నిరసన దీక్షను ఉద్దేశించి మాట్లాడుతూ,ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షులు మంద కృష్ణ మాదిగ తన జీవితాన్ని త్యాగం చేసి రాజకీయ పార్టీలు ఆఫర్ చేసిన పదవులు,టికెట్లు తీసుకోకుండా స్వతంత్రంగా ఉండి ఎన్నో కష్ట,నష్టాలు ఎదుర్కొని మాదిగల కోసం రాజీపడకుండా పోరాటం చేయడం వల్లనే ముప్పై ఏళ్లుగా ఎమ్మార్పీఎస్ ఉద్యమం నిలబడిందని దాని వల్లనే ఎస్సీ వర్గీకరణ స్వప్నం సాకారం అవుతుందని గుగ్గిళ్ళ సాగర్ మాదిగ, ఇరుగుపై మాదిగలు అన్నారు.ఎమ్మార్పీఎస్ ఆద్వర్యంలో ఎస్సీ వర్గీకరణ కోసం గత కొన్ని రోజులుగా ములుగు జిల్లా కేంద్రంలో నిరాహార దీక్షలు చేయడం జరుగుతుంఅని అన్నారు.ఎస్సీ వర్గీకరణ మాదిగల 70 ఏళ్ల ఆకాంక్ష అని అన్నారు. వర్గీకరణ లేకపోవడం వల్లనే మాదిగ జాతి విద్యా, ఉద్యోగాల్లో తీవ్రంగా నష్ట పోయిందని అన్నారు. కావున ఎస్సీ వర్గీకరణ సాధించడమే లక్ష్యంగా మంద కృష్ణ మాదిగ ఎమ్మార్పీఎస్ ఉద్యమాన్ని ప్రారంభించారు. ఈ ఉద్యమాన్ని దెబ్బ తీయాలని పాలకులు ఎన్నో కుట్రలు చేసిన వాటన్నిటినీ ఛేదించి ముప్పై ఏళ్లుగా ఎమ్మార్పీఎస్ ఉద్యమాన్ని మంద కృష్ణ మాదిగ కాపాడుకున్నారని అన్నారు. కొంతమంది జాతి ద్రోహులు ఇప్పటికీ పాలకులు విదుల్చితున్న ఎంగిలి మెతుకులకు ఆశపడి మంద కృష్ణ మాదిగ మీద విమర్శలు చేస్తున్నారని అన్నారు.జాతి ద్రోహులకు మాదిగ జాతే సమాధానం చెప్తుందని అన్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అసెంబ్లీలో ఇచ్చిన మాటకు కట్టుబడి అన్ని ఉద్యోగ నోటిఫికేషన్ లకు ఎస్సీ వర్గీకరణను వర్తింప జేయాలని డిమాండ్ చేశారు.ఎస్సీ వర్గీకరణ చట్టాన్ని అసెంబ్లీలో బిల్లు ఆమోదించి తక్షణమే అమలులోకి తీసుకురావాలని డిమాండ్ చేశారు.ఎస్సీ వర్గీకరణ జరిగేంత వరకు ఉద్యమం ఆగదని స్పష్టం చేశారు.ఈ కార్యక్రమంలో ఎంఎస్పి పార్టీ ములుగు జిల్లా అధ్యక్షులు మడిపల్లి శ్యాంబాబు మాదిగ,ఎమ్మెస్పీ పార్టీ జిల్లా అధికార ప్రతినిధి గజ్జల ప్రసాద్ మాదిగ ఎంఎస్పి పార్టీ జిల్లా ఉపాధ్యక్షులు మరాఠీ రవీందర్ మాదిగ,ఎమ్మెస్పీ పార్టీ జిల్లా కార్యదర్శి కాడపాక శ్యామ్ మాదిగ, వి హెచ్ పి ఎస్, వికలాంగుల హక్కుల పోరాట సమితి రాష్ట్ర నాయకులు, కొడారి సాంబయ్య మాదిగ,ఎమ్మార్పీఎస్ జిల్లా అధికార ప్రతినిధి గజ్జల్ల ప్రశాంత్ మాదిగ ఎమ్మార్పీఎస్ ములుగు జిల్లా నాయకుల రొంటాల బిక్షపతి మాదిగ, ఎంఎస్పి పార్టీ ములుగు మండల అధ్యక్షుడు దూడపాక రాజు మాదిగ, ఎమ్మార్పీఎస్ ఎంఎస్పీ మండల నాయకులు పెండాల సుందర్ మాదిగ, కవ్వంపెల్లి బాబు మాదిగ, ఎమ్మార్పీఎస్ నాయకులు రత్నం దామోదర్ మాదిగ తదితరులు పాల్గొన్నారు.

# నిరుద్యోగులకు అదిరిపోయో న్యూస్.. రూ.3 లక్షలు ఎకౌంట్ లోకి..

**తెలంగాణ:** తెలంగాణలోని ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీ నిరుద్యోగ యువత కోసం తీసుకొచ్చిన రాజీవ్ యువ వికాసం పథకాన్ని అసెంబ్లీ ప్రాంగణంలో సీఎం రేవంత్ రెడ్డి ప్రారంభించారు. ఈ పథకంలో భాగంగా ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీ యువతకు గరిష్టంగా రూ.3 లక్షల వరకు రుణాలివ్వనుంది సర్కార్. మార్చి 17 నుంచి ఏప్రిల్ 5 వరకు రాజీవ్ యువ వికాసం దరఖాస్తులు ప్రారంభం కానున్నాయి. ఏప్రిల్ 6 నుంచి మే31 వరకు దరఖాస్తులు పరిశీలించి లబ్ధిదారులను ఎంపిక చేయనుంది. తెలంగాణ ఆవిర్భావ దినోత్సవం రోజున రుణాలు మంజూరు చేయనుంది ప్రభుత్వం. 5 లక్షల మంది యువతకు రూ 6 వేల కోట్లు ఇవ్వనుంది. ఈ పథకం కింద ఎస్సీ, ఎస్టీ, బీసీలతో పాటు మైనార్టీ నిరుద్యోగ యువతకు ప్రభుత్వం గరిష్టంగా 3 లక్షల వరకు స్వయం ఉపాధి రుణాలు ఇవ్వనుంది. కేటగిరి 1,2,3 వారీగా రుణాలివ్వనుంది. కేటగిరీ 1 కింద రూ.లక్ష వరకు లోన్ 80 రాయితీ ఉంటుంది. కేటగిరి 2 కింద రూ.2లక్షల వరకు రుణం 70 శాతం రాయితీ, కేటగిరి 3 కింద రూ. 3 లక్షల లోపు రుణం 60 శాతం రాయితీతో ఇవ్వనుంది. జిల్లా కలెక్టర్ల పర్యవేక్షణలో మండల స్థాయిలో అధికారుల కమిటీ లబ్ధిదారులను ఎంపిక చేసి ఫైనల్ జాబితా ప్రకటిస్తుంది. రాష్ట్రవ్యాప్తంగా 5 లక్షల మందికి రాజీవ్‌యువ వికాసం పథకం అమలు చేస్తే.. ప్రతి అసెంబ్లీ నియోజకవర్గానికి సగటున 4,200 మందికి లబ్ధి చేకూరనున్నట్లు తెలుస్తోంది.

# నయా మాల్.. పవర్‌ఫుల్.. పవర్‌బీట్స్!



వర్కౌట్ చేసేవాళ్లను సంగీతం మరింత ఉత్సాహపరుస్తుంది. కానీ, చెవిలో బాగా ఫిట్ అవ్వని ఇయర్‌బడ్స్ వల్ల మ్యూజిక్ వింటూ వర్కౌట్స్ చేయాలంటే ఇబ్బందిగా ఉంటుంది. అలాంటి వాళ్లకోసం పవర్‌బీట్స్ ప్రో 2 వచ్చేసింది. మార్కెట్లో ఇప్పటికే స్పోర్ట్స్ ఇయర్‌బడ్స్ చాలా ఉన్నాయి. కానీ, పవర్‌బీట్స్ ప్రో 2 ప్రత్యేకత ఏమిటంటే.. ఆపిల్ H2 చిప్. దీంతో మరింత క్లియర్ సౌండ్, స్టేబుల్ కనెక్టివిటీతో మ్యూజిక్ వినొచ్చు. హుక్ టైప్ డిజైన్‌తో వచ్చే ఈ ఇయర్‌బడ్స్ చెవిని గట్టిగా పట్టుకుంటాయి.

# చిరునవ్వుతో సేవ చేద్దాం,అవసరార్థులకు చేయూతనిద్దాం

# లయన్స్ ఇంటర్నేషనల్ పూర్వ డైరెక్టర్ కె.జి. రామకృష్ణమూర్తి

**ఘనంగా 'సంకల్ప నివేదితం' జిల్లా మహాసభ**
**లయన్స్ ఇంటర్నేషనల్ 320f 2025-26 రథసారదులుగా**
**డాక్టర్ ఆర్య సుధాకర్ రెడ్డి హరికిషన్ రెడ్డి**







**ములుగు ప్రతినిధి మార్చి 17** :మానవ సేవయే మాధవ సేవగా భావిస్తూ ప్రతిఒక్కరూ చిరునవ్వుతో సేవలు చేయాలని, సేవా భాగ్యం గొప్ప వరంగా స్వీకరించాలని లయన్స్ అంతర్జాతీయ పూర్వ డైరెక్టర్ లయన్ కె.జి.రామకృష్ణమూర్తి అన్నారు. ఆదివారం మడికొండలోని రెడ్డి కన్వెన్షన్ హాల్ వేదికగా నేత్రపర్వంగా జరిగిన 320 ఎఫ్ జిల్లా 9 వ కన్వెన్షన్ కు జిల్లా గవర్నర్ కుందూరు వెంకట్‌రెడ్డి అధ్యక్షత వహించారు. సంకల్ప నివేదితం మహాసభ లో కోయంబత్తూరు కు చెందిన లయన్ కె. జి. రామకృష్ణమూర్తి ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు.ఈ సంధర్బంగా ఆయన గతస్మృతులను గుర్తు చేస్తూ గతంలో మల్టిపుల్ చైర్మన్ గా సేవ చేసిన దివంగత లయన్ పి. జనార్ధన్ రెడ్డి, కీ. శే. పూర్వజనార్ధద్దాయిలో వరంగల్ ఉమ్మడి జిల్లాలతో కూడిన 320 ఎఫ్‌కు ఎంతో గొప్ప పేరుందని కొనియాడారు. వెంకట్‌రెడ్డి నాయకత్వంలో చారిటబుల్ కంటి ఆస్పత్రితో పాటు ఇతర అవసరార్థులకు నిర్వహించిన సేవలు వెలకట్టలేనివన్నారు. జిల్లా గవర్నర్ వెంకట్‌రెడ్డి అధ్యక్షోపన్యాసం చేస్తూ రిటెన్షన్‌ల ను మినహాయిస్తే 600 మంది కొత్త సభ్యులు, 6 నూతన క్లబ్‌లతో ఈ ల యనిస్టిక్ సంవత్సరం ఇప్పటి వరకు విజయవంతంగా పూర్తి చేశామన్నారు. జిల్లాలో మహబూబాబాద్, జనగామ, తొర్రూరు,హనుమకొండలో ఆరు సదస్సులను లక్ష్యాలకను గుణంగా నిర్వహింపజేసుకున్నామన్నారు.

**కనులపండుగలా బ్యానర్ ప్రజంటేషన్**

వరంగల్ ఉమ్మడి జిల్లాలోని 70 లయన్స్ క్లబ్‌ల నాయకులు, ప్రతినధులు నిర్వహించిన బ్యానర్ ప్రజెంటేషన్ రెండు గంటల పాటు నేత్రపర్వంగా కొనసాగింది. చైర్మన్ పిడిజి ముచ్చ రాజిరెడ్డి ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో డీజేలో ఉర్రూతలూ గించేలా వస్తున్న పాటలకు అనుగుణంగా స్టెప్పులేస్తూ, పాటలకు అనుగుణంగా ఆహార్యంతో, చేతితో ఆయా క్లబ్బులు చేపట్టిన సేవా కార్యక్రమాల ప్లకార్డులను ప్రదర్శిస్తూ కొనసాగింది. చేర్యాల,తొర్రూర్ క్లబ్‌లు ప్రదర్శించిన బ్యానర్ ప్రజంటేషన్స్ ప్రత్యేక ఆకర్షణగా నిలిచి బహుమతులనందుకున్నాయి.

**నూతన గవర్నర్‌గా డాక్టర్ ఆర్య**

వచ్చే 2025-26 లయనిస్టిక్ సంవత్సరానికి 320 ఎఫ్ జిల్లా గవర్నర్ లయన్స్ క్లబ్ ఆఫ్ ఆత్మీయ వరంగల్‌కు చెందిన డాక్టర్ చంద్రశేఖర్ ఆర్య, మొదటి జిల్లా గవర్నర్‌గా లయన్స్ క్లబ్ ఆఫ్ హనుమకొండ థౌజండ్ పిల్లర్స్ కు చెందిన నరహరి సుధాకర్ రెడ్డిలు ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. కాగా, ప్రతిష్ఠాత్మక సెకండ్ వైస్ డిస్ట్రిక్ట్ గవర్నర్‌కు పి. హరికిషన్‌రెడ్డి, రేవూరి రమణా రెడ్డి, డాక్టర్ అజిత్‌కుమార్‌లు పోటీ పడగా పుట్ట హరికిషన్ రెడ్డి విజయం సాధించాడు.కార్యక్రమంలో మల్టిపుల్‌నాయకులు నరేం దర్‌రెడ్డి, దీపక్ భట్టాచార్య, ఆవుల గోపాల్‌రావు, పూర్వ చైర్మన్ ప్రొఫెసర్ వి.గోపాల్‌రెడ్డి,ప్రస్తుత కార్యదర్శి ఎన్ వెంకటేశ్వర్‌రావు, జిల్లా పీడీజీలు డాక్టర్ కె.సుధాకర్‌రెడ్డి, డాక్టర్ కె.రాజేందర్‌రెడ్డి, పొట్లపల్లి శ్రీనివాస్ రావు, కన్నా పరశురాములు, ముచ్చ రాజి రెడ్డి, బి.లక్ష్మీనర్సింహారావు,జాన్‌బన్నీ,డా లవకుమార్ రెడ్డి, తదిత రులు పాల్గొన్నారు. నివేదిత సంకలనం ఆహ్వాన సంఘం పక్షాన చైర్మన్ వద్దిరాజు గణేష్ స్వాగతం పలికిన ఈ కార్యక్రమంలో కటంగూరు రామ్‌గోపాల్‌రెడ్డి,పెండెం వేణుమాధవ్,టి. నరేందర్, సిరికొండ భాస్కర్ రావు, పెద్ది రేవతి, త్రివేణిరెడ్డి, తాడూరి రేణుక, నెల్లుట్ల రమాదేవి, వీణావాణి తదితరులు పాల్గొన్నారు.

# రైతులందరికీ ఎన్నికల ముందు హామీ ఇచ్చినట్లుగా రుణమాఫీ చేయాలి

**మొక్కజొన్న రైతులకు నష్టపరిహారం ఇవ్వాలని.**
**సన్నధాన్యం బోనస్ చెల్లించాలని.**
**తెలంగాణ రాష్ట్ర రైతు సంఘం ములుగు జిల్లా కమిటీ ఆధ్వర్యంలో.**
**జిల్లా కార్యాలయం ముందు ధర్నా.**
**తెలంగాణ రాష్ట్ర రైతు సంఘం ములుగు జిల్లా ప్రధాన కార్యదర్శి ఎం డి అంజాద్ పాషా.**



**ములుగు ప్రతినిధి మార్చి 17** ములుగు జిల్లా కలెక్టర్ కార్యాలయం ముందు రైతుల సమస్యలు పరిష్కరించాలని తెలంగాణ రాష్ట్ర రైతు సంఘం ములుగు జిల్లా కమిటీ ఆధ్వర్యం లో ధర్నా. అనంతరం అదనపు కలెక్టర్ కి వినతి పత్రం. ఇవ్వడం జరిగింది. ఈ సందర్భంగా తెలంగాణ రాష్ట్ర రైతు సంఘం ములుగు జిల్లా ప్రధాన కార్యదర్శి ఎండి అంజాద్ భాష పాల్గొని మాట్లాడుతూ ములుగు జిల్లాలోని గోదావరి తీర ప్రాంతంలో సింజంట కంపెనీ మొక్కజొన్న సుమారు 19 ఎకరాలలో వేయడం జరిగింది.ఈ మొక్కజొన్న విషపూరితమైన నకిలీ మొక్క జొన్నలు ఇవ్వటం మూలంగా రైతాంగం నష్టపోయింది అన్నారు. కావున రైతాంగానికి వెంటనే 150000 నష్టపరిహారం ఇవ్వాలని. ఎన్నికల ముందు రాష్ట్ర ప్రభుత్వం హామీ ఇచ్చినట్లుగా 2 లక్షల రుణమాఫీ పూర్తిగా చేయాలని. పహాని నకల ఆధారంగా తీసుకున్న రుణాలు అన్నింటిని మాఫీ చేయాలని. సన్నధాన్యం బోనస్ డబ్బులు వెంటనే చెల్లించాలని. అర్హులైన రైతులందరికీ రైతు భరోసా ఎన్నికల ముందు హామీ ఇచ్చినట్లుగా వెంటనే రైతుల ఖాతాల్లో జమ చేయాలని. లక్నవరం రామప్ప కాలువ రైతులకు 2013 భూ సేకరణ చట్టం ప్రకారంగా నష్టపరిహారం చెల్లించి రైతులను ఆదుకోవాలని. మిర్చి రైతులకు క్వింటాకు 25 వేల ధర చెల్లించి మార్కె హెడ్ ద్వారా కొనుగోలు చేయాలని.ములుగు జిల్లాలో శీతల గిడ్డంగులను ఏర్పాటు చేయాలని. యాసంగి రైతులను దేవాదుల నీటి ద్వారా ములుగు మండలం లోని లక్నవరం ముప్పు రైతుల ను ఎస్సారెస్పీ కాలువ ద్వారా నెల రోజులపాటు నీరుఇచ్చి పంటలను కాపాడా లని రాష్ట్ర కేంద్ర ప్రభుత్వములను డిమాండ్ చేసినారు ఈ ధర్నా సందర్భంగా రైతు సంఘం నాయకులు బండి నరసయ్య జక్కుల ఐలయ్య సారయ్య వాసం రమేష్ ధనసరి పాని మర్రి స్వామి చీడ మహేందర్ గొంది సాంబయ్య కోరిక వెంకట్ రమణ వాంకుడు వెంకట్రాం తదితరులు పాల్గొన్నారు. ఈ ధర్నాకు సిపిఐ పార్టీ ములుగు మండల కార్యదర్శి ముత్యాల రాజు. సీనియర్ నాయకులు ఇంజన్ కొమురయ్య మద్దతు తెలిపి మాట్లాడినారు. ధర్నా అనంతరం సమస్యలతో కూడిన వినతి పత్రాన్ని అదనపు కలెక్టర్ కి వినతి పత్రం ఇవ్వడం జరిగింది.

# దళిత బంధు సాధన సమితి పేరుతో దళితులను మోసం చేస్తున్న కోగిల మహేష్

**తన స్థాయిని మరిచి మాట్లాడుతున్నారని అంటున్న కాంగ్రెస్ పార్టీ ములుగు పట్టణ ప్రధాన కార్యదర్శి కోగిల రాంబాబు**



**ములుగు ప్రతినిధి మార్చి 17** :ములుగు జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు పైడాకుల అశోక్ కి సవాల్ విసిరే స్థాయి నీది కాదు రోజుకో పార్టీ మారుస్తూ, పూటకో వేషం కట్టి దళితుల పేరుతో మోసం చేసే వ్యక్తి కోగిల మహేష్ గతంలో కాంగ్రెస్ పార్టీలో ఉంటూనే కాంగ్రెస్ పార్టీ నేత నల్లెల్ల కుమారస్వామి ని మోసగించిన చరిత్ర కోగిల మహేష్ కుమారస్వామి ఓటమికి ప్రధాన కారణం మహేష్ పదేండ్ల పాలనలో కెసిఆర్ ఇచ్చిన హామీలు ఏమయ్యాయి అనేది చర్చ పెడదాం రా. చర్చకు నేను సిద్ధం నువ్వు సిద్ధమయితే ములుగు నడిబొడ్డు మీద కూర్చుందం రా మా జిల్లా అధ్యక్షుడు అశోక్ ని విమర్శించే స్థాయి నీది కాదు తెలంగాణ ప్రత్యేక రాష్ట్రం ఏర్పడితే దళితుడిని సిఎం చేస్తానని చెప్పిన కెసిఆర్ ఎందుకు చేయలేదు దళితులకు మూడు ఎకరాల భూములు ఇస్తానని చెప్పి దళితులను మోసం చేసినపుడు మీరు ఎందుకు మాట్లాడలేదు ఎన్నికల ముందు దళితులందరికి దళిత బంధు ఇస్తానని చెప్పి కెసిఆర్ మోసం చేసినపుడు నీ పోరాటం ఎటు వెళ్ళింది ప్రతి ఇంటికి ఉద్యోగం ఇస్తానని నమ్మించిన కెసిఆర్ గద్దెనెక్కిండు ఇంటికొక ఉద్యోగం ఏమైందిమిషన్ కాకతీయ, మిషన్ భగీరథ పేర్లతో తెలంగాణ రాష్ట్ర ప్రజా ధనాన్ని దోచుకున్న కుటుంబం కల్వకుంట్ల కుటుంబం లిక్కర్ స్కాంలో పట్టుబడి జైలుకి వెళ్ళిన ఘనత కెసిఆర్ బిడ్డ కవితది కాదా కాళేశ్వరం ప్రాజెక్టు పేరుతో నాణ్యత లేని ప్రాజెక్టును కట్టి కోట్ల స్కాం చేసిన ఘనత బి.ఆర్.ఎస్.పార్టీది కెసిఆర్ గోదావరి పరివా హక ప్రాంతంలోని గ్రామాలు వరద ముంపుకు గురి అయి పంట నష్టం జరిగితే నష్ట పరిహారం ఎందుకు చెల్లించలేదు రైతులు ఆరుగాలం పండించిన పంటను అమ్ముకోవడానికి ఆపసోపాలు పడ్డప్పుడు బి.ఆర్.ఎస్.పార్టీ నాయకులు ఎక్కడ దాక్కున్నారు రైతుల శ్రమను మిల్లర్లు అక్రమంగా దోచుకుతింటుంటే, కోత పేరుతో క్వింటాలుకు 5 నుండి 10 కిలోల చొప్పున విధిస్తుంటే ఏం చేశారో చెప్పాలి దమ్ముంటే పది సంవత్సరాల పాలనపై పై అంశాల పైన చర్చకు మేము సిద్ధం దమ్ముంటే నాతో చర్చకు సిద్ధమైతే రా అని సవాలు విసిరారు ములుగు జిల్లా కేంద్రంలో ఏర్పాటు గ్రామ కాంగ్రెస్ పార్టీ నాయకుల ముఖ్య సమావేశానికి ములుగు పట్టణ కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శి కొగిల రాంబాబు విచ్చేసి బి.ఆర్.ఎస్.పార్టీ యువజన నాయకుడు కోగిల మహేష్ తన స్థాయిని మరిచి మాట్లాడుతున్నారని అన్నారు. ఈ సందర్భముగా రాంబాబు మాట్లాడుతూ తెలంగాణ ప్రజల కోరిక మేరకు తెలంగాణ రాష్ట్రాన్ని తల్లి సోనియమ్మ ఇస్తే, మిగులు బడ్జెట్ ఉన్న రాష్ట్రాన్ని అప్పులకుప్పగా మార్చింది కెసిఆర్ కాదా, అప్పులకుప్పగా రాష్ట్రాన్ని మార్చి అభివృద్ధి అని చెప్పడం విడ్డూ రంగా ఉందని అన్నారు. అసలు అభివృద్ధి అంటే ఏంటో బి.ఆర్. ఎస్.పార్టీ నాయకులకు తెలుసో తెలియదో మరి, తెలంగాణ రాష్ట్రం వచ్చాక దళితుడిని సిఎం చేస్తానని మోసం చేసిన పార్టీ బి.ఆర్.ఎస్.పార్టీ, దళితులకు మూడు ఎకరాల భూమి ఇస్తానని చెప్పి మోసం చేసిన పార్టీ, ఎస్సి, ఎస్టీ బ్లాక్లాగ్ పోస్టులు కూడా ఇవ్వకుండా దళితుల అభివృద్ధిని తుంగలో తొక్కిన ఏకైక వ్యక్తి కెసిఆర్,గత పదేళ్ల పాలనలో దళితుల భూములు గుంజుకుని కనీసం నష్ట పరిహారం కూడా కట్టించని పార్టీ బి.ఆర్.ఎస్.పార్టీ, అడుగడుగునా దళితులను మోసం చేస్తూ, దళితులకు అన్యాయం చేస్తూ,దళితుడిని డిప్యూటీ సిఎం చేసి వెంటనే తీసివేసి అవమా నించిన ఏకైక పార్టీ బి.ఆర్.ఎస్. పార్టీ, అలాంటి పార్టీలో దళితుల పేర్లు చెప్పుకుంటూ,స్వార్థపూరిత బుద్ధితో,తన రాజకీయ ఎదుగు దల కోసం మహేష్ ఏది పడితే అది మాట్లాడితే ఉరుకునే ప్రసక్తి లేదని అన్నారు. మహేష్ నిజంగా మీకు దమ్ముంటే చర్చకు రండి కేజీ టూ పీజీ ఉచిత విద్య ఏమైంది అని, ఇంటికో ఉద్యో గం ఏమైంది అని, గోదావరి కరకట్ట కోసం 133 కోట్లు బి.ఆర్. ఎస్.పార్టీ మంజూరు చేస్తే ఎందుకు కరకట్ట ప్రారంభించలేదు అని, బీసీ బంధు, గిరిజన బంధు, మైనారిటీ బంధులు ఎక్కడికి వెళ్ళాయి అని, మిషన్ కాకతీయ, మిషన భగీరథ పథకాల వెనుక ప్రజా ధనాన్ని ఎలా దోచుకున్నారు అని,కాళేశ్వరం ప్రాజెక్టు మీద ఎన్ని వేల కోట్ల స్కాం జరిగిందో బయటపెట్టడానికి చర్చకు రండి నేను ఎల్లప్పుడూ సిద్ధం నువ్వు సిద్ధం అయితే చెప్పు నేను వస్తా ప్రతి ఒక్క విషయం గురించి చర్చించుకుందాం అని సవాల్ విసిరారు. అనుక్షణం దళితులను మోసగించిన పార్టీలో మీరు మీ స్వలాభం కోసం చేరి, మా జిల్లా అధ్యక్షులు అశోక్ ని విమర్శిస్తే సహించేది లేదని అన్నారు. ఒకసారి నీ స్థాయిని నువ్వు గుర్తు చేసుకో అంతేకాని,నీ స్థాయిని మరిచి మాట్లాడకు అని సూచిం చారు. గతంలో మీరు కాంగ్రెస్ పార్టీలో ఉంటూనే సొంత పార్టీ నేతను ఓడించిన చరిత్ర నీది అది ములుగు ప్రజలందరికీ తెలుస ని, ఇవ్వాళ మీరు అశోక్ గురించి మాట్లాడడం సిగ్గు చేటు అని అన్నారు. గత పదేళ్ల పాలనలో మీ బి.ఆర్.ఎస్.పార్టీ అధికారంలో ఉన్నప్పుడు దళిత బంధు ఎందుకు ఇవ్వలేదు చెప్పండి, మీ ప్రభుత్వంలో రాని దళిత బంధు కోసం పాపం అమాయకులైన దళితులను వెంటబెట్టుకుని దళిత బంధు పేరుతో వారిని మోసం చేయకు అని అన్నారు. ఇప్పటికీ అయిన మా కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన 15 నెలల పాలన గురించి నేను చర్చకు సిద్ధం, దమ్ముంటే మీ బి.ఆర్.ఎస్.పార్టీ పదేళ్లలో అమలు కానీ పథకాల పైన నువ్వు చర్చకు సిద్ధం అయితే రా అని బహిరంగ సవాల్ విసిరారు.ఈ కార్యక్రమంలో ములుగు మండల దళిత కాంగ్రెస్ అధ్యక్షులు మట్టేవాడ తిరుపతి, ఎస్.సి. సెల్ జిల్లా ఉపాధ్యక్షులు బోడ రఘు,

న్యూస్-9
సామాజిక అవసరం...సామాన్యుడి ఆయుధం
తెలుగు దినపత్రిక
www.news9-india.com
news9.india News9India_ news9telugudaily

# ఈ నిర్మాణం పై ఎందుకు అంత ప్రేమ

### "జివిఎంసి నుంచి జీతం
### "నిర్మాణదారుడి నుండి ప్రోత్సాహం



**విశాఖ బ్యూరో:**అదొక అక్రమనిర్మాణం, అనుమతులు లేని అదనపు అంతస్తు,జివిఎంసి నుండి జీతభత్యాలు తీసుకుంటున్న ప్లానింగ్ సిబ్బందిని ప్రోత్సహిస్తున్న నిర్మాణ దారుడు, ప్రతిఫలంగా నిర్మాణ దారునికి కొమ్ము కాస్తున్న ప్లానింగ్ సిబ్బంది,ఈ తతంగమంతా జివిఎంసి లొ జోన్ 5 పరిది 104 ఏరియా లక్ష్మి నరసింహ థియోటర్ వెనుక బాపూజీ నగర్,తిరుమల బాలాజీ నికుంజు ఎదురుగానె జరుగుతుంది,స్తానికుల పిర్యాదు మేరకు స్పందించిన టౌన్ ప్లానింగ్ సిబ్బంది చిన్న కన్నం పెట్టి మమ అనిపించటంతొ నిర్మాణదారునికి భయమన్నదె లేకుండా పోయింది,ప్లానింగ్ అధికారులు జివిఎంసి నుండి జీతభత్యాలు తీసుకుంటూ నిర్మాణదా రునికి కొమ్ము కాస్తున్నారు,ఈ నిర్మాణం పై టౌన్ ప్లానింగ్ సిబ్బంది కి ఎందుకు అంత ప్రేమ అంటూ స్తానికులు ఆశ్చర్యాన్ని వ్యక్తం చేస్తున్నారు,ఇప్పటికైనా టౌన్ ప్లానింగ్ అధికారులు తమ ఉద్యోగ ధర్మాన్ని నిర్వర్తించి ఆ అదనపు అంతస్తుపై తగుచర్యలు తీసుకోవాలని స్థానికులు కోరుతున్నారు.

# ప్రశాంతంగా ప్రారంభమైన పదవ తరగతి పబ్లిక్ పరీక్షలు



**దేవరపల్లి :**తూర్పుగోదావరి జిల్లా గోపాలపురం నియోజకవర్గం దేవరపల్లి మండలం లో ఐదు పరీక్ష కేంద్రాల్లో 10వ తరగతి పబ్లిక్ పరీక్షలు ప్రారంభమయ్యాయి. ఈ పరీక్షలకు 11 32 మంది విద్యార్థులు పరీక్షలకు హాజరయ్యారు. దేవరపల్లిలోని పరీక్షా కేంద్రాలను మండల తాసిల్దార్ శ్రీనివాసరావు విద్యాశాఖ అధికారి మాణిక్యం తిరుమల దాసు పరిశీలించారు.

# ఫ్రూట్స్ అండ్ వెజిటబుల్ మార్కెట్ ప్రారంభించిన శాసనసభ్యులు కృష్ణ ప్రసాదు





**మైలవరం ప్రతినిధి:**ఎన్టీఆర్ జిల్లా, కొండపల్లి మున్సిపాలిటీలో నూతనంగా ఏర్పాటు చేసిన ఏ 1 ఫ్రూట్స్ అండ్ వెజిటబుల్ మార్కెట్ ను, మైలవరం శాసనసభ్యులు వసంత వెంకట కృష్ణ ప్రసాదు. సోమవారం ఉదయం ప్రారంభించారు. ఈ సందర్భంగా నిర్వహించిన ప్రత్యేక ప్రార్థనలలో పాల్గొన్నారు. ఇక్కడ దుకాణం ఏర్పాటు చేసిన యాజమాన్యానికి ప్రత్యేకంగా శుభాకాంక్షలు తెలియజేశారు.వారి వ్యాపారం దినదినాభివృద్ధి చెందాలని ఆకాంక్షించారు. ప్రజలకు సరసమైన ధరలకు తాజా పండ్లు, కూరగాయలు విక్రయించాలని వారికి సూచించారు. ఎన్డీఏ కూటమి నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

# విజయ గణపతి ఆలయంలో జ్ఞాన సరస్వతి హెూమం..



**అక్షరవిజేత,భీమవరం :**పదో తరగతి పబ్లిక్ పరీక్షల్లో ఉత్తీర్ణత సాధించాలని జ్ఞాన సరస్వతి హెూమం నిర్వహించారు. సోమవారం భీమవరం మెంటేవారి తోట లోని విజయ గణపతి ఆలయంలో ఆలయ అభివృద్ధి ఆధ్వర్యంలో గొల్లవెల్లి శ్యామ్ వెంకట త్రియాన్ష్, భక్తులు, రవీంద్ర భారతీ స్కూల్ విద్యార్థులతో సంప్రదాయ బద్ధంగా వేద మంత్రాలతో జ్ఞాన సరస్వతి హెూమం, మేధ శక్తి హెూమం, పూర్ణాహుతి నిర్వహించారు. అనంతరం విద్యార్థులకు పెన్నులు అందించారు. కార్యక్రమంలో ఆలయ అభివృద్ధి కమిటీ సభ్యులు, మహిళలు పాల్గొన్నారు.

# నిర్మలగిరి మేరీ మాత ఉత్సవాల్లో పాల్గొని తల్లి దీవెనలు పొందాలి

### ఏలూరు పీఠాధిపతి బిషప్ డాక్టర్ పొలిమేర జయ రావు



**దేవరపల్లి:**దేవరపల్లి :మండలం లోని గౌరీపట్నంలో కొలువైవున్న నిర్మలగిరి మేరీమాత వార్షిక మహెూత్సవాలు ఘనంగా నిర్వహించడానికి ఏర్పాట్లు పూర్తి చేయడమైనదని ఏలూరు పీఠాధిపతి రెవ.డా.జయరావు పొలిమేర తెలియజేశారు.పుణ్యక్షేత్రంలో నిర్వహించిన విలేఖర్ల సమావేశంలో ఆయన మాట్లాడుతూ అఖండ దేవాలయ ప్రతిష్ట జరిగి 25 సం.పూర్తయిన సందర్భంగా నేటి రజితోత్సవ వేడుకలు అత్యంత ప్రతిష్టాత్మకంగా నిర్వహించడం జరుగుతోందని పేర్కొన్నారు.ఈ క్రమంలో విశేషించి మార్చి 22,23,24,25,తేదీలలో జరగనున్న విశేష దివ్య బలిపూజలు,పవిత్రాత్మ స్వస్థత ప్రార్థనలలో పలువురు పీఠాధిపతులు పాల్గొననున్నారని,అలాగే ప్రతిరోజు పలు సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించడం జరుగుతుందని తెలియజేశారు. అదే విధంగా ఈ వేడుకలలో భక్తులకు ఎటువంటి ఇబ్బందులు కలుగకుండా మంచినీరు,మజ్జిగ అందుబాటులో ఉంచడం జరుగుతోందని,నిత్యం సుమారు 200 మంది వాలంటీర్లు స్వచ్ఛందంగా భక్తులకు సేవలందిస్తారని,అలాగే సిసి కెమెరాల పర్యవేక్షణలో పలువురు పోలీసు అధికారులు భక్తులకు రక్షణ కల్పించనున్నారని,వివిధ ప్రదేశాల నుండి క్షేత్రానికి ఆర్టీసీ ప్రత్యేకబస్సులు నడపనున్నదని తెలిపారు.ఈ క్రమంలో విశేష సంఖ్యలో భక్తులు ఈ ఉత్సవాలలో పాల్గొని మరియమాత మధ్యస్థ ప్రార్థనా వేడుకల ద్వారా క్రీస్తు ప్రభువు దీవెనలు, ఆరోగ్య ఐశ్వర్యాలు, ఆయుష్షు,ఆనందం పొందాలని కోరారు.ఈ సమావేశంలో పలువురు పీఠాధిపతులు,పుణ్యక్షేత్ర డైరెక్టర్ ఎస్.జాన్ పీటర్,వికార్ జనరల్ రెవ.డా.పి.బాల, అన్నదాన కంట్రాక్టర్ కళ్ళే నాగేశ్వంరావు తదితర ఉత్సవ కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

# నన్నయ విశ్వవిద్యాలయం వైస్ ఛాన్సలర్ ను అభినందించిన జనసేన నేత

### గోపాలపురం నియోజకవర్గ ఇన్చార్జి డి సువర్ణరాజు



**దేవరపల్లి:**రాజమహేంద్రవరం పార్లమెంట్ పరిధిలోని ఆదికవి నన్నయ విశ్వవిద్యాలయ నూతన విసి గా బాధ్యతలు స్వీకరించిన ఆచార్య ఎస్ ప్రసన్న శ్రీని మర్యాదపూర్వకంగా కలిసి అభినందించిన గోపాలపురం నియోజకవర్గ జనసేన ఇంచార్జ్ డి సువర్ణ రాజు బీహెచ్ఎస్ఆర్ అండ్ వి ఎల్ డిగ్రీళాశాల ప్రిన్సిపల్ బీడీఎన్ కుమార్,అధ్యాపక సిబ్బంది,జువాలజీ అధ్యాపకులు వెంకట్రావు కామర్స్ అధ్యాపకులు సత్య, సూపరింటెండెంట్ మోహన్ రావు కలిసి శుభాకాంక్షలు తెలియజేశారు .ఆ సందర్భంగా విసి ప్రసన్న శ్రీ కాలేజీ గురించి కోర్సులు వివరాలు స్టాఫ్ వివరాలు మరియు కళాశాల యొక్క మౌలిక సదుపాయాల గురించి అడిగి తెలుసుకున్నారు గ్రామీణ ప్రాంత విద్యార్థులకు మంచి నాణ్యత ప్రమాణం కలిగిన విద్యను అందించాలని అన్నారు అలాగే భవిష్యత్తులో కళాశాల అభివృద్ధికి ఏ నా వంతు పూర్తి సహకారం అందిస్తానని విసి హామీ ఇచ్చారు. కాలేజీని మంచి క్రమశిక్షణతో విద్యార్థుల్ని భావి భారత పౌరులుగా తీర్చదిద్దడం లో భాగంగా మీ వంతు కృషి చేయండి అని కాలేజ్ ప్రిన్సిపల్ ని కోరారు.కళాశాలను ఒకసారి సందర్శించాలని విసిని డి సువర్ణ రాజు కోరారు.

# ఘనంగా కొల్లూరి దుర్గ ప్రసాద్ మూడవ వర్ధంతి వేడుకలు



**జీలుగుమిల్లి:** కొల్లూరి దుర్గ ప్రసాద్ మూడవ వర్ధంతి సందర్భంగా ఆయనకు కుటుంబ సభ్యులు కొల్లూరి అభిమానులు జీలుగుమిల్లి టీ నర్సాపురం జంగారెడ్డిగూడెం మండలాలకు చెందిన యువకులు ప్రసాద్ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. సోమవారం కొల్లూరి దుర్గ ప్రసాద్ మూడో వర్ధంతిని పురస్కరించుకొని జీలుగుమిల్లి మండలం లక్ష్మీపురం కొల్లూరు గెస్ట్ హౌస్ నందు వర్ధంతి కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు.ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి గ్రామ ఉపసర్పంచ్ కేతిరెడ్డి రాఘవరెడ్డి మాట్లాడుతూ మరణం అనేది మనిషికి ఏదో ఒక రోజు ఉంటుంది అని ఆ మరణం మంచి మనుషులకు ఒక రోజు ముందుగా వస్తుందని ప్రసాద్ మరణం కుటుంబానికి తీరని లోటని తండ్రి కొల్లూరి రాంబాబు తన జీవితంలో అనేకమందికి సహాయం చేయడం ఎస్సీ, ఎస్టీ, బీసీ, ఓసి, అనే భేదం లేకుండా అన్ని వర్గాల ప్రజలకు సహాయం చేయడం కుటుంబ ఆర్థిక పరిస్థితులను గమనించి ఆర్థికంగా ఆదుకోవడం ఇవే కాకుండా అనేక సేవా కార్యక్రమాలు చేసి ప్రజలకు అభిమానులకు పిలిస్తే పలికే వ్యక్తిగా ముందుకు నడవడం నడిపించడం కొల్లూరి రాంబాబు కున్న మంచి లక్షణం అని ఈరోజు తన కుమారుడు వర్ధంతి వేడుకలలో ఈ మూడు మండలాలలో ఉన్న యువకులకు వస్త్ర దానం చేయడం చాలా గొప్ప కార్యక్రమమని ప్రసాద్ మరణించడం చాలా బాధాకరమని అన్నారు. అనంతరం కొల్లూరి రాంబాబు కుటుంబ సభ్యులు సహచర నాయకుల సమక్షంలో వారి చేతుల మీదుగా టీ నర్సాపురం,జీలుగుమిల్లి జంగారెడ్డిగూడెం, మండలాలకు చెందిన పెండ్లి కానీ 150 మంది యువకులకు వస్త్ర దానం అన్నదాన కార్యక్రమాన్ని ఏర్పాటు చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో నాయకులు కొప్పుల చౌదర్ రెడ్డి, పైడిమర్ల జగన్ మోహన్ రెడ్డి, దుర్గా రెడ్డి, కుమ్మరపల్లి ప్రకాశం, పిల్ల గొల్ల శ్రీను, డాక్టర్ చక్రవర్తి, నవాబ్ ఖాన్, గుర్రాల సురేష్, కొండపల్లి రామారావు, కొండపల్లి రమేష్, పోలవరం వైసీపీ నాయకులు నాగరాజు కొల్లూరు కుటుంబ సభ్యులు అభిమానులు యువకులు తదితరులు పాల్గొని కొల్లూరు ప్రసాద్ కు ఘనంగా నివాళులర్పించారు.

# అంధ విద్యార్థినికి అండగా ఉపాధ్యాయుడు ( కొండబాబు)





**కోటనందూరు:**కాకినాడ జిల్లా తుని నియోజకవర్గం కోటనందూరు మండలం సేవా భావం గల ఉపాధ్యాయుడు దాడి కొండబాబు మాస్టారు. ఒక అంధ విద్యార్థినికి చదువు పూర్తయి ఉద్యోగం సాధించేవరకు ఆర్థిక సహాయం అందించడానికి ముందుకు వచ్చాడు. కోటనందూరు మండలం,బిళ్లనందూరు గ్రామంలో గల ఎంపియుపి ప్రభుత్వ పాఠశాలలో కె వెంకట కుసుమా దేవి 8వ తరగతి చదువుతుంది. బంగారయ్యపేట గ్రామానికి చెందిన ఆ విద్యార్థిని పుట్టుకతోనే ఒక అంధురాలు. ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలలో ఉపాధ్యాయుడిగా పనిచేస్తున్న దాడి కొండబాబు మాస్టారు డిప్యూటేషన్ పై బిళ్ళందరూ ఎంపీయుపి స్కూల్కి వెళ్లారు. అక్కడ ఒక అంధ విద్యార్థినీ గుర్తించి ఉన్నత చదువులు చదివించి ఉద్యోగం సాధించేవరకు ఆర్థిక సహాయంచేసి అండగా నిలుస్తానని తెలియజేశారు. అందులో భాగంగా బ్రెయిలీ లిపి నేర్చుకోవడానికి కావలసిన బ్రెయిలీ స్లేట్, స్టైలిష్ మెటీరియల్ అందించారు. కోటనందూరు నాన్ భవిత కేంద్ర సిబ్బంది నారాయణరావు మరియు కొంత మంది నిపుణుల సహకారంతో కొండబాబు మాస్టారు తన బోధన బాధ్యతలను నిర్వర్తిస్తూ అధనముగా అంధ విద్యార్థినికి అవసరమైన ముఖ్య అంశాలను బ్రెయిలీ లిపిలో బోధిస్తున్నారు. ఆ అంధ విద్యార్థిని విద్యాభివృద్ధికి భరోసాగా నిలిచిన కొండబాబు మాస్టారు నీ స్థానిక ఎంఈఓ లు ఏవీఎస్ శ్రీనివాసరావు, వేంకట రామ శేఖర్ స్థానిక ప్రజాప్రతినిధులు, విద్యార్థులు తల్లిదండ్రులు ప్రజలు అభినందించారు.

# ఆలిండియా స్థాయిలో టెన్నిస్ పోటీలు నిర్వహణ అభినందనీయం...









**భీమవరం :** చిన్న పాక కింద మొదలై .. నేడు జాతీయస్థాయి అంతర్జాతీయ స్థాయికి కాస్మో క్లబ్ ఎదిగిందని, క్రీడలను ప్రోత్సహించాలనే లక్ష్యంతో భీమ వరం కాస్మోపాలిటన్ క్లబ్ లో జాతీయస్థాయి టెన్నిస్ వంటి పోటీలు నిర్వహిస్తుందని రాష్ట్ర పబ్లిక్ అకౌంట్స్ కమిటీ చైర్మన్ ఎమ్మెల్యే పులపర్తి రామాంజనేయులు (అంజిబాబు) అన్నారు. ఆలిండియా సీనియర్ ర్యాంకింగ్ టెన్నిస్ చాంపియన్ షిప్ పోటీలను ఎమ్మెల్యే అంజిబాబు ప్రారంభించారు. 1982లో క్లబ్ ఏర్పడిన నాటి నుంచి జాతీయస్థాయి పోటీలు నిర్వహిస్తూ క్రీడాకారులను ప్రోత్సహించడం అభినందనీ యమని, పోటీల నిర్వహణకు క్లబ్ సభ్యులతో పాటు,కొంత మంది దాతలు సహాయ సహకారాలు అందిస్తున్నారని రానున్న రోజుల్లో మరిన్ని పోటీలు నిర్వహించాలని అన్నారు. క్లబ్ అధ్యక్షులు అల్లూరి పద్మరాజు, పీవీ రామరాజు కార్యదర్శి వివిఎస్ వర్మ, యుఆర్ పిఅర్ వర్మ మాట్లాడుతూ మెన్స్ డబుల్స్ 35,45,55, 65,70,75 విభాగాల్లో పోటీలు జరుగుతాయని, 21న ముగింపు కార్యక్రమాన్ని నిర్వహిస్తామని తెలిపారు.

# కోహ్లీ, రోహిత్ కోసం కాదు..ఈ ముగ్గురు ముద్దుగుమ్మల కోసం కూడా ఐపీఎల్ చూసే వాళ్లు ఉన్నారని తెలుసా..

ఇండియన్ ప్రీమియర్ లీగ్ 2025 సీజన్ క్రికెట్ అభిమానులకు మరింత ఉత్కంఠతను, వినోదాన్ని అందించడానికి సిద్ధంగా ఉంది. ఈ మెగా టోర్నమెంట్‌లో జట్లు మాత్రమే కాదు. యజమానులు కూడా ప్రేక్షకుల దృష్టిని ఆకర్షిస్తారు. ముఖ్యంగా, ముగ్గురు గ్లామరస్ యజమానులు కావ్య మారన్ ప్రీతి జింటా జూహి చావ్లా వీరు స్టేడియంలో ప్రత్యేక ఆకర్షణగా నిలవనున్నారు. ఈ ముగ్గురు క్రికెట్‌పై తమ మక్కువతో పాటు, వారి స్టైల్, ఎలిగెన్స్, ఎనర్జీతో ఈ సీజన్‌ను మరింత రంగరించనున్నారు.కావ్య మారన్ – సన్‌రైజర్స్ హైదరాబాద్ సన్ గ్రూప్ వారసురాలు కావ్య మారన్, సన్‌రైజర్స్ హైదరాబాద్ ఫ్రాంచైజీ యజమానిగా ప్రత్యేక గుర్తింపు తెచ్చుకుంది. తండ్రి కళానిధి మారన్ నుంచి వ్యాపార పరిపాటీని స్వీకరించిన ఆమె, జట్టును విజయపథంలో నడిపేందుకు తన శక్తిని అంకితం చేస్తోంది.%ఘూా% వేలం ప్రక్రియలో కావ్య మారన్ ఎప్పుడూ చురుగ్గా పాల్గొంటుంది. మ్యాచ్‌ల సమయంలో స్టేడియంలో కనిపించే ఆమె ఉత్సాహం, రియాక్షన్లు, సోషల్ మీడియాలో తరచూ వైరల్ అవుతుంటాయి. ఆమె ఎనర్జీ, స్టైల్, ఫోకస్,.. ఈ



మూడు లక్షణాలే %హా=ఎ% అభిమానులను ఆకర్షిస్తున్నాయి. 2025లోనూ, కావ్య మారన్ స్టేడియంలో తన ప్రెజెన్స్‌తో హీట్ పెంచడం ఖాయం.ప్రీతి జింటా – పంజాబ్ కింగ్స్ బాలీవుడ్ అందగత్తె ప్రీతి జింటా, స్థిరంగా కనిపించే సెలబ్రిటీల్లో ఒకరు. 2008లో పంజాబ్ ఫ్రాంచైజీకి యజమానిగా మారిన ఆమె, ఇప్పటివరకు జట్టును ఎంతో ప్రేమతో, పట్టుదలతో ముందుకు నడిపిస్తోంది.జట్టు ఫలితాలకన్నా, ఆటగాళ్లను ప్రోత్సహించడమే ఆమె లక్ష్యం. ప్రీతి జింటా తన చిరునవ్వుతో, ఎనర్జీతో స్టేడియాన్ని మరింత రంగరించేస్తుంది. ఐపీఎల్ టైటిల్ గెలవలేకపోయినప్పటికీ, పై ఆమె నమ్మకం ఏమాత్రం తగ్గలేదు. 50 ఏళ్ల వయసులో కూడా ఆమె క్రేజ్ ఏమాత్రం తగ్గలేదు. ఈ సీజన్‌లోనూ, ఆమె స్టేడియంలో జట్టు కోసం నిబద్ధతతో, ఉత్సాహంతో కనిపించడం ఖాయం.జూహి చావ్లా – కోల్‌కతా నైట్ రైడర్స్ బాలీవుడ్ స్టార్ జూహి చావ్లా, కోల్‌కతా నైట్ రైడర్స్ సహ యజమానిగా తన ప్రత్యేకమైన ముద్ర వేసింది. షారుఖ్ ఖాన్‌తో కలిసి ఫ్రాంచైజీని నిర్వహిస్తున్న ఆమె, బ్రాండ్ బిల్డింగ్‌లో కీలక పాత్ర పోషించింది. 2024లో టైటిల్ గెలుచుకున్న సమయంలో, జూహి చావ్లా సంతోషంతో ఉబ్బితబ్బిబ్బయ్యింది. 2025 సీజన్‌లో డిఫెండింగ్ ఛాంపియన్ అయిన %ఖఖ=%ను మరింత ముందుకు తీసుకెళ్లడానికి ఆమె పూర్తి మద్దతునిస్తోంది. స్టేడియంలో సంప్రదాయ దుస్తులతో హుందాగా, తన స్వభావంతో ఆకర్షణీయంగా కనిపించే జూహి, ఈ సీజన్‌లోనూ ప్రేక్షకుల హృదయాలను గెలుచుకోనుంది.

# ఖాకీ సిరీస్‌లో గంగూలీ.. టీజర్‌లో షాకిచ్చిన బెంగాల్ టైగర్.. అసలు కథేంటంటే..

ఖాకీ: ది బీహార్ ఛాప్టర్ సిరీస్ ప్రోమోను తాజాగా నెట్‌ఫ్లిక్స్ విడుదల చేసింది. ఆ ప్రోమోలో మాజీ క్రికెటర్ సౌరవ్ గంగూలీ పోలీస్ డ్రెస్‌లో కనిపించడం సంచలనంగా మారింది. ఈ సిరీస్‌లో గంగూలీ అతిథి పాత్రలో కనిపించనున్నాడని వార్తలు మొదలయ్యాయి. ఎట్టకేలకు గంగూలీ యాక్టింగ్‌పై క్లారిటీ వచ్చింది.కొన్నేళ్ల క్రితం నెట్‌ఫ్లిక్స్ విడుదలైన ఖాకీ: ది బీహార్ ఛాప్టర్ వెబ్ సిరీస్ వీక్షకులను ఎంతగానో ఆకట్టుకుంది. క్రైమ్ థ్రిల్లర్స్‌ను ఇష్టపడే ప్రేక్షకులకు అసలైన వినోదాన్ని అందించింది. దానికి కొనసాగింపుగా మార్చి 20వ తేదీన ఖాకీ: ది బెంగాల్ ఛాప్టర్ విడుదల కాబోతోంది. ఈ సిరీస్‌లో మాజీ క్రికెటర్ సౌరవ్ గంగూలీ అతిథి పాత్రలో కనిపించనున్నాడని వార్తలు మొదలయ్యాయి. ఆ సిరీస్ ప్రోమోను తాజాగా నెట్‌ఫ్లిక్స్ విడుదల చేసింది. ఆ ప్రోమోలో గంగూలీ పోలీస్ డ్రెస్‌లో కనిపించాడు. అలాగే




గంగూలీ యాక్టింగ్ వార్తలకు కూడా ఈ ప్రోమోతో క్లారిటీ వచ్చింది ది బెంగాల్ ఛాప్టర్ విడుదల తేదీకి సంబంధించిన ఓ వీడియోను నెట్‌ఫ్లిక్స్ తాజాగా విడుదల చేసింది. ఆ వీడియాలో గంగూలీ పోలీస్ డ్రెస్‌లో కనిపించాడు. గంగూలీ దగ్గరకు వెళ్లిన డైరెక్టర్.. హీరో చేయాల్సిన పనులన్నింటినీ వివరించాడు. వాటిని విన్న గంగూలీ.. ఇవన్నీ చేయడం తన వల్ల కాదని తేల్చి చెప్పాడు. అయితే మీరు మార్కెటింగ్ చేయండి అని గంగూలీని డైరెక్టర్ అడిగాడు. దానికి గంగూలీ ఓకే చెప్పాడు. దీంతో గంగూలీ యాక్టింగ్‌పై క్లారిటీ వచ్చింది. ఈ సిరీస్ పబ్లిసిటీలో మాత్రమే గంగూలీ భాగం అయ్యాడని అందరికీ స్పష్టత వచ్చింది.కాగా, గంగూలీ జీవిత కథ ఆధారంగా ఓ సినిమా రూపొందుతోన్న సంగతి తెలిసిందే. గంగూలీ బయోపిక్ కోసం ప్రస్తుతం స్క్రిప్ట్ పనులు జరుగుతున్నాయి. బాలీవుడ్ హీరో రాజ్‌కుమార్ రావు ఈ బయోపిక్‌లో గంగూలీ పాత్రను పోషిస్తున్నాడు. ఈ సినిమాలో గంగూలీ క్రికెట్ జీవితం, వ్యక్తిగత జీవితంతో పాటు బెంగాల్ రాజకీయాలను కూడా తెలుస్తోంది.

# ఆరో టైటిల్ వేటలో..’



గతేడాది కెప్టెన్సీ మార్పు.. పేలవ ప్రదర్శనతో పాయింట్ల పట్టికలో అట్టడుగున నిలిచిన ముంబై ఇండియన్స్ ఈసారి అసలుసిసలు సత్తా చాటాలనుకొంటోంది. ఐదుసార్లు మెగా లీగ్ విజేతగా నిలిచిన ముంబై.. రికార్డుస్థాయిలో ఆరో టైటిల్‌పై గురిపెట్టింది. రోహిత్ శర్మ స్థానంలో హార్దిక్ పాండ్యాను సారథిగా ప్రకటించడంతో అభిమానుల నుంచి తీవ్ర వ్యతిరేకత వ్యక్తమైంది. మైదానంలో పాండ్యాకు అవహేళనలు కూడా ఎదురయ్యాయి. అయితే, ఆ తర్వాత జరిగిన టీ20 వరల్డ్‌కప్‌లో భారత్‌ను విజేతగా నిలపడంలో హార్దిక్ కీలకపాత్ర పోషించాడు. తాజాగా చాంపియన్స్ ట్రోఫీలో కూడా ఆకట్టుకోవడంతో.. ఈసారి ఫ్యాన్స్ అండగా నిలుస్తారని భావిస్తున్నారు. గత సీజన్ చివరి మ్యాచ్‌లో స్లోఓవర్ రేట్ కారణంగా పాండ్యాపై ఒక మ్యాచ్ వేటుపడింది. దీంతో ఈ 18వ అంచెలో తొలి మ్యాచ్‌కు అతడు దూరం కానుండడంతో.. తాత్కాలికంగా రోహిత్ జట్టును నడిపించే అవకాశం ఉంది. మెగా వేలం తర్వాత జరుగుతున్న లీగ్ కావడంతో జట్టు కుదురుకోవడానికి కొంత సమయం పట్టనుంది. వెన్నునొప్పితో బాధపడుతున్న స్టార్ పేసర్ బుమ్రా ఆలస్యంగా బరిలోకి దిగే చాన్సులున్నాయి. రోహిత్, హార్దిక్, బుమ్రా, సూర్యకుమార్, తిలక్ వర్మ కోర్ టీమ్. బ్యాటర్లు ర్యాన్ రికెల్టన్ (దక్షిణాఫ్రికా), రాబిన్ మిన్జ్ ఈసారి ప్రత్యేక ఆకర్షణ. ట్రెంట్ బౌల్ట్, శాంట్నర్, రీస్ టోప్లే, విల్ జాక్స్, బెవాన్ జాకబ్స్‌తో టీమ్ పటిష్టంగా కనిపిస్తోంది. బ్యాటింగ్‌లో జట్టు ఎంతో బలంగా ఉంది. తరచూ గాయపడే దీపక్ చాహర్ పేస్ భారాన్ని ఏమేరకు మోస్తాడో చూడాలి. ఏడు, ఎనిమిది స్థానాల్లో సరైన ఫినిషర్ లేని లోటు కనిపిస్తోంది.ముంబై జట్టు బ్యాటర్లు: రోహిత్ శర్మ, సూర్యకుమార్ యాదవ్, బెవాన్ జాకబ్స్, రాబిన్ మిన్జ్, నమన్ ధిర్, రికెల్టన్, కృష్ణన్ శ్రీజిత్ఆల్ రౌండర్లు: హార్దిక్ పాండ్యా, రాజ్ బవా, కోర్బిన్ బాష్, విల్ జాక్స్, శాంట్నర్, తిలక్ వర్మ బౌలర్లు: జస్‌ప్రీత్ బుమ్రా, అశ్విన్ కుమార్, ట్రెంట్ బౌల్ట్, దీపక్ చాహర్, ముజిబుర్ రహ్మాన్, విఘ్నేష్ పుతుర్, సత్యనారాయణ రాజు, కర్ణ్ శర్మ, అర్జున్ టెండూల్కర్, రీస్ టోప్లే. ధోనీకి ఘనంగా గుడ్‌బై చెప్పాలి!ఆల్‌రౌండర్ల అండతో సీఎస్‌కేఐపీఎల్ చరిత్రలో అత్యంత నిలకడైన జట్టు చెన్నై సూపర్ కింగ్స్ (సీఎస్‌కే). ధోనీ చివరి లీగ్‌గా భావిస్తున్న నేపథ్యంలో యువతరం ఎదగాల్సిన అవసరం ఎంతైనా ఉంది. వేలం తర్వాత జట్టులో భారీ మార్పులు రావడంతో.. కుదురుకోవడానికి కొంత సమయంపట్టే అవకాశం ఉంది. మొత్తంగా చూస్తే ఈసారి ఆల్‌రౌండర్లపైనే చెన్నై ఎక్కువగా ఆధాపడేలా కనిపిస్తోంది. మహీ టీమ్‌లో ఉంటే ఫ్యాన్స్‌కు ఉండే జోషే వేరు. అతడిపై భారం లేకుండా చూడాలని మేనేజ్‌మెంట్ భావిస్తోంది. ఓవరాల్‌గా ముంబైతో సమంగా ఐదు టైటిళ్లు సాధించిన చెన్నై.. ఈసారి టైటిల్‌తో ధోనీకి ఘనంగా వీడ్కోలు పలకాలనుకొంటోంది. గత సీజన్‌లో ఐదో స్థానంలో నిలిచిన సీఎస్‌కే ప్లేఆఫ్స్ బెర్త్‌ను త్రుటిలో చేజార్చుకొంది. కాగా, రుతురాజ్ గైక్వాడ్ బ్యాటర్‌గా ఆకట్టుకొంటున్నా.. కెప్టెన్‌గా ధోనీ స్థాయిని అందుకోలేక పోతున్నాడు. ధోనీ, జడేజా దూరమైతే ఇప్పుడిప్పుడే ఆలోటును భర్తీ చేయడం కష్టమే..! కాన్వే, రచిన్ రవీంద్ర, గైక్వాడ్, ధోనీతో జట్టు బ్యాటింగ్ బలంగా కనిపిస్తోంది. అయితే, మ్యాచ్ విన్నరైన పేసర్ లేకపోవడం ఆందోళన కలిగించే అంశం. అశ్విన్, శివం దూబే, రవీంద్ర జడేజా లాంటి ఆల్‌రౌండర్లతో మిడిలార్డర్ బలంగా ఉంది. పేస్ బౌలింగ్ విభాగంలో మహీష్ పతిరన, ఖలీల్ అహ్మద్, సామ్ కర్రాన్, నాథన్ ఎల్లీస్ జట్టులో ఉన్నారు.చెన్నై జట్టుబ్యాటర్లు: రుతురాజ్ గైక్వాడ్ (కెప్టెన్), డెవాన్ కాన్వే, ధోనీ, రాహుల్ త్రిపాఠి, వన్ష్ బేడీ, రషీద్ఆల్ రౌండర్లు :రవీంద్ర జడేజా, శివం దూబే, రవిచంద్రన్ అశ్విన్, రచిన్ రవీంద్ర, అన్షుల్ కాంబోజ్, సామ్ కర్రాన్, దీపక్ హుడా, జేమీ ఓవర్టన్, విజయ్ శంకర్, రామకృష్ణ ఘోష్. కమలేష్ నాగర్‌కోటి, ముకేష్ చౌదరిబౌలర్లు:పతిరన శ్రేయాస్ గోపాల్.

# ఫ్యామిలీ ఉండాల్సిందే!ఆస్ట్రేలియా పర్యటనలో టీమిండియా

బెంగళూరు: ఆస్ట్రేలియా పర్యటనలో టీమిండియా వైఫల్యం తర్వాత ఆటగాళ్లపై బీసీసీఐ కఠిన ఆంక్షలను అమలు చేస్తోంది. ఇందులో ప్లేయర్స్ వెంట కుటుంబ సభ్యుల బసపై పరిమితి కూడా ఉంది. 45 రోజులకుపైగా విదేశీ పర్యటన ఉంటే కుటుంబ సభ్యులు కేవలం రెండు వారాలపాటు మాత్రమే ఉండేందుకు అనుమతిస్తారు. అయితే ఈ నిర్ణయంపై విరాట్ కోహ్లీ అసంతృప్తిని వ్యక్తం చేశాడు. ‘మైదానంలో కఠిన పరిస్థితులు ఏర్పడినప్పుడు కుటుంబసభ్యులతో గడిపితే సాంత్వనగా ఉంటుంది. అలాంటి వేళ వారి మద్దతు అవసరమే. ఏ క్రికెటర్‌ను అడిగినా ఇదే చెబుతాడు. మ్యాచ్ ఆడాక రూమ్‌కి వెళ్లి ఒంటరిగా, ఎవరితోనూ మాట్లాడకుండా ఉండలేను. క్రికెట్ ఆడడం మా బాధ్యత. అదయ్యాకే కుటుంబం గురించి ఆలోచిస్తాం. నేనైతే ఫ్యామిలీతో ఎంజాయ్ చేసే సమయాన్ని వదులుకోను’ అని విరాట్ తేల్చాడు.తిండిపై చర్చ ఎందుకు?: తన వ్యక్తిగత విషయాలపై బ్రాడ్‌కాస్టర్లు చర్చించాల్సిన అవసరం లేదని కోహ్లీ స్పష్టం చేశాడు. “బ్రాడ్‌కాస్ట్ షోలో క్రికెట్ గురించే మాట్లాడుకోవాలి కానీ ‘విరాట్ నిన్న లంచ్‌లో ఏం తిన్నాడు? అతడికిష్టమైన ఛోలే భటూరే ఢిల్లీలో ఎక్కడ దొరుకుతుందనే విషయాలపై చర్చ అనవసరమ”ని కోహ్లీ సూచించాడు.శాంసన్ వస్తున్నాడు..బెంగళూరు: ఐపీఎల్ ఆరంభానికి ముందు రాజస్థాన్




రాయల్స్ అభిమానులకు శుభవార్త. ఆ జట్టు కెప్టెన్ సంజూ శాంసన్ చేతివేలి గాయం నుంచి పూర్తిగా కోలుకున్నాడు. ఈమేరకు అతడికి బీసీసీఐ సెంటర్ ఆఫ్ ఎక్స్‌లెన్స్ (సీఓఈ) నుంచి ఫిట్‌నెస్ సర్టిఫికెట్ అందింది.ఫ్యామిలీ ఉండాల్సిందే!ఆస్ట్రేలియా పర్యటనలో టీమిండియా వైఫల్యం తర్వాత ఆటగాళ్లపై బీసీసీఐ కఠిన ఆంక్షలను అమలు చేస్తోంది. ఇందులో ప్లేయర్స్ వెంట కుటుంబ సభ్యుల బసపై పరిమితి కూడా ఉంది..ఫ్యామిలీ ఉండాల్సిందే!విరాట్ కోహ్లీబెంగళూరు: ఆస్ట్రేలియా పర్యటనలో టీమిం డియా వైఫల్యం తర్వాత ఆటగాళ్లపై బీసీసీఐ కఠిన ఆంక్షలను అమలు చేస్తోంది. ఇందులో ప్లేయర్స్ వెంట కుటుంబ సభ్యుల బసపై పరిమితి కూడా ఉంది. 45 రోజులకుపైగా విదేశీ పర్యటన ఉంటే కుటుంబ సభ్యులు కేవలం రెండు వారాలపాటు మాత్రమే ఉండేందుకు అనుమతిస్తారు. అయితే ఈ నిర్ణయంపై విరాట్ కోహ్లీ అసంతృప్తిని వ్యక్తం చేశాడు. ‘మైదానంలో కఠిన పరిస్థితులు ఏర్పడినప్పుడు కుటుంబసభ్యులతో గడిపితే సాంత్వనగా ఉంటుంది. అలాంటి వేళ వారి మద్దతు అవసరమే. ఏ క్రికెటర్‌ను అడిగినా ఇదే చెబుతాడు. మ్యాచ్ ఆడాక రూమ్‌కి వెళ్లి ఒంటరిగా, ఎవరితోనూ మాట్లాడకుండా ఉండలేను. క్రికెట్ ఆడడం మా బాధ్యత. అదయ్యాకే కుటుంబం గురించి ఆలోచిస్తాం. నేనైతే ఫ్యామిలీతో ఎంజాయ్ చేసే సమయాన్ని వదులుకోను’ అని విరాట్ తేల్చాడు.తిండిపై చర్చ ఎందుకు?: తన వ్యక్తిగత విషయాలపై బ్రాడ్‌కాస్టర్లు చర్చించాల్సిన అవసరం లేదని కోహ్లీ స్పష్టం చేశాడు.

# ఇండియాదే ‘మాస్టర్స్’



**రాయ్‌పూర్:** అంబటి రాయుడు (74) అదరగొట్టడంతో అంతర్జాతీయ మాస్టర్స్ లీగ్ (ఐఎంఎల్) తొలి సీజన్‌లో ఇండియా మాస్టర్స్ విజేతగా నిలిచింది. ఆదివారం వెస్టిండీస్ మాస్టర్స్‌తో జరిగిన ఫైనల్లో 6 వికెట్ల తేడాతో సచిన్ సేన గెలిచింది. ముందుగా బ్యాటింగ్‌కు దిగిన లారా సేన 20 ఓవర్లలో 7 వికెట్లకు 148 పరుగులు చేసింది. లెండిల్ సిమ్మన్స్ (57), ఓపెనర్ డ్వేన్ స్మిత్ (45) మాత్రమే రాణించారు. వినయ్ కుమార్‌కు మూడు, షాబాజ్ నదీమ్‌కు రెండు వికెట్లు పడ్డాయి. ఆ తర్వాత ఛేదనలో ఇండియా మాస్టర్స్ 17.1 ఓవర్లలో 4 వికెట్లకు 149 పరుగులు చేసి గెలిచింది. ఓపెనర్లు రాయుడు, సచిన్ ఆరంభం నుంచే ఎదురుదాడి ఆరంభించారు. ముఖ్యంగా రాయుడు స్ట్రయిక్ ఎక్కువగా తీసుకుని భారీ షాట్లతో ఆకట్టుకున్నాడు.అటు ఉన్న కాసేపు సచిన్ తన మాస్టర్ క్లాస్ ఆటతీరుతో అభిమానులను అలరించాడు. థర్డ్ మ్యాన్ దిశగా బాదిన ఓ ఫోర్, సిక్సర్ చూశాక సచిన్‌లో సత్తా ఏమాత్రం తగ్గలేదనిపించింది. ఎనిమిదో ఓవర్‌లో తను అవుట్ కావడంతో తొలి వికెట్‌కు 67 పరుగుల భాగస్వామ్యం ముగిసింది. మరో ఎండ్‌లో రాయుడు వరుస బౌండరీలతో చెలరేగుతూ 34 బంతుల్లోనే ఫిఫ్టీ పూర్తి చేశాడు. అయితే 15వ ఓవర్‌లో అతడు వెనుదిరిగినా అప్పటికే విజయం ఖాయమైంది. చివర్లో బిన్నీ (16 నాటౌట్) దూకుడుతో 17 బంతులుండగానే మ్యాచ్ ముగిసింది.

# ఆస్ట్రేలియన్ జీపీ విజేత నోరిస్



వరల్డ్ చాంపియన్ మ్యాక్స్ వెర్‌స్టాపెన్‌కు ఝలక్ ఇచ్చిన మెక్ లారెన్ ఎఫ్1 డ్రైవర్ లాండో నోరిస్ ఆస్ట్రేలియన్ గ్రాండ్‌ప్రీ విజేతగా నిలిచాడు. వర్షంతోపాటు నాటకీయ పరిణామాలు... ఆస్ట్రేలియన్ జీపీ విజేత నోరిస్‌హామిల్టన్‌కు పదో స్థానంమెల్‌బోర్న్: వరల్డ్ చాంపియన్ మ్యాక్స్ వెర్‌స్టాపెన్‌కు ఝలక్ ఇచ్చిన మెక్ లారెన్ ఎఫ్1 డ్రైవర్ లాండో నోరిస్ ఆస్ట్రేలియన్ గ్రాండ్‌ప్రీ విజేతగా నిలిచాడు. వర్షంతోపాటు నాటకీయ పరిణామాలు చోటు చేసుకొన్న రేసులో పోల్‌పొజిషన్ నుంచి ఫైనల్ రేసును ఆరంభించిన నోరిస్ కేవలం 0.895 సెకన్ల తేడాతో రెడ్‌బుల్‌కు చెందిన వెర్‌స్టాపెన్‌ను వెనక్కినెట్టి అగ్రస్థానంలో నిలిచాడు. మెర్సిడెస్ డ్రైవర్ జార్జ్ రస్సెల్ మూడోస్థానం దక్కించుకొన్నాడు. కాగా, ఫెరారీ తరఫున తొలిసారి బరిలోకి దిగిన ఏడుసార్లు చాంపియన్ లూయిస్ హామిల్టన్ 10వ స్థానంలో నిలిచాడు. ఫెరారీ టీమ్ వ్యూహాత్మక తప్పిదాలతో రేస్‌ను ఓడాల్సి వచ్చిందని హామిల్టన్ తీవ్ర అసహనం వ్యక్తం చేశాడు.

# త్వరలో ఇన్సూరెన్స్‌పై జీఎస్టీ తగ్గనుందా..




ప్రస్తుతం ఆరోగ్య బీమా, జీవిత బీమా ప్రీమియంలపై 18 శాతం జీఎస్టీ వసూలు చేస్తున్నారు. ప్రీమియం, జీఎస్టీ విడివిడిగా డబ్బు చెల్లించాల్సి వస్తుండటంతో పాలసీదారులు అదనపు ఖర్చు చేయాల్సి వస్తోంది. ఇదే అంశాన్ని లోక్‌సభలో లేవనెత్తారు ఖమ్మం ఎంపీ ఆర్.రఘురాం రెడ్డి. ఆయన ప్రశ్నకు కేంద్ర ఆర్థిక శాఖ సహాయ మంత్రి పంకజ్ చౌదరి లిఖితపూర్వకంగా సమాధానమిచ్చారు. ఇన్స్యూరెన్స్ ప్రీమియం రేట్ల సవరణలపై గ్రూప్ ఆఫ్ మినిస్టర్స్ కన్వీనర్ సామ్రాట్ చౌదరి సిఫార్సులు వెల్లడించారు.ఇన్స్యూరెన్స్ ఉత్పత్తులపై ప్రత్యేక నియంత్రణ వ్యవస్థ ఉంది. నిబంధనలకు అనుగుణంగా ప్రీమియంపై జీఎస్టీ విడిగా వసూలు చేస్తారు. ఈ రేటును కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలతో కూడిన రాజ్యాంగబద్ధ సంస్థ జీఎస్టీ కౌన్సిల్ నిర్ణయిస్తుంది. లైఫ్ ఇన్సూరెన్స్, హెల్త్ ఇన్సూరెన్స్ ప్రీమియంపై వసూలు చేస్తున్న జీఎస్టీ రేట్లను సవరించేందుకు న్యూఢిల్లీలో 2024 సెప్టెంబర్ 9న జరిగిన 54వ జీఎస్టీ కౌన్సిల్ సమావేశంలో గ్రూప్ ఆఫ్ మినిస్టర్స్ ఏర్పాటైంది. దీనికి బిహార్ డిప్యూటీ సీఎం సామ్రాట్ చౌదరి కన్వీనర్‌గా ఉన్నారు.2024 డిసెంబర్ 21న జైసల్మేర్ (రాజస్థాన్)లో జరిగిన 55వ జీఎస్టీ కౌన్సిల్ సమావేశంలో మరో మారు ఈ అంశంపై చర్చ జరిగింది. లైఫ్,హెల్త్ ఇన్సూరెన్స్ ప్రీమియంలపై జీఎస్టీ రేట్ల సవరణల సిఫార్సులు రూపొందించేందుకు మరింత సమయం కావాలని %+శీవీ% కన్వీనర్ సామ్రాట్ చౌదరి కోరారు. ఇందుకు జీఎస్టీ కౌన్సిల్ అంగీకరించి మరింత సమయం మంజూరు చేసింది. అంటే తన సిఫార్సులు, సూచనలు అందించిన తర్వాతే జీఎస్టీ కౌన్సిల్ ఒక నిర్ణయానికి. అంతవరకూ ఇన్సూరెన్స్ పాలసీదారులకు ఎలాంటి పన్ను ప్రయోజనాలు కలుగుతాయో చెప్పలేమని కేంద్ర సహాయ మంత్రి వెల్లడించారు.

# లాభాలతో ముగిసిన మార్కెట్లు.. 340 పాయింట్లు లాభపడిన సెన్సెక్స్..




అమెరికా ఆర్థిక విధానాలతో సతమతమై భారీగా నష్టపోయిన దేశీయ సూచీలు మళ్లీ లాభాల ట్రాక్ ఎక్కాయి. అంతర్జాతీయ మార్కెట్లలో సానుకూల సంకేతాలు కూడా స్టాక్ మార్కెట్లకు కలిసి వచ్చాయి. దీంతో లాభాలతో ప్రారంభమైన సెన్సెక్స్, నిఫ్టీ రోజంతా లాభాల్లోనే కదలాడాయి. నిఫ్టీ మిడ్‌క్యాప్, స్మాల్ క్యాప్ ఇండెక్స్, బ్యాంక్ నిఫ్టీ కూడా లాభాలను ఆర్జించాయి గత శుక్రవారం ముగింపు (73, 828)తో పోల్చుకుంటే సోమవారం ఉదయం స్వల్ప లాభంతో ప్రారంభమైన సెన్సెక్స్ ఆ తర్వాత లాభాల్లోకి దూసుకెళ్లింది. ఒక దశలో దాదాపు 500 పాయింట్లు పెరిగి 74, 376 వద్ద ఇంట్రాడే గరిష్టానికి చేరుకుంది. 12 గంటల సమయంలో లాభాలను కోల్పోయినప్పటికీ చివరి గంటలో మళ్లీ కోలుకుంది. చివరకు సెన్సెక్స్ 314 పాయింట్ల లాభంతో 74, 169 వద్ద రోజును ముగించింది. మరో వైపు నిఫ్టీ కూడా సెన్సెక్స్ బాటలోనే కదలాడింది. చివరకు 111 పాయింట్ల లాభంతో 22, 508 వద్ద స్థిరపడింది.సెన్సెక్స్‌లో ఐఈఎక్స్, ముత్తూట్ ఫైనాన్స్, యూపీఎల్, హుడ్కో షేర్లు లాభాలను ఆర్జించాయి. ట్యూబ్ ఇన్వెస్ట్‌మెంట్, ప్రెస్టేజ్ ఎస్టేట్, ఎల్‌టీఐ మైండ్ ట్రీ, ఏయూ స్మాల్ ఫైనాన్స్ షేర్లు నష్టాలను చవిచూశాయి. నిఫ్టీ మిడ్ క్యాప్ ఇండెక్స్ 336 పాయింట్లు ఎగబాకింది. బ్యాంక్ నిఫ్టీ 293 పాయింట్ల లాభంతో రోజును ముగించింది. డాలర్‌తో పోల్చుకుంటే రూపాయి మారకం విలువ 86.80 గా ఉంది.

# షాకింగ్.. వచ్చే నెల నుంచి పెరగనున్న ఈ వాహనాల ధరలు

భారతదేశంలో అతిపెద్ద ప్యాసింజర్ కార్ల తయారీ సంస్థ మారుతి సుజుకి సోమవారం కీలక ప్రకటన చేసింది. ఈ క్రమంలో తన వాహనాల ధరలను ఏప్రిల్ 2025 నుంచి పెంచుతున్నట్లు తెలిపింది. పెరుగుతున్న ఖర్చుల నేపథ్యంలో ధరల పెంపు తీసుకున్నామని, ఇది మోడళ్ల తీరును బట్టి మారుతుందని ఆటోమొబైల్ సంస్థ వెల్లడించింది. మారుతి సుజుకి



ఇండియా మార్చి 17న రెగ్యులేటరీ ఫైలింగ్‌లో ఈ విషయాన్ని ప్రకటించింది. ధరల పెంపు ప్రకటన తర్వాత మారుతి సుజుకి షేర్ల ధర దాదాపు 2% పుంజుకుంది.మారుతి సుజుకి అమ్మకాలుమారుతి సుజుకి ఫిబ్రవరి 2025లో మొత్తం 199,400 యూనిట్ల వాహనాలను విక్రయించింది. గత సంవత్సరం ఇదే నెలలో అమ్ముడైన చేసింది.

న్యూస్-9 సామాజిక అవసరం...సామాన్యుడి ఆయుధం తెలుగు దినపత్రిక
www.news9-india.com
news9.india News9India_ news9telugudaily

# ఐ రేపిన రచ్చ... 'ట్రిపుల్ ఆర్'పై మళ్ళీ చర్చ...



ప్రపంచ నంబర్ వన్ కుబేరుడు ఎలాన్ మస్క్ నెలకొల్పిన 'ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ బోట్ గ్రాక్' రంగంలోకి దిగి నెల కూడా కాలేదు. తెలుగు సినిమాల గురించి భలేగా చెబుతోంది. ముఖ్యంగా రాజమౌళి 'ట్రిపుల్ ఆర్' మూవీపై ఈ గ్రాక్ చేసిన విశ్లేషణ సినిమా అభిమానులను ఆకట్టుకుంటోంది. జూనియర్ యన్టీఆర్ రామ్ చరణ్ అభిమానుల మధ్య మాత్రం మళ్ళీ చర్చకు తెరతీసిందనే చెప్పాలి.

'ట్రిపుల్ ఆర్' మూవీ 2022 మార్చి 24న రిలీజయింది. భారీ ఓపెనింగ్స్ చూసింది. అప్పట్లో జూనియర్ యన్టీఆర్ ఫ్యాన్స్, రామ్ చరణ్ అభిమానుల మధ్య మాటల యుద్ధానికి 'ట్రిపుల్ ఆర్' తెరతీసింది. అందులో యన్టీఆర్ ఫ్యాన్స్ తమ హీరోకు రాజమౌళి అన్యాయం చేశాడని ఆరోపించారు. అలాగే రామ్ చరణ్ అభిమానులు కూడా తమ హీరో కంటే యన్టీఆర్ కేరెక్టర్ బాగుండేలా తీశారనీ ఆవేదన చెందారు. అయితే సినిమా రిలీజై సక్సెస్ రూటులో సాగుతున్నసమయంలో అభిమానులు మనసు మార్చుకున్నారు. ఎవరికి వారు తమ హీరోదే పై చేయి అనుకుంటూ ఆనందించారు. 'ట్రిపుల్ ఆర్'లో మెయిన్ ప్లాట్ రామ్ చరణ్ దేనని, యన్టీఆర్ ది సబ్ ప్లాట్ అని చెర్రీ ఫ్యాన్స్ ప్రచారం చేయడం మొదలెట్టారు. అలాగే యన్టీఆర్ అభిమానులు కూడా కథలో ప్రధానాంశం తమ హీరోదేనని, చెర్రీ సైడ్ ట్రాక్ అనీ టముకు వేశారు. ఇలా ఎవరికివారు చెప్పుకుంటూ ఆనందించారు. మొత్తానికి 'ట్రిపుల్ ఆర్' ఆస్కార్ బరిలోనూ ఒరిజినల్ సాంగ్ నామినేషన్ సంపాదించి, అవార్డునూ గెలుచుకోవడంతో అందరూ ఆనందించారు.

అయితే 'ట్రిపుల్ ఆర్'లో ఇంతకూ ఎవరిది ప్రధాన పాత్ర అన్న అంశాన్ని 'ఏఐ బోట్ గ్రాక్'కు సంధించగా ఎంతో తెలివిగా 'ట్రిపుల్ ఆర్'ను రూపొందించడంలో రాజమౌళి ఏ తీరున సాగారో వివరిస్తూ ఓ సమాధానం చెప్పింది. ప్రస్తుతం ఆ జవాబు సోషల్ మీడియాలో భలేగా సాగుతోంది. ఇంతకూ ఈ కృత్రిమ మేధ సెలవిచ్చింది ఏమిటంటే - మల్లి అనే అమ్మాయిని రక్షించాలి అనుకున్న కొమరం భీమ్ ప్రధాన నాయకుడు, సీతారామరాజు పోలీసు ముసుగులో పోరాటం చేసే కీలక పాత్ర- ఈ రెండు పాత్రలు బ్రిటిష్ ప్రభుత్వంపై పోరాటం చేశాయి. భీమ్ లక్ష్యం మొదటి నుంచీ కథను నడిపిస్తూ సాగుతుందని, దానికి బలం చేకూర్చేలా రామరాజు కథ చోటు చేసుకుందని వివరించింది. ఏఐ అందించిన ఈ సమాధానం యన్టీఆర్ అభిమానులకు ఆనందం పంచవచ్చు. అయితే ఏఐ తెలివిగా భీమ్ పాత్ర కథకు కేంద్రబిందువులా కనిపించినా, దాని చుట్టూ అల్లుకున్న రామరాజు గతం, అందులోని అంశాలు మరింత పట్టు చూపించాయి అంటూ సమాధానమిచ్చింది.

# 'పొలిమేర'దర్శకుడితో అల్లరి నరేష్ దెయ్యం సినిమా.. టీజర్ చూశారా..?



టాలీవుడ్ యాక్టర్ అల్లరి నరేష్ కెరీర్ మొదట్లో కామెడీ సినిమాలతో ఆకట్టుకున్నాడు. తర్వాత ఆయన పంథా మార్చుకున్నారు. ప్రత్యేకమైన కథాంశాలను ఎంచుకుంటూ వరుస సినిమాలతో దూసుకెళు_న్నాడు. సినిమా రిజల్ట్స్ తో సంబంధం లేకుండా వరుసబెట్టి మూవీస్ చేస్తున్నాడు. ఆయన ఇటీవల నటించిన బచ్చల మల్లి, ఆ ఒక్కటి అడక్కు చిత్రాలు బాక్సాఫీస్ ముందు పరాజయం పాలయ్యాయి. అయితే తాజాగా నాని కాసరగడ్డ దర్శకత్వంలో ఓ మూవీ చేస్తున్నారు. ఈ మూవీకి '12ఎ రైల్వే కాలనీ'టైటిల్ ఫిక్స్ చేశారు. 'పొలిమేర','పొలిమేర 2' సినిమాలకి పనిచేసిన రైటర్, డైరెక్టర్ అనిల్ విశ్వనాథ్ ఈ కథను అందించారు. అంతేకాకుండా కథ, స్క్రీన్ ప్లే, మాటలు అనిల్ అందించారు.అయితే తాజాగా '12ఎ రైల్వే కాలనీ టీజర్' విడుదలైంది. టీజర్ హార్రర్ నేపథ్యంతో థ్రిల్లింగ్?గా ఉంది. "ఈ ఆత్మలు కొంతమందికే ఎందుకు కనిపిస్తాయి. అందరికీ ఎందుకు కనిపించవు" అనే డైలాగ్?తో టీజర్ మొదలై సినిమాపై సస్పెన్స్ క్రియేట్ చేసింది. 'ప్రాణాలతో బయటకు పోవుడు అవసరం లేదన్న...!'అంటూ టీజర్ చివర్లో నరేశ్ చెప్పే డైలాగ్ ఉత్కంఠ రేపుతోంది. అలాగే ఇందులో కనిపించే పాత్రలు ఒక్కటిగా చూపిస్తూ ఆసక్తి రేపారు.ఈ చిత్రానికి క్రేజీ మ్యూజిక్ డైరెక్టర్ భీమ్స్ సంగీతం అందించారు. సిల్వర్ స్క్రీన్ పతాకంపై శ్రీనివాస చిట్టూరి ఈ మూవీని నిర్మిస్తున్నారు. ఇందులో అల్లరి నరేష్ తో పాటు డాక్టర్ కామాక్షి భాస్కర్ల, సాయి కుమార్, వైవా హర్ష, గెటప్ శ్రీను, సద్దాం, జీవన్ కుమార్, గగన్ విహారి, అనీష్ కురువిల్లా, మధుమణి తదితరులు కీలక పాత్రలు పోషిస్తున్నారు. ఈ సినిమా విడుదలపై ఇంకా క్లారిటీ రాలేదు.

# అనిల్ తో కలిసి చిరు పల్లెబాట



టాలీవుడ్ ఆడియన్స్ టేస్ట్ మారుతోంది. మొన్నటివరకు మోడర్న్, ట్రెండింగ్ సబ్జెక్టులకు జైకొట్టిన మూవీ లవర్స్ ఇప్పుడు రూట్ మార్చేస్తున్నారు. రంగు రంగుల సెట్టింగులు, హైటెక్ హంగులను చూసి మొహం మొత్తిపోవడంతో.. మట్టి కథలు, పల్లె అందాలకు, అనుబంధాలకు జైకొడుతున్నారుటాలీవుడ్ ఆడియన్స్ టేస్ట్ మారుతోంది. మొన్నటివరకు మోడర్న్, ట్రెండింగ్ సబ్జెక్టులకు జైకొట్టిన మూవీ లవర్స్ ఇప్పుడు రూట్ మార్చేస్తున్నారు. రంగు రంగుల సెట్టింగులు, హైటెక్ హంగులను చూసి మొహం మొత్తిపోవడంతో.. మట్టి కథలు, పల్లె అందాలకు, అనుబంధాలకు జైకొడుతున్నారు. అందుకు తగ్గట్టుగానే తెలుగు సినిమాలు కూడా పల్లెటూరి బాట పడుతున్నాయి. యంగ్ హీరోలు రామ్ చరణ్, అల్లు అర్జున్, ఎన్టీఆర్, అఖిల్ లు తో సహా చాలా మంది హీరోలందరూ కూడా తమ అప్ కమింగ్ మూవీలకు రూరల్ బ్యాక్ డ్రాప్ నే ఉండేలా చూసుకుంటున్నారు. అయితే తాజాగా మెగాస్టార్ చిరు సైతం అదే ఫాలో అవుతుండటం ఇంట్రెస్టింగ్‌గా మారింది.మెగాస్టార్ చిరంజీవి గతంలో విలేజ్ బ్యాక్‌డ్రాప్‌లో ఎన్నో చిత్రాలతో ప్రేక్షకులను అలరించారు. "ఊరికి ఇచ్చిన మాట", "పల్లెటూరి మొనగాడు", "శివుడు శివుడు శివుడు", "ఖైదీ", "అల్లుడా మజాకా", "ఆపద్బాంధవుడు", "ఇంద్ర", "సింహపురి సింహం" వంటి సినిమాలు విలేజ్ బ్యాక్‌డ్రాప్‌లో వచ్చాయి. ఆ మూవీస్ చిరంజీవి ఫ్యాన్స్ ను విశేషంగా అలరించాయి. ఈ సినిమాలు కేవలం ఎంటర్టైన్‌మెంట్‌నే కాదు పల్లెటూరి సంస్కృతి, సంప్రదాయాలు, జీవన విధానాన్ని చక్కగా ఆవిష్కరించి ఆకట్టుకున్నాయి. తాజాగా చిరంజీవి విలేజ్ బ్యాక్‌డ్రాప్‌లోనే తన నెక్స్ట్ మూవీని చేయబోతున్నారు. నాన్ స్టాప్ ఎంటర్టైనర్స్‌కు కేరాఫ్ అడ్రస్ గా మారిన దర్శకుడు అనిల్ రావిపూడితో ఈ సినిమా ఉండబోతోందన్న న్యూస్ మరింత ఆసక్తిరేపుతోంది.చిరంజీవితో అనిల్ రావిపూడి కొత్త ప్రాజెక్ట్ జూన్ మొదటి వారంలో షూటింగ్ ప్రారంభించనున్నట్టుగా తెలుస్తోంది. ఇక ఈ మూవీని కూడా సంక్రాంతి సీజన్‌కు విడుదల చేయాలని ప్లాన్ చేస్తున్నారు. ఎంటర్‌టైన్‌మెంట్‌కు ఏ మాత్రం కొదవ ఉండబోదని ఇప్పుడే మేకర్స్ ప్రామిస్ చేస్తున్నారు. ఈ మూవీలో హీరోయిన్ గా అదితి రావు హైదరీ బలంగా వినిపిస్తోంది. త్వరలోనే అధికార ప్రకటన వచ్చే ఛాన్స్ కనిపిస్తోంది. సంక్రాంతికి చెబుతున్నారు.

# మేము ఇంకా విడిపోలేదు.. బాంబు పేల్చిన సెలబ్రిటీ జంట



ఇటీవల కాలంలో విడాకులు తీసుకునే వారి సంఖ్య ఎక్కువగానే ఉంది. అందులోనూ సెలబ్రిటీల గురించి అయితే ప్రత్యేకంగా చెప్పాల్సిన పనే లేకుండాపోయింది. ఏ రోజు ఏ సెలబ్రిటీ విడాకులు గురించి ప్రకటిస్తారో అనే విధాంగా పరిస్థితి మారిపోయింది. సినిమా షూటింగ్ సమయంలో ప్రేమించి పెళ్లి చేసుకోవడం..ఆ తర్వాత ఒకరినొకరు అర్థం చేసుకోలేక , కలిసి ఉండలేక విడాకుల బాట పడుతున్నారు. చాలామంది సెలబ్రిటీల జీవితాలు ఇలాగే ఉన్నాయి.భాషతో సంబంధం లేకుండా సెలబ్రిటీలు చాలామంది విడాకులు తీసుకుంటున్నారు. తెలుగులో నాగచైతన్య-సమంత, పవన్ కల్యాణ్ - రేణు దేశాయ్, డైరెక్టర్ క్రిష్, చిరంజీవి కూతురు శ్రీజ, నాగబాబు కూతురు నిహారిక ఇలా చాలామంది తెలుగు సెలబ్రిటీలు విడాకులు తీసుకున్నారు. తమిళంలో కమల్ హాసన్ , ధనుష్, వంటి వారితో పాటు, బాలీవుడ్‌లో హృతిక్ రోషన్, అమీర్ ఖాన్ వంటి సూపర్ స్టార్లు సైతం తమ వైవాహిక జీవితానికి గుడ్ బై చెప్పి ఒంటరి జీవితాన్ని గడుపుతున్నారు.ఈ లిస్ట్‌లో స్టార్ సంగీత దర్శకుడు ఏఆర్ రెహమాన్ కూడా చేరారు. ఏఆర్ రెహమాన్ భార్య సైరా బాను తెలిసిందే.

# సమ్మర్ వార్ లో కుర్ర హీరోలు



వేసవి సెలవులు వస్తుండటంతో ఇక బాక్సాఫీస్ వద్ద సినిమాల సందడి ఊపందుకోనుంది. మార్చి నెలాఖరు నుంచే వరుసగా సినిమాలు రిలీజ్ అవుతుండగా.. ఏప్రిల్‌లో ఆసక్తికరమైన పోటీ ఎదురుకానుంది. యంగ్ హీరో సిద్ధు జొన్నలగడ్డ మరో యువ నటుడు ప్రదీప్ మాచిరాజు ఒకరి తర్వాత మరొకరు వార్‌లోకి దిగబోతున్నారు. సిద్దు నటిస్తున్న 'జాక్' ఏప్రిల్ 10న, ప్రదీప్ మాచిరాజు నటించిన 'అక్కడ అమ్మాయి ఇక్కడ అబ్బాయి' ఏప్రిల్ 11న విడుదల కానున్నాయి... దీంతో ఈ పోటీలో ఎవరు విజేతగా నిలుస్తారో అన్న అంశం ఆసక్తిగా మారింది.'టిల్లు స్క్వేర్' తో 100 కోట్ల క్లబ్‌లో చేరిన సిద్ధు జొన్నలగడ్డ 'జాక్' తో మరో హిట్ కొట్టాలని లక్ష్యంగా పెట్టుకున్నాడు. 'బొమ్మరిల్లు' భాస్కర్ దర్శకత్వం, 'బేబీ' ఫేమ్ వైష్ణవీ చైతన్య హీరోయిన్‌గా నటిస్తుండటంతో యూత్‌లో క్రేజ్ నెలకొంది. పైగా ఇప్పటికే విడుదలైన ఓ సాంగ్ మరింత హైప్ క్రియేట్ చేసింది. ప్రమోషన్ కంటెంట్ కూడా సినిమాపై అంచనాలు పెంచడంతో ఈ మూవీ కోసం యూత్ ఈగర్ గా వెయిట్ చేస్తున్నారు. మరోవైపు '30 రోజుల్లో ప్రేమించడం ఎలా?' సినిమాతో హీరోగా అలరించిన ప్రదీప్.. ఈసారి రూరల్ లవ్ యాక్షన్ ఎంటర్‌టైనర్‌తో వస్తున్నాడు. ఇందులో దీపికా పిల్లి హీరోయిన్. ఇప్పటికే రిలీజైన పాటలు మ్యూజిక్ లవర్స్ ను మెప్పించాయి. దీంతో ఇద్దరు హీరోలకు పాత మేజిక్ రిపీట్ అవుతుందా లేదా అన్న క్యూరియాసిటీ పెంచుతోంది.ఇదిలా ఉంటే రెండు సినిమాల మేకర్స్ తమ చిత్రాలపై గట్టి నమ్మకంతో ఉన్నారు. 'డీజే టిల్లు'తో యూత్‌లో స్ట్రాంగ్ బేస్ వేసుకున్న సిద్ధు.. ఈసారి కూడా యూత్‌ఫుల్ ఎంటర్‌టైనర్ తో వస్తుండటం వల్ల.. తప్పకుండా 'జాక్' ఆకట్టుకుంటుందని అంచనా వేస్తున్నారు. ఇక గత మూవీ '30 రోజుల్లో ప్రేమించడం ఎలా?' సినిమాలాగే అక్కడ 'అమ్మాయి ఇక్కడ అబ్బాయి' గ్రామీణ నేపథ్యంలో రూపొందడంతో ఈ లవ్ స్టోరీ ఆకట్టుకుంటుందని మేకర్స్ ఎక్స్‌పెక్ట్ చేస్తున్నారు. ఈ రెండు సినిమాలు వేర్వేరు బ్యాక్ డ్రాప్స్ తో వస్తున్నప్పటికీ వెంటవెంట రిలీజ్ డేట్స్‌తో పోటీ పడుతున్నాయి. రెండూ హిట్ అయితే ఎవరికీ నష్టం లేదు... ఒకవేళ ఈ రెండింటిలో ఏది కాస్తంత అటూ ఇటూగా ఉన్నా మరో దానికి అది కలిసి వచ్చే అంశం. ప్రస్తుతానికి అప్పర్ హ్యాండ్ లో ఉన్న సిద్ధుతో ప్రదీప్ కొడతాడేమో చూడాలి.

# లక్ష కావాలంటున్న బుల్లిరాజు..



రేవంత్ అంటే ఈ బుడ్డోడిని గుర్తుకు పట్టకపోవచ్చు కానీ బుల్లి రాజు అంటే మాత్రం టక్కున పట్టేస్తారు. 'సంక్రాంతికి వస్తున్నాం' సినిమాలో బుల్లిరాజుగా నటించి ప్రేక్షకుల్ని ఓ ఊపు ఊపాడు రేవంత్. సినిమా సక్సెస్‌లో తను కూడా భాగమయ్యాడు. అతని మాటలు, డైలాగ్ డెలివరీ, కామెడీ టైమింగ్‌లో సీనియర్లకు తీసి పోకుండా నటించి అలరించాడు. 'సంక్రాంతికి వస్తున్నాం' సినిమా హిట్‌తో బుల్లి రాజుకి అవకాశాలు వరుస కడుతున్నాయి. ఇప్పటికే బుల్లిరాజుకి దాదాపు 20 ఆఫర్లు వచ్చాయట. కానీ.. బుల్లి రాజు దేనికీ కమిట్ అవ్వడం లేదు. ఒకవేళ అయినా, రోజుకు రూ.లక్ష పారితోషికం డిమాండ్ చేస్తున్నాడట.అతని డిమాండ్‌కి తగ్గట్టే నిర్మాతలు ఇవ్వడానికి రెడీ అవుతున్నారట. తాజాగా అనిల్ రావిపూడి మరో సినిమాలో ఈ బుల్లి రాజుని లాక్ చేసినట్టు తెలుస్తోంది. చిరంజీవి తో అనిల్ ఓ సినిమా చేయబోతున్నారు. ఇందులో కూడా బుల్లి రాజుకు ఓ మంచి పాత్ర పడిందని సమాచారం.ఇందులో కథానాయికగా మృణాల్ ఠాకూర్ అని టాక్ నడుస్తోంది. జూన్ లేదా జూలైలో చిత్రీకరణ మొదలయ్యే అవకాశాలున్నాయి. 2026 సంక్రాంతికి ఈ చిత్రాన్ని విడుదల చేసే సన్నాహాల్లో ఉన్నారు. భీమ్స్ సంగీతం అందిస్తున్నారు.

# అద్భుతాలు జరగాలని ఎదురుచూడొద్దు..



విజయ్ వర్మతో బ్రేకప్ వార్తలతో ప్రస్తుతం ట్రెండింగ్‌లో ఉందీ మిల్కీబ్యూటీ తమన్నా లస్ట్‌స్టోరీస్-2 చిత్రంలో వీరిద్దరూ కలిసి పని చేశారు. అలా ప్రేమలో పడినట్లు ఇద్దరూ చెప్పారు. కానీ ఇప్పుడు ఈ జంట అభిప్రాయ భేదాలతో విడిపోయారంటూ వార్తలొస్తున్నాయి. ఎప్పుడూ హాట్‌హాట్ ఫొటోలు, తన సినిమా అప్‌డేట్‌లను సోషల్ మీడియాలో షేర్ చేసే తమన్నా తాజాగా ఒక సందేశాత్మక పోస్ట్ పెట్టింది. జీవితంలో అద్భుతాలు జరగాలని ఎదురుచూడొద్దని ఆమె కోరారు. దాని బదులు మనమే అద్భుతాన్ని సృష్టించాలని అన్నారు. తమన్నా, నటుడు విజయ్ వర్మ రెండేళ్ల ప్రేమ బంధానికి ముగింపు పలికారంటూ ప్రచారం జరుగుతోన్న వేళ ఆమె పెట్టిన ఈ సందేశం నెటిజన్ల దృష్టిని ఆకర్షిస్తోంది. రవీనాటాండన్ నివాసంలో ఇటీవల జరిగిన హోలీ వేడుకలకు సైతం వీరిద్దరూ విడివిడిగా వచ్చి వెళ్లారు. ఫొటోల్లోనూ ఇదే దూరం కనిపించింది. ఆమె షేర్ చేసిన ఫొటోల్లో విజయ్ లేదు. ఆయన పంచుకున్న ఫొటోల్లో ఆమె కనిపించలేదు. దీంతో వీరిద్దరూ విడిపోయారనేది నిజమేనని తెలుస్తోంది. దీనితోపాటు ఆమె తన స్నేహితులతో కలిసి పార్టీ చేసుకున్న ఫొటోలను సైతం అభిమానులతో పంచుకున్నారు. రాషా థడానీ, మనీశ్ మల్హోత్రలతో కలిసి దిగిన ఈ ఫొటోల్లో ఆమె ఆనందంగా కనిపించారు. తమన్నా పెట్టిన ఈ పోస్టులు చూసిన నెటిజన్లు లవ్ ఫెయిల్ అయిందనే బాధ నుంచి బయటకు వచ్చే ప్రయత్నాల్లో మిల్కీబ్యూటీ ఉందని భావిస్తున్నారు. బాలీవుడ్‌లో జరిగిన ప్రతి పార్టీ, సినిమా ఈవెంట్స్‌లో కలిసి సందడి చేసేవారు.

# 'ఆర్‌సీ 16'లో చిరంజీవి సర్జా భార్య



రామ్ చరణ్ హీరోగా బుచ్చిబాబు దర్శకత్వంలో ఓ సినిమా రూపొందుతోంది. 'ఆర్‌సీ 16' వర్కింగ్ టైటిల్‌తో ఈ చిత్రం తెరకెక్కుతోంది. ఈ చిత్రంలో కన్నడ దివంగత నటుడు చిరంజీవి సర్జా సతీమణి, నటి మేఘనా రాజ్ భాగమైనట్లు వార్తలు వస్తున్నాయి. ఇందులోని ఓ కీలక పాత్ర కోసం టీమ్ ఆమెను సంప్రదించిందని సమాచారం. పాత్ర నచ్చడంతో మేఘనా కూడా అంగీకరించారని టాక్. ఈ మేరకు ఆమె చిత్రీకరణలో భాగమయ్యారని సోషల్ మీడియాలో కథనాలు చక్కర్లు కొడుతున్నాయి. దీనిపై టీమ్ నుంచి లేదా ఆమె నుంచి ఎలాంటి అధికారిక ప్రకటన రాలేదు. స్పోర్ట్స్ నేపథ్యంలో ఆర్‌సీ 16 సిద్ధమవుతోంది. 'ఉప్పెన' తర్వాత బుచ్చిబాబు చేస్తున్న చిత్రమిది. ఇందులో రామ్‌చరణ్ పాత్ర పవర్‌ఫుల్‌గా ఉండనుంది. జాన్వీకపూర్ కథానాయిక. శివ రాజ్‌కుమార్‌తోపాటు జగపతిబాబు కీలక పాత్రలో కనిపించనున్నారు. రెహమాన్ స్వరాలు అందిస్తున్నారు.మేఘన భర్త చిరంజీవి సర్జా కరోనా సమయంలో గుండెపోటుతో మృతి చెందిన విషయం తెలిసిందే. భర్త మరణం తర్వాత ఆమె తిరిగి కెరీర్‌పై దృష్టిపెట్టాలని నిర్ణయించుకున్నారు. "నటనంటే నాకెంతో ఇష్టం. అది నా రక్తంలోనే ఉంది. నా భర్త చిరంజీవి సర్జా, నాకు ఇష్టమైనదేదీ వదులుకోవద్దని, నటించమని చెప్పేవారు. అందుకే నేను ఉన్నంతవరకు సినిమాల్లో నటిస్తూనే ఉంటాను. తప్పకుండా సినిమాల్లోకి తిరిగి వస్తా" అని ఓ ఇంటర్వ్యూలో చెప్పారు.

Edited,Printed,Published and Owend by Padakanti Venkateshwarlu,Printed at Daily Hindi Milap,#5-4-674,Kattelamandi,Hyderabad-500 001. Published at:6-3-4, Premnagar,Behind ASHOK MALL, Banjara Hills, Road#1, Hyderabad-500 034, Telangana. Editor : Padakanti Venkateshwarlu, (RNI TELTEL 2005/18007). e-mail : news9telangana@gmail.com. Office 040-2333 3349, 2333 3358, Cell 8331888861